శ్రీ

అభిజ్ఞానమణిమంత నాటకము.

[లేక చంద్రహాస]

ఇది

"ఆంధ్రనాటకపితామహ" యను బిఱుదువహించిన

ధర్మవరం-రామకృష్ణమాచార్యుల చేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవల్ల ప్రకటింపబడియె.

రెండవ కూర్పు.

బళ్ళారి

రమావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

All Rights Reserved.

———(0)———

This book is registered under the Copyright Act 1912. Copyright by D. K. Krishnamacharlu & Bros., Bellary. This book is fully protected by an Indian and foreign Copyright. No one will be permitted to reproduce this book in whole or in part or translate it into any other language or stage it without permission or offer it for sale. A substantial Copy of words ideas contained herein constitutes an infringement of a Copyright and notice is hereby given that a suit will be filed in every case of infringement.

ఈపుస్తకము 1912 సం॥ కాఫీరైటు ఆక్టుప్రకారం రిజిష్టరు చేయబడినది. బళ్ళారి ధ॥ కె. కృష్ణమాచార్యులవారి తమ్ములు కాఫీరైటు హక్కుదార్లు. ఈపుస్తకము ఇండియా కాఫీరైటు చేతను పరకీయమైన కాఫీరైటుచేతను సురక్షితమైనది. ఎవరుగాని ఈపుస్తకము సంపూర్ణముగాఁగాని యిందొకభాగముగాని తాము వేఱు ప్రకటించుటకును, మఱి యొకభాషయందు భాషాంతరీకరించి క్రయమునకిచ్చుటకును, తాము వుత్తరవు లేకనే ప్రదర్శించుటకును హక్కు యివ్వబడదు. ఇందుగల పదములుగాని, భాగములుగాని, ఏమాత్రమయిన కాఫీ చేసిన యెడల అది కాఫీరైటు నుల్లంఘించినట్లగును. అట్టివారు దావాకు పాత్రులగుదురు.

డి॥ కె. కృష్ణమాచార్యులు,
కాపిరైటుహక్కుదారుఁడు

శ్రీ

విజ్ఞాపనము

―――――(0)―――――

ఆంధ్రసారస్వతము దినదినమునకును విస్తరించుచున్నది. లోకులచ్ఛాందసత నానాటికి క్షీణించుచున్నది. ఇదియొక శుభసూచన. ఎంతరుచికరములైనను, నెంతనీతిదాయకములైనను నాదరింపఁబడకుండిన విషాదాంతనాటకము లిప్పుడత్యంతాదరమును బడయుచున్నవి. ఇందులకు విషాదసారంగధర నాటకమే తార్కాణము. అదియిప్పుడే నాలవసారి ముద్రింపఁబడి యైదవముద్రణ కెదురు చూచుచున్నది. దీని వలన ఖేదాంతనాటకములు మనవారి నెంతయాకర్షించియుండుట స్పష్టముగుచున్నది.

తొలుదొల్త నీచంద్రహాసనాటకము సైతము విషాదాంతము గానే రచియింపఁబడియుండెను. కానియట్టినాటకములంతగా నాదరింపఁ బడనియాకాలమున ఖేదాంతముగానే దీనిఁబ్రదర్శింపఁగాని ప్రకటింపఁ గాని ధైర్యముచాలమి గ్రంధకర్తదీనిని, దనమనసొప్పకున్నను, మోదాంతముగమార్చెను. అట్లేదీని ప్రథమ ముద్రణముగావింపఁబడినది. కాని యిటీవల స్థితిగతులఁబరామర్శించి కవితొలుతనుద్దేశించిన విధముననే యిదియిప్పుడు ఖేదాంతముగ ముద్రింపఁబడినది. దీనిప్రథమ ముద్రణమునాఁటికే లోకమించించుక ఛాందసతవీడుచుండెననుటకీ నాటకము గూర్చిన 15-8-16 నాఁటియాంధ్రపత్రికలోని యాక్షేపించినమాటలే సాక్ష్యములు.

“కవిపుంగవులును ప్రదర్శకాగ్రగణ్యులునగు నాచార్యులవారిచే రచింపఁబడిన చిత్రనళీయము, విషాదసారంగధర, పాదుకాపట్టాభిషేకము మున్నగు నాటకములకీ చంద్రహాసనాటకముగూడ నెందునను తీసిపోవునదిగాదు. సహజముగ కథయందే నవరసపోషణంబున కవకాశముచాలకొద్దిగనున్నది. అటులయ్యును ఆచార్యులవారు చాలశ్రమచేసి ప్రతిరంగమునుగూడ మనోహరముగనుండునట్లు రచించిరి. ఎట్టులైనను మొదటి రెండంకములును సామాన్యముగనుండును గాని మూఁడవఅంకము మొదలు కడవరకునుగూడ చాలమనోహరముగనుండును. దీనిని దుఃఖాంతనాటకముగ రచించి మదనకుంభీనసుల నిరువురినిగానిఁ లేక కుంభీనసునొక్కనినైనగాని గతప్రాణునిగా నొనరించిన దీని నీతిని ప్రేక్షకులు మఱింత స్ఫుటముగ గ్రహింపఁగలుగుదురని తోఁచుచున్నదిగాని, మనవారట్టి ప్రదర్శనములను చూచిసహింప జాలరనిగాబోలు ఆచార్యులవారు దీనిని కళ్యాణాంతముగ నొనర్చియున్నారు. ఆంధ్రలోక విఖ్యాతులగు నాచార్యులవారి రచనాచమత్కృతిని వర్ణింపఁగడంగుట వెఱ్ఱితనము. ఇదివరకాంగ్లభాషలో నొకరినాటకమును వ్రాసియున్నను ఆచార్యులవారు దాని నాధారముగ గొనక స్వకపోలకల్పలనే యొనరించుట కడుంగడు ప్రశంసనీయము”.

ఇట్లే ముక్తావళీనాటకము బలవంతముగ మోదాంతముగ నొనర్పఁబడియున్నది. అదియింకొకసారి ముద్రింపఁబడు భాగ్యముగాంచెనేని ఖేదాంతముగనే ముద్రింతుమని విన్నవించువారము.

ఇట్లు బుధవిధేయుఁడు,
డి. కె. కృష్ణమాచార్యుడు.
ప్రకాశకుడు.

ఈ నాటకమునందలి ముఖ్యపాత్రలు—

తత్ప్రవేశస్థళములు.

పురుషులు.

సుదర్శనుఁడు—(కుంతలరాజు) అం. 1. రం. 1, 4 అం 11 రం, 2,
అం. IV రం. 3, అం. V రం 1, 2,

కుంభీనసుఁడు—(సుదర్శనుని మంత్రి దుష్టబుద్ధియని మరియొకపేరు)
అం. 1 రం. 1, 2, 4 అం. 11 రం. 2, 3. అం. 111 రం.
1, 2, అం. 1V రం. 1, 2, అం. V రం. 2,

మదనుఁడు—(కుంభీనసుని పుత్త్రుఁడు) అం. 11 రం. 3 అం. 111 రం 3
అం. IV రం. 1. అం. V రం. 1, 2,

చంద్రహాసుఁడు—(సుదర్శని మేనల్లుడు. కథానాయకుఁడు) అం. 111
రం. 1, 2, 3. అం. IV రం. 1, 2. అం V రం. 1, 2,

మణిమంతుఁడు—(చంద్రహాసుని చిన్ననాటిపేరు) అం. 1 రం. 3

కుళిందకుఁడు—(చందనావతిరాజు) అం. 1 రం. 3. అం. 111 రం. 1, 2.

గాలవ—(కుంతలాస్థనపు జ్యోతిష్యకుఁడు) అం. 1 రం. 2

సదాచార నాగరికులు }(చందనావతిలోని వారలు) అం 11 రం. 1

జంఘాలుఁడు—(రాజసేవకుఁడు), అం. 111 రం. 1

బిందోజి—(పాము లాటవాఁడు) అం. IV రం. 2 అం. V రం. 2

అఘోరుఁడు—అం. 1 రం. 3 అం. V రం. 1, 2,

బోయ—అం. 1 రం. 3

చెంచువాఁడు—అం. 1 రం. 3 అం. V రం. 1, 2,

కేరళబ్రాహ్మణుఁడు—అం. 1 రం. 4 అం. V రం. 1, 2,

పూజారి—అం. V రం. 2

స్త్రీలు.

విషయ—(కుంభీనసుని పుత్రి. చంద్రహాసుని పట్టపుభార్య కథానాయికి)
అం. II రం. 3 అం. III రం. 3 అం. IV రం. 1 అం V
రం. 2,

చంపకమాలిని—(కుంతలేశుని పుత్రి) అం. III రం. 3 అం. IV రం. 3
అం. V రం 1, 2,

వాసంతిక—(మదనుని మోహించిన కుంతలేశుని మేనకోడలు) అం. III
రం. 3 అం. IV రం. 3 అం. V రం. 1, 2,

సేవకులు, రాజభటులు మొదలగువారు.

అభిజ్ఞాన మణిమంత నాటకము.

———:o:———

కథాసంగ్రహము.

ప్రథమాఙ్కము.

రంగము 1. కేరళ రాజ్యములోనున్న తనపినతండ్రి కూతురి కొమార్తెయు కొమారుడును నగు వాసంతికా మణిమంతులు తల్లిదండ్రుల పోగొట్టుకొన్నవారు యింకను తనపురికి రాకుండుటకు కారణమును గురించి కుంతలరాజగు సుదర్శనుడు మంత్రియగు కుంభీనసునితో (ఇతని పేరే దుష్టబుద్ధి) ఆలోచించుట.

రంగము 2. కుంభీనసుడు ఆస్థాన జోతిష్యుడగు గాలవునితో నాలోచన సలుపుట. తనయభీష్టసిద్ధికి నడుమనున్న మణిమంతుని తొలగించి వేయుటకు మనసున నిర్ధారము చేసికొనుట.

రంగము 3. అడవి—అఘోరుడను హత్యకారుడు, మణిమంతుని చంపుటకై యడవికి కొనిపోయి చంపను మనసురాక కుడికాలు బొటనవేలు మాత్రము నఱికి కొని పోవును. సుదర్శనరాజునకు సామంతుడైన కుళిందకు డను పేరుగల చందనావతీ విభుడు చూచి స్వయంప్రాప్తసుతునిగా చేసుకొని వానికి చంద్రహాస నామము నిడును.

రంగము 4. మణిమంతుని పోగొట్టుకొన్న సుదర్శనుని సంతాపము.

ద్వితీయాఙ్కము.

రంగము 1. చంద్రహాసుడు బహు ధర్మరీతిగా చందనావతిని నేలుచుండి నందున కలిగిన ఫలములను గురించి సదాచార నాగరికుల అనువారి సంభాషణము.

రంగము 2. కుళిందకునినుండి సుదర్శనరాజునకు అమూల్యములగు కానుకలు వచ్చియుండును. దుర్మాత్ముడగు కుంభీనసుడు చందనావతిచూచి వచ్చుటకు సుదర్శను ననుజ్ఞవడయును.

రంగము 3. కుంభీనసుడు తనకూతురగు విషయను మాధవుడను ఒకముదిరాజునకు కట్టనుద్దేశించుట. తరువాత తనకొడుకగు మదనుని సుదర్శనుని కూతురగు చంపకమాలిని పరిణయమాడుటకు సిద్ధపడుమని అడుగును. ఉభయులు తిరుగబడుదురు.

తృతీయాఙ్కము.

రంగము 1. కుంభీనసుడు చందనావతిని చూచి అసూయాగ్రస్తుడగుట. అందున్న చంద్రహాసుడు. మణిమంతుడగుట నెరగి తనయభిప్రాయము దాచుకొనుట. కుంభీనసుని అధికదుఃఖము.

రంగము 2. చంద్రహాసుడు అలయమునకుపోవు సంభ్రమము కుంభీనసుడు చాటునుండి చంద్రహాసునిచంప బాణమువైచ గురితప్పిపోయి గుర్తింపబడి చంద్రహాసునివలన రక్షింపబడుట.

రంగము 3. కుంతలోద్యానము :— చంద్రహాసుని ఆగమనము, విషయ వాసంతిక చంపకమాలిని మొదలగువారి వనవిహారము. వాసంతికా మదనుల సంభాషణము. మదనుడు తనకు వాసంతికపై మోహము తిరుగరానిది అనిచెప్పికొనుట. వాసంతిక కొన్ని సంశయించిన మాటలాడిన మదనుడు మహాదుఃఖమున ప్రతిజ్ఞ యొనర్చుట. నిద్రించియున్న చంద్రహాసుని చంపకమాలినిచూచి మోహించి విషయ యాయెడకు వచ్చుటగమనించి సరసిలో దాగికొనుట. విషయ చంద్రహాసుని మోహించి మేలుకొలుపుట. వారి ప్రేమ సంభాషణము. చంపకమాలిని దుఃఖావేశము తరువాత చంపకమాలిని చంద్రహాసుల అవ్యవస్థిత సంభాషణము. కుంభీనసుని యొద్దనుండి మదనుకి జంఘాలుడు తెచ్చియున్న రహస్యలేఖను కుతూహలముతో విషయ విప్పిచూచి అది చంద్రహాసుని మరణలేఖగా నెరుగుట. విషయ దుఃఖించి యాలోచించి సూక్ష్మముగా కొన్ని తుడుపులు పెట్టి యామరణలేఖను, తనపెండ్లికమ్మగాచేయుట. చంపకమాలిని విషయుల విచిత్రసంభాషణము. మదనుడు చంద్రహాసునికి విషయనొసగుట (ఇదియీనాటకము [illegible]

చ తు ర్థా ఙ్క ము.

రంగము 1. కుంభీనసుడు తానొనరించిన యుద్యమము నిష్ఫలమౌట తెలిసి మహాదుఃఖము చెందుట.

రంగము 2. కుంభీనసుడు బిందోజియను పాములవానితో నాలోచించి యారాత్రియే కాళికాలయమున చంద్రహాసునిచంపనిర్ధారయొనర్చుట.

రంగము 3. వాసంతిక చంపకమాలిని నిజస్థితి సుదర్శనునికి నెరిగించుట.

ప ఞ్చ మా ఙ్క ము.

రంగము 1. అఘోరునివలన మణిమంతుని హత్యోద్యోగము సుదర్శనరాజెఱుగుట చంపకమాలిని మణిమంతునికి నిశ్చితార్థము చేయుట.

రంగము 2. కుంభీనసుని పూర్ణోద్యోగము. చంద్రహాసునికి మారుగా మదనుడు కాళికాలయమునకు వచ్చుట. ఘోరసర్పములచే కఱవబడి మూర్ఛిల్లుట. కుంభీనసుడు తనకొడుకును గుర్తించి దుఃఖించి మూర్ఛిల్లుట. పూజారివలన నీ వృత్తాంతము నెరిగి సుదర్శనాదులు కాళికాలయముచేరుట మదనునికి బిందోజి చికిత్సయొనర్చి సర్పవిషముదించుట. అఘోరుడు కుంభీనసుని గుర్తించుట. కుంభీనసుని ఒప్పుదల. ఉత్తరరంగ రూపమైన కుంభీనసుని యుపదేశము. కుంభీనసుడు ఆత్మహత్యగావించుకొనుట.

శ్రీ

అభిజ్ఞాన మణిమంత నాటకము.

ప్రథమాఙ్కము: ప్రథమరంగము.

కుంతలరాజగు సుదర్శను నాస్థానము.

—:0:—

[ప్రవేశము: సుదర్శనుఁడు, కుంభీనసుఁడు.]

సుదర్శనుఁడు— కుంభీనసా! ఇన్ని దినములయ్యు నింకను కేరళమునుండి యెవరును రాకున్నారు. ఆ మణిమంత కుమారునకును, వాసంతికకును నెట్టిపాటు కలిగెనో తెలియకున్నదిగదా!

కుంభీనస— రాజచంద్రా! ఇట్లేల చింతింపవలయును. కేరళరాజ పురోహితుఁడు వారి నింతలోననే పంపుచున్నానని వ్రాసియుండలేదా? ఇంతలోననే రావచ్చును.

సుదర్శన— మంత్రిసత్తమా! నే నేమని వచింపువాఁడ. ఆ కేరళాధీశు రాణియగు సుశీలావతీదేవి నాకుఁ బిన్నతండ్రికూతురైయున్నను ప్రేమమున నా చెల్లెలికంటె నెక్కుడు. ఆయనుంగుఁజెలియలిఁ జూచి యాఱుసంవత్సరములాయెను. ఆయమ కుమారుఁడు మణిమంతుఁడు పుట్టినపిదప నెన్నిమాఱులో నన్నయ్యెడకు రమ్మని చెప్పిపంపెను. కార్యపరవశత్వమున నేఁబోవఁజాలనైతిని. నాయనుజను, నాయనుజవిభుఁడు, నామఱఁదియగు పురందరునిఁ జూడవలయునని కేరళమునకుఁబోవఁ బ్రయాణసన్నాహ మొనరింపుమని రెండు నెలలక్రిందటఁగదా నీతోఁ జెప్పితిని. ఇంతలోనిట్టి యుట్టిపాటు కలుగునే. ఆచెలియలు నామఱఁదియు నిట్లుమృతిఁ జెందుదురే!

ఉ. ఆదట నీవు లేని కడునర్మిలి నాకు ముదంబు నించు నా
సోదరియున్ మఱఁది యొకచో నొకనాఁడె ధరిత్రిఁ బాసిర
య్యో దయమాలి దైవ మిటు లొప్పమి దాసమకూర్పఁ జాలు నే
యాదరిలేని శోక మెటు లే భరియించెద మంత్రిసత్తమా.

కుంభీనస — సుదర్శనరాజేంద్రా! మీ రీవిషయమున నెంతశోకించినను బ్రయోజనమేమైనఁ గలదా? శూరవతంసమని నుతికెక్కి దిక్కులరాజుల నెల్లఁ జరణదాసుల నొనర్చి పన్నెవాసిఁ గాంచియున్న నీమఱఁది పురందరునకు యుద్ధమరణమున కంటె సౌఖ్యము వేఱు గలదా? హస్తమున ఖడ్గము పట్టువదలక రణరంగమున వీరస్వర్గముఁ గాంచిన యాతనికై చింతిల్లవలదు.

మ. కరవాలంబు కరంబుఁ బాయక నిరాఘాటక్రుధాభీలతఁ
బరసైన్యౌఘము వాహినీపతులతో భంజించి చెండాడి ని
ఘోరయుద్ధావనిఁ బోరిపోరి హతులై సొంపొందు స్వర్లోక ని
ర్భరసమ్మోదము గాంచుకంటెఁ గలదే భాగ్యంబు శూరాళికిన్.

ఇంక నా హైమవతీదేవి యన్న నా మృతపతితో నగ్నిప్రవేశ మొనర్చి సతీమహాత్మ్యమున నపరహైమవతి నా నుతికెక్కె. ధీరసతుల కంతకంటెఁ బుణ్యము కలదా? ఆయమ కొఱను జింతింపఁబనిలేదు. ఇంక నీమేనయల్లుఁడు మణిమంత కుమారుఁడును, మేనకోడలు వాసంతికయుఁ గేరళపురోహితుని కరుణఁజేసి యింతలోననే రాఁగలరు.

సుదర్శన — కుంభీనసా! నీవేమో యూఱడిల్ల నాడెదవు. నాకూఱటగలుగదు. ఆపురోహితుఁడు వారలఁ బంపెద నని నాకు జాబు వ్రాసి పలుదినములు కావచ్చెనే ఇంకను రారైరి. నామదికి భీతివొడమెడు. ఏమేమో యాలోచన లుప్పతిల్లెడు. ఆమణిమంత కుమారునిపై నేనెంతయాశనో పెట్టియుంటిని. నాకు నలువదియూఁడు సంవత్సరములవఱకు నెన్ని వివాహములైనను సంతానము కలుగకుండుటచే మన పురోహితుఁడగు గాలవునితో నిప్పుడు నాలుగేఁడుల క్రిందట నాప్తాలోచనము సలిపియుంటిని. అతఁడు నాకుఁ గుమారులు గలుగఁజాలరనియు, దౌహిత్రసంతతివలన రాజ్యము నిలువఁగలదనియు నాపిదప నాయల్లుఁడగువాఁడే యీరాజ్యమునకు రాఁగలవాఁడనియు నుడివె. ఈ వృత్తాంతము నీతోడను జెప్పియుండనైతి. అప్పటికి నా చెలియలు మణిమంతునిఁ గని యొకవత్సరమైయుండెను. గాలవుఁడు వచించిన తీరున నాకుఁ గూఁతురు గలిగెనా మణిమంతున కొసఁగి కేరళముతోఁ గూడ నీరాజ్యమును గట్టనెంచియుంటి. అట్లే రెండుసంవత్సరముల క్రిందట మా చంపకమాలిని నాకుఁ గలిగె. నాయెంచినతీరున జరుగఁగలదుగా యని సమధిక సమ్మోదోత్సాహభరితుఁడనైతిని. ఇప్పుడిట్లు సంభవించె. నాయభిలాష మెట్లు పూర్ణము కాఁగలదో యెఱుఁగను.

చ. చెలియలికై యలందు రెదఁ జేడ్పడి పొక్కెద నా మఱందికై
బలువెతలెన్ని గల్గినను వాసిభరించి సహింతుఁ గాక ని
ర్మలవిభవోజ్జ్వలుండు మణిమంతకుమారుఁడు రామిచూడఁగాఁ
దలఁకుఘటిల్లెనెమ్మదినిఁ దాళఁగఁజాల నమాత్యపుంగవా.

కుంభీనస—రాజేంద్రా! ఊరకయింతేల యోచింపవలయును. గాలవునియెడ నాకెంత విశ్వాసము గలిగియున్నను జ్యోతిషమునందు నాకేమాత్రమును నమ్మకము గలుగదు. "భవంతి నభవంతిచ" యనుటకు శుద్ధానిశ్చయ శాస్త్రము. మీకుఁ గుమారుఁడేల కలుగరాదు? పోనీ. కలుగలేదనియే యనుకొనుము. ఇప్పుడు యోచింపను గారణమేమున్నది? మణిమంతుఁడవశ్యము చిరకాలమునను రాఁగలఁడు. మీయభిలాషము నెఱవేఱఁగలదు. అదిగాక యిప్పుడు మనము కేరళమునకు గొప్పసైన్యముఁ బంపి యుండలేదా, యందుఁ జెఱలోనున్న పురందరుని యనుజుని సుమేరునిఁ జెఱవిడిపించి శత్రువుల నురుమాడి రాజ్యము సాధింపను? సంఖ్యాతీతమగు మనసైన్యమేమి సాధింపఁజాలదు? అన్నియు శుభోదంతములే వినవచ్చెడు. ఊఱడిల్లవలయును.

సుద్యుమ్న—మంత్రిసత్తమా! నీమాట సత్యము. రానున్న దుఃఖము నిప్పుడే ముందుగా యోచింప నేల? ఎదురొత్తన నేల? ఊఱడిల్లెదను. కేరళమునకుఁ బోయియున్న మనసైన్యము వృత్తాంతము దినదినము వినుచుండుటకై యంచెవారిఁ బెట్టించుము. విధి లేకున్న మనమే మిగిలిన సైన్యముతో యుద్ధమునకుఁ బోవలసివచ్చినను వచ్చును.

కుంభీనస—భాగ్యము. మీరు చెప్పుటకుముందే యీ కార్య మొనరించి యున్నాను. రేపు ప్రథమ వృత్తాంతమును దెలియఁగలదు.

(నిష్క్ర—9)

—0—

ప్రథమాంకము ద్వితీయరంగము (కుంభీనసుని యిల్లు).

—:0:—

[ప్రవేశము: కుంభీనసుఁడు. గాలవుఁడు.]

కుంభీనస—గాలవా! ఈ వృత్తాంతము నాతో నేల చెప్పవైతివి?

గాలవ—ఏమి విశేషవృత్తాంతమని చెప్పవలయును? ఆ ప్రస్తావనను గలుగలేదు.

కుంభీనస—శాస్త్రమున కేమి? కొడుకేల కలుగరాదు?

గాలవ—నా యెఱిఁగిన శాస్త్రముఁబట్టి కలుగఁడనియే చెప్పవలయు. ఇప్పుడిదేల యడిగెదరు?

కుంభీనస—మా రాజునకుఁ గొడుకు కలుగఁడని వినినందున నెక్కుడగు సంతాపము వొడముటచే విచారించితిని. నీకుఁ గోపమువలదు. నాకెందుకో విశ్వాసము గలుగదు?

గాలవ—నీ యిష్టము, నాతప్పిదము కాదు.

కుంభీనస—పోనీ! నాకొడుకు మదనునిజాతకముఁజూచి వానికి రాజసంబంధము కలుగు నంటివే, యది నిశ్చయమా?

గాలవ—విశ్వాసమే కలుగనియప్పు డేది యెట్లు నిశ్చయమగును?

కుంభీనస—ఊరక వినోదమున నడిగితిని. విశ్వాసమున్నదనియే చెప్పుము.

గాలవ—విశ్వాసమున్న ఫలము వెంటనే కలుగు.

కుంభీనస—ఫలముకలుగునేని వచింపుము. మా మదనునకు నీరాజు కూఁతురు చంపకమాలిని యనుకూలమగునా?

గాలవ—ఇది నేనెట్లు చెప్పఁగలను? తన చంపకమాలిని నీరాజు కేరళమునందలి తన యల్లునకు మణిమంతున కియ్యనెంచియున్నాఁడే, నీ వెఱుఁగవా?

కుంభీనస—నేనెట్లెఱుఁగుదును! నాకేమి జ్యోతిషము తెలియునా? రాజును జెప్పఁడాయె. నీవును జెప్పవైతివి.

గాలవ—ఏమో ప్రస్తావము రాలేదు.

కుంభీనస—ఇప్పుడు నాకు సంతోషము.

గాలవ—ఏమి సంతోషము?

కుంభీనస—తనకూఁతును నాకొడుకున కిచ్చుటకు రాజెక్కడ బలవంతముచేయునోయని భయపడి యుంటిని.

గాలవ—అందునకు భయమేటికి?

కుంభీనస—గాలవా! నిక్కముపచించెదను. జనసామాన్య మెందును దుష్టము. ఏమియు లేకయే యీరాజు నావలఁజిక్కి చేతిబొమ్మవలె నేనెట్లాడించిన నట్లాడుచున్నాఁడని దుర్జనులనుకొనుచున్నారు. నాకుఁ గుంభీనసుఁడను పేరే చాలుఁగదా? అది తలిదండ్రు లిడినపేరు. విధిలేదు. అదిచాలక యీనీచాత్ములు నాకు "దుష్టబుద్ధి" యని ముద్దు పే రొకటి పెట్టియున్నారు. ఈ జను లెట్లయినను దప్పులెంచువారేగాక గుణముగ్రహించు వారు కారు. రాజునొద్దఁ గొంచెమెడము కలిగియుంటిమా సరియయిన సేవకుఁడు గాదందురు. ఒద్దికగలిగి యుంటిమా రాజునిఁజేతిబొమ్మయందురు. ఎట్లున్నను గష్టమే. నేనసిధారావ్రతమువోలెఁ గాలము నెట్టుచున్నాను. ఇందులో రాజుతో సంబంధము నాకొకటి కలిగెనా మనినంతకాలము తలమునకలుగా నపకీర్తిపాలుగదా? కావుననది తప్పుట మిక్కిలి సంతోషముగదా? పోనీ! గాలవా! ఆమణిమంతుఁడైనను జంపకమాలినిఁ జేపట్టువాఁడేకదా?

గాలవ—నన్నేమి శకునముచెప్పుమంటివా? నాకు దేవపూజవేళ యయినది. నేఁబోయి వత్తును. (నిష్క్రమి)

కుంభీనస—ఆహా! ఇట్లున్నదా? ఇప్పుడు తెలిసెను. ఈ రాజు నాతో వినోదములాడు కాలమునఁ బూర్వము నాపైఁ దనకూరిమి వెల్లడిచేయుచు నాకుఁ గొడుకును దనకుఁ గూఁతురును గలిగినను, లేక దనకుఁ గొడుకును నాకుఁ గూఁతురును గల్గినను సంబంధ మొనరింపవలయునని మాటలాడుచుండె. అప్రాప్తి నాకుఁ గలుగునాయని యోఁకరుచుంటి, దైవాధీనముగా నేఁడుసంవత్సరముల క్రిందట నాకు మదనుఁడు కలిగె. రాజునకు దుహితపుట్టునాయని కోరుచుంటి. రెండేండ్లక్రిందట నదియుఁ గలిగె. ఆబిడ్డపుట్టుటకు మూఁడు సంవత్సరములక్రిందట వఱకు "మంత్రీ! మనమెంచినభంగి నీకుఁ గొడుకు కలిగె, నాకుబిడ్డ మాత్రము గలుగవలయు" నని రాజువచించుచుండె. ఆ బిడ్డకలిగిన నాటనుండి యీమాటే యాడఁడాయె. సందర్భవశమున నొకప్పుడు నేనే యాప్రస్తావ మునెత్తినను దాని గీటునఁబుచ్చుచు వచ్చె. కారణమారయనైతి. నాయట్టిమూఢాత్ముఁ డెవ్వఁడైనఁ గలఁడా? వానిపినతండ్రికూఁతురగు హైమవతికి మణిమంతకుమారుఁడుదయించిన వృత్తాంతము తెలిసియుండియు నీయైదువత్సరముల నుండి యీ విషయము నూహింప లేకుంటిఁగా? ఇట్లు కావలసియున్నదా? ఈ ముదినగ్గున కింకఁ గొడుకు కలుగఁడు. నాకొడుకే వాని కల్లుఁడై రాజ్యమునకు రాఁగలఁడనియు, నువ్విళ్లూఁగుచుంటినే? ఇంతాశాభంగము కలుగనున్నదా? నా జన్మమున నెట్టివిషయమునఁగాని యాశాభంగమన్న మాటయే యెఱుఁగను. ఇప్పుడు ఘటింపనున్నదా?

శా. నానాభంగుల రాజ్యమబ్బెనని యానందంబునిండార లో
లోనం బొంగితి నిన్నినాళ్లొదవె నీలో నంత రాయంబు ప్ర
జ్ఞానవ్యస్థితి నేనెఱుంగఁగద యాశాభంగ మీవేళ నా
న్యూనత్వంబుఘటిల్లఁజేయ మణిమంతుండేడఁ జేకూఱెనో.

కానీ! కానీ! ఈవైయర్థ్యత కేదికారణము? ఆకుమారాధముఁడగు మణిమంతుఁడేకదా నాకును రాజ్యమునకును నడుమనున్నవాఁడాపాతకుఁడగు మణిమంతుఁడేకదా? ఇంకఁ దడయవచ్చునా? ఆమణిమంతుఁడొకఁడు లేకుండెనా నాకొడుకున కనఁగా నాకు నీ కుంతలరాజ్యములభించును. ఆ కేరళరాజ్యమన్ననో నాసైన్యమింతవఱకు దానిని సాధించియుండును. నిర్భాగ్యుఁడగు నాసుమేరుఁడు చెఱనుండి విడిపింపఁబడియుండును. ఎప్పుడైననాకు మనసువచ్చినపుడు వానినిఁబాఱఁదోలి దానినాక్రమించుట కష్టమా? ఉభయరాజ్యముల నీతీరుసాధింపఁగలిగిన మార్గమును, సందుకు దగినబుద్ధివిశేషమును నలవడియుండ నీ సమయము నూరక వ్రేళ్ళ సందున జాఱిపడిపోనియ్యవచ్చునా? పోనియ్యను. పోనియ్యను. రాజాధిరాజుల తలలఁ బొడిచి చరణదాసులుగాఁ

జేసి యిక్కడివాని నక్కడికి నక్కడివాని నిక్కడికిఁ బుట్టచెండులభంగిఁ ద్రిప్పులాడుచు నెందును నెదురులేనికడిమి భూమ్యాకాశముల నంతరాళమున సూత్రములు కల్పించజాలు నే నొకకుమారపాతకునకై కన్నులు దెఱవని కసుగందునకై గత్యంతరము గానని నిర్భాగ్యునకై పరితపించుచు నంతరాయములఁ గల్పించుకొనవలయునా?

అనుబంధము 1

వాఁడప్పుడే కేశబంధము విడిచి దాదుల వెంటఁ గూఢ భంగిదారిలో వచ్చుచుండ వలయును. చూచెదఁ గాక. ఈ జ్యోతిష మెట్లు నిజము కాఁగలదో?

(నిష్క్ర-9)

ప్రథమాఙ్కము-ద్వితీయరంగము.

———0———

(అడవి)

[ప్రవేశము: అఘోరుఁడు-బోయ (కన్నులుగట్టిన మణిమంతునితో)].

మణిమంత—అక్కొయ్యా! అగొయ్యా! అమ్మా అమ్మా దాదీ దాదీ!

అఘోర—వాఁడెన్నా. యేమిశెయ్యాల్రా. సంపాల్నంటె యెమో అవుతుంది.

బోయ—అగ్గో రా! బోకిబిల్లముండా కొడుకెవ్వడ్రా వాడు? నిండాకనొక్కకుండా ముక్కుసొక్కనివచ్చి యెయ్యరూపాయ లిచ్చిండాడు యీపిల్లోణ్ణిసంపేకి.

అఘోర—అతప్పుడు నాకొండె కెంతముక్కరా?

బోయ—ముక్కేడనూస్తివిరా?

అఘోర—యెన్నెట్లో గాలివచ్చిండ్లె నూడెనూస్తి.

బోయ—ఊఁకొన్నాయింకపోదాం. తెల్లార్తుంది.

అఘోర—నేనేమో సంప్లేనప్పా నీమంచు.

బోయ—అనోద్లైస్తాఉంటివి. యిట్లంటెయెట్లరా?

అఘోర—యెమోనూస్తా ముందుపోదాంపద.

బోయ—వాడేవడురా. తొంగేసి తొంగేసి నూస్తాడు.

అఘోర—ఔన్రా దారా. మొదట వాణ్ణి మొత్తుదాం లేకుంటెపానానికే వచ్చీనీ.

(ముందుపోవుదురు. అందొక చెంచువాఁడుండును).

అఘోర—యవడవో నీవు?

చెంచు—(ఊరకుండును)

అఘోర—ఏపేరెం. శెప్తావా తల పగల్గొట్తేద్యా.

చెంచు—(నవ్వును)

అఘోర—దబ్బరనాకొండె. (గొడ్డలియెత్తును)

చెంచు—(మూగసైగలు చేయును)

అఘోర—(బోయతో) తీయశ్కి ఈనెపమ్మమూగి నాకొండె (దూరముపోయినవిప్ప) పాపోడా! నిన్నేమి సంపెళ్లేదు. అవుతే యింతపని అయినా శేయకుంటె అమునంగి నాయాలు వప్పుకోడు. (అని, మణిమంతుని కుడికాలు బొట్టనవ్రేలు కత్తరించి తీసికొని బోయతో నిష్క్రమించు)

మణి—అయ్యో! దైవమా! నారాయణ! అమ్మా! నారాయణా!

అనుబంధము 2

[ప్రవేశము: గుఱ్ఱముతోఁ గుళిందుఁడు.]

కుళింద—అబ్బా! ఇంత దొంగపులిని నేనెన్నఁడు చూడలేదు రాత్రియంతయు పరుగ్గు మునఁ దఱిమిదఱిమి చాల యలసిపోయియున్నది. కాఁబట్టి యీపొదవాటికేరా వచ్చుచు. ఇందేయుండి నిరీక్షించెద.

మణి—హా! నారాయణా! అమ్మా! నారాయణా!

అనుబంధము 3

కుళింద—(స్వ) ఎక్కడ? అదియెవరో బాలుఁడు రోదనము చేయుచున్నట్లున్నది! (పోయిచూచి) అయ్యయో! ముద్దుపాపని కెవ్వరీక్రూరంపుభంగి వాటిల్లఁజేసిరి?

అనుబంధము 4

(కన్నులువిప్పి) అక్కటా! ఈబొటనవ్రేలు తెగనఱికియున్నారే! పాపాత్ములు! (నెత్తురు తుడుచును).

మణి—అయ్యో! అయ్యో! (అనిభయపడును.)

కుళిం—కుమారా! భయపడకుము, నేనేమియుఁజేయను (లాలించును).

మణి—(వెక్కి వెక్కి యేడ్చును.)

కుళింద—కుమారా! నీవెవ్వరవు? నీపేరేమి?

మణి—(ఏడ్చుచు) మమ్మంత-మమ్మంత.

కుళిం—మమ్మంతా! ఇదేమి పేరు? హనుమంతుఁడవా?

మణి—కాదు మమ్మంత.

కుళిం—ఏడ్వకుము ఏడ్వకుము. మాయన్నా! ఏడ్వకుమా. నీపేరేమి?

మణి—మమ్మంత.

కుళింద—అయ్యో! ఈబాలుఁడించుకయు మాటలాడఁజాలని నాలుగేండ్ల కసుఁగందువు. దైవమా! వీనికా యిట్టిపాటు? కుమారా! నీతండ్రియెవరు?

మణి—అయ్యా—అయ్యా.

కుళిం—ఔను, మీయయ్యపేరేమి?

మణి—అయ్యా.

కుళింద—ఇఁకఁ బ్రయోజనములేదు. వీని జననీజనకుల నరయు నుపాయమేలేదు. కొడుకులు లేరని దుఃఖించుచున్న నాపై దైవమున కనుగ్రహముకలిగి యీపాపనినాకొసంగినట్లున్నది. చంద్రునింబోలుమందహాసమువాఁడు వీఁడు. చంద్రహాసుఁడను పేరఁ బరఁగుఁగాక. వీఁడు నాస్వయంప్రాప్తసుతుఁడు. వీనినూరికింగొనిపోయి పెంచెదఁ గాక

(పాపని నెత్తుకొని నిష్క్రమించును.)

ప్రథమాఙ్కము తురీయరంగము.

—:0:—

(కుంతలరాజ సౌధము)

[ప్రవేశము: సుదర్శనుఁడు, కుంభీనసుఁడు, బ్రాహ్మణుఁడు.]

కుంభీనస—రాజచంద్రా! మీరిట్లు శోకించుటచే నేమిప్రయోజనము? ముందు జరుగఁదగిన విషయమున నాలోచింతము.

సుదర్శన—కుంభీనసా! నేను నాఁడేనీతోఁజెప్పలేదా? నాకేటికో చెప్పరాని భీతమదికిఁ గలిగె. ముఖ్యము నేననిర్భాగ్యుఁడను. అట్టె చెలియలిని మఱఁదినిఁ బోగొట్టుకొంటిని నాసర్వాశలమోపెట్టియున్న ముద్దుకుమారుఁడిట్లు కావచ్చునా? ఎవరెత్తుకొనిపోయిరో? ఎవ్వరికాకుమారునిపైఁ బగయో యింతైననుఁ దెలియకున్నదిగదా? ఇందుకే నాకు మొన్నటి దుస్స్వప్నము వచ్చినది. నీతోఁజెప్పుదమన్న లేకుంటివి.

అనుబంధము 5

కుంభీనస—రాజపుంగవా! ఎవరెత్తుకొనిపోయిరో యని యోచింపవలయు నేల? సందర్భములమీఁదనే యాదురాత్ముని గుఱుతింపవచ్చుఁగదా? ఆముద్దుకుమారునిపై వానితండ్రికి విరోధియగు జలంధరుఁడుగాక పగసాధించువాఁడింకెవ్వరు? వానిగూఢచారులే యీపని చేసియుండవలయును.

సుదర్శన—సచివా! వాఁడేయుండుఁగదా?

కుంభీనస—వాఁడుగాక నేనాసతి? ఇంతగాలోచింపుఁడు. వానిపైనున్న యాభరణముల నాశించియెవరో దొంగలాపనిచేసి యుందురని మీరంటిరి. అట్లైనన్నఁటికినుండదు. అంతకంటె నూఱంతలగు సొమ్ములు వాసంతికపై నుండలేదే? ఆపదుచును దాదికడకుఁ బండించుకొని యుండెననియు నాకుమారుఁడు ఈ బ్రాహ్మణుఁడు దాది వీరిమధ్యమున నుండెననియు, వింటిమిగదా? సొమ్ములకొఱకు వచ్చినవాఁడు, వాసంతికను మాని యీబాలుని నెత్తికొనిపోవునా? కావున జలంధరుని భటులేయెవ్వరో వానినెత్తుకొని పోయినారు. ఇదినిస్సందేహము.

సుదర్శ—మంత్రిసత్తమా! జలంధరుని భటులైన యెడలఁ గేరళపురిఁబాసి వీరు మంగళపురికి వచ్చుదాఁక యేలవిడిచిరో యెఱుఁగరాకుండెడు.

కుంభీనస—ధరణీశపుంగవా! ఇదేమాశ్చర్యమైన విషయమని యడిగెదరు? వీరించుక గూఢరీతిగా వచ్చుచుండుటవలన వీరిచంద మింతవఱ కాభటులకుఁ దెలియకుండెఁగాబోలు, లేదా మంగళపురి ప్రాంతమున నరణ్యములు మిక్కిలిగా నుండుటవలన గూఢవృత్తినా బాలునిఁ దెగఁదీయుట సులభమని తలఁచిరి కాఁబోలు. ఎన్ని కారణములుండరాదు?

సుదర్శన—మంత్రిసత్తమా! ఎట్లైననేమి? మాబాలుఁడు మాకులేకపోయెఁగదా? ఎవరెత్తికొనిపోయిననేమి? ఎవ్వరేమిచేసిననేమి? అయ్యయ్యో! అంటినఁబాలుగాఱుచెక్కిళ్లలేఁగందువే? అట్టివానిపైనా పగ కావలయు? ఇది యెంతటి యాసురకృత్యము!

కుంభీనస—

ఉ. ఆసురకృత్యమాయిది మహాసురకృత్యము దేవళంబునన్
వాసిగ నిద్రఁబోవు పసిబాలుని నెత్తురు కందున స్తనం
త్రాసుని నెంతయు న్నిరపరాధి భయం బదిలేక నిర్దయన్
దీసి హరించి రన్న జగతి న్విని నారమొ యిట్టిచందమున్.

మహాసురకృత్యము. ఇట్టిది నేనెన్నఁడునువిని యెఱుఁగను. దాదితో సుఖలీలఁ బండుకొని యుండఁగానే దేవాలయమునఁ బ్రవేశించి నీచకృత్యుఁడని కంటగింపంక పసిబాలుని నెత్తురుకందువును నిర్భీతిగాఁ గొనిపోవలెనన్న నేమనవలయు? అహహా! ఆయాసురబీజుఁ డిట్టివాఁడనిమాత్రము తెలిసి చిక్కినా యింతింతగా వానిఁ గండలు కోయువఱకు నాకూఱటగలుగదు. ఇంతరాజకమా? ఇంతన్యాయమా? ఇంత—

సుదర్శన—కుంభీనసా! మనమూరక యీమాటలాడుచున్నఁ బ్రయోజనమేమి? బాలుని మనముసాధ్యమున్నంత వఱకు వెదకింపవలయుఁగదా?

కుంభీనస—(దుఃఖించుచు) రాజేంద్రా! ఇంకేటియాస? అట్లుచేదప్పి పోయినముద్దు బాలుఁడు మఱల మనకులభించుటకా పోయినాఁడు? నాకించుకంతైన నమ్మకము గలుగదు. ఐనను వెదకించి చూతము.

బ్రాహ్మ—రాజచంద్రా! మంత్రివర్యా! నోటికిఁ బోవుకడిని నేలఁ బాఱవైచిన భంగి నానీడ నాబాలుని నింతవఱకుఁ గొనివచ్చి యిట్లు పోఁగొట్టుకొంటి. ఈ యిరువది దినములు దారినున్నపుడు బాలునేమఱకుండుటకై రాత్రులెల్ల నిద్రమాని కూరుచుండి యుంటి. ఆపాడు మంగళీ పురిని దేవాలయముగదా యని మైమఱచి నిద్రించితి. ఇట్లైతి. నేనేపోయెదను. ప్రాణమున్నంతవఱకు వెదకి సాధింపఁజూచెదను.

(యవనిక పడును)

ప్రథమాఙ్కము-సమాప్తము.

HYDERABAD-DN.

శ్రీ

అభిజ్ఞాన మణిమంత నాటకము.

ద్వితీయాఙ్కము ప్రథమరంగము

చందనావతిలోనొక గృహమేధియిల్లు

[ప్రవేశము: నాగరికుఁడు సదాచారుఁడను మిత్రులు.]

సదాచార—మిత్రమా! నాగరికా! ఎన్ని దినములకు నిన్నుఁ జూడఁగలిగా? నీవు ప్రయత్న పూర్వకముగా నీ చందనావతికి వచ్చుటనాపై నీకుఁగల యవ్యాజకరుణను సూచింపుచున్నదికదా?

నాగరిక—మిత్రమా! సదాచార! మైత్రియను నొక బంధమున్న నెంతదూరమున నున్న వారినైనఁ జేరఁదీయుఁగదా? నీయట్టి హితమిత్రవతంస మున్నయెడకువచ్చి గోష్ఠి కలుగుట ముప్పదియేల మూఁడునూర్లయామడలైన వచ్చుచుంటిఁగదా? సదాచారా! శాబరదేశమునఁ జందనావతియన్న పట్టణమొకట్లో యున్నదనియెంచియుంటి. ఇదెంత రమ్యముగా నున్నది. ఈ జలనాళికలేమి! ఈ తోఁటల వైభవమేమి స్వర్గపురికిఁ బ్రతినిధిగా నున్నదిగదా! నన్నింత మోసము చేయుదువా? నాఁడు భీమపురిలో మనముండిన కాలమున "మాపట్టణము రాజధానియని పేరొకటియే కాని పల్లెకొంపవలె నుండు" నంటివే.

సదాచార—నాఁటికట్లనే యుండెఁగాని నేఁటికిట్లయినది. ఈ వృద్ధియంతయు నీనాలుగేండ్లలో నయినది. నేను జెప్పినది యాఱేఁడుల క్రిందట.

నాగరిక—ఈ నాలుగేఁడులలో నిట్లయినదా? ఏమి విచిత్రము!

సదాచార—మా రాజునకుఁ గొడుకులు లేరనియు, నతఁడు వేటకుఁబోయి యుండఁగా నందుఁ బడియుండిన నొక నాలుగేండ్ల బాలుఁడు చిక్కెననియు, నతని స్వయం ప్రాప్తసుతునిఁగా గ్రహించి చంద్రహాసుఁడని నామకరణమొనర్చి పెంచుచున్నాఁడనియు, నాబాలుఁడు చిఱుతదనముననే ధీరగుణోదారుఁడని నుతికెక్కినాఁడనియుఁ జెప్పలేదా? ఆ చంద్రహాసునకుఁ బదియునాఱవయేఁట మా రాజు రాజ్యభారము మోపె. ఇప్పటికి నాలుగేండ్లనుండి యసదృశలీల రాజ్యమేలుచున్నాఁడు. ఈ పురమునకుఁగల సర్వసౌఖ్యములకు నతఁడే కారణభూతుఁడు.

నాగరిక—అట్లనా! అతని దర్శనము నాకు లభింపఁగలదా?

సదాచార—అయ్యో! మిత్రమా! దీనినడుగవలెనా? పౌరులగు వారారాజన్యుని సందర్శించుటకుఁ గాలనియమముగాని సేవకాళి యభ్యంతరముగాని కలుగదు. నిదురపోవుచున్నను సరియే. భుజింపుచున్నను సరియే. మధ్యాహ్నమైనను సరియే. అర్ధరాత్రమైనను సరియే. అంతయేటికి? నీవీమాటనాడితివి కదా అతని గూఢచారుఁడెవఁడైన వినియెనా, యతఁడే నీ యభిలాషమునుదీర్ప మన యింటికివచ్చినను రావచ్చును.

నాగరిక—అట్టిమహనీయుఁడా? అయిన మనము భుజించిన పిదపఁ బోవుదము. నేనించుక వెలుపలికిఁ బోయిరావలయు. నేను దెచ్చియుండిన పొగచుట్టలు వ్రయమయినవి. అంగడి వీధికిఁబంపి తెప్పింపుమా.

సదాచార—నాగరికా! క్షమింపుము. ఈ యూర నయ్యవి దొరకవు. సత్కర్మ నిరతుఁడై సత్సంప్రదాయ తత్పరుఁడై రాజ్యమేలు రాజన్యు వీట నిట్టి దుష్టములును నప్రయోజకములు నగుపదార్థములుండవు.

నాగరిక—ఏమాశ్చర్యమిది? పొగాకైన నుండునా లేదా?

సదాచార—మందునకైన, వాసనఁజూడనైనఁగలుగదు.

నాగరిక—నస్యము వేయువారు, చుట్టలుత్రాగువారు, వీరిగతియేమి?

సదాచార—అట్టివారున్న వారికి దుర్గతియే. నస్యము వేయువారిని హాస్యముచేయువారున్నారు. పొగచుట్ట చేదువారిని బిగఁబట్టి మోదువారున్నారు.

నాగరిక—ఇదే మహాద్భుతరాజ్యమే! ఇంకఁ బొగాకునకే యిట్లున్న, బంగి, నల్లమందు, కల్లు, సారాయి, వీనిగతులు?

సదాచార—సరిపోయె. భంగి దుర్భంగియే. నల్లమందు పిల్లమందే. కల్లుపాల్లే. సారాయి యన్నఁ బోరాయందురు. ఈ పదార్థముల మే మెఱిఁగి మూఁడు సంవత్సరములాయె.

నాగరిక—ఇట్లయిన నసాధ్యము.

సదాచార—ఊరకుండుము. నీపుణ్యము. ఇట్టి క్షేమరాజ్యమెందైనఁగలదా?

నాగరిక—కానిమ్ము, నాకేమిపట్టినది? మిత్రమా! నేనిందు కొంచెకనాఁడే యుండుటకు వీలుకావున నీమధ్యాహ్నమున రాజదర్శనమైన పిదపఁ బురసంచారము గావింపవలయు. సాయంకాలమున నేమిచేయవలయు? మఱచితి. ఈ యూరసంగీత పాఠకు లెవరైనఁ గలరా?

సదాచార—ఎందఱో కలరు వినివత్తము.

నాగరిక—వారేమి పురుషులా? స్త్రీలా?

సదాచార—అకడమాటనకుము.

నాగరిక—ఏమీ! ఇందుభోగమువారేలేరా?

సదాచార—రోగములు పుట్టలుగనున్న భోగముదిట్టలెల్లఁ బురత్యాగముఁబట్టెగాని, విరాగము పుట్టెగాని నాకభోగముల ముట్టిరి.

నాగరిక—అట్టయిన నిందున్న చిరబ్రహ్మచారులకు విధురులకు, విటులకుగతియేమి?

సదాచార—మంచిమాటడిగితివి చిరబ్రహ్మచారులు హరబ్రహ్మవిహారులు కారా? విధురులు వనితాంతరభోగవాద బధిరులైరి. విటులన్న వారెట్లుందురు? మీసీమ నట్టివారున్నారా?

నాగరిక—ఇంకఁజాలును మీప్రభావము. పాపమా వెలయాండ్రనుఁ బురివెడలఁగొట్టుట వలన నీరాజునకేమి ఫలము?

సదాచార—అయ్యో? ఎట్టిభ్రాంతి! వారిని బురమెవ్వరు వెడలఁగొట్టిరి. సత్ప్రవర్తనాపారీణులై జనులెల్ల వారిఁగన్నెత్తియైనఁజూడక నాట్యాదులకు రావింపక నిరాదరణ మొనరింపవారే యుండరామి గలిగి మీయట్టి సత్ప్రభువులుగల యూరులకుఁబోయిరి.

[ప్రవేశించి-ఉప్పరవాఁడొకఁడు ఉప్పోయమ్మ! ఉప్పో]

సదాచార—ఓరీ! యిందురమ్ము! మాయింటఁగావలయు. ఉప్పెట్లిచ్చితివి?

ఉప్పర—నూటయిరువది కొలారములయ్యా.

సదా—అదేమి? పదికొలతలు తగ్గించితివి?

ఉప్పర—అయ్యో! ఎక్కడఁజూచిన వాన. ఓడలలో నుప్పునిలువదు.

సదా—కానిమ్ము. లోపలికిఁబోయి యడుగుము.

ఉప్పర—(లోపలికిం బోవును.)

నాగ—మిత్రమా! ఎంతకు నూటయిరువది కొలారములు?

సదా—రూపాయకు.

నాగ—కొలారమెట్టిది?

సదా—ఇట్టిది. (కొలతచూపును)

నాగ—(ఎదకొట్టుకొని) నేనేమి స్వప్న రాజ్యమున నున్నానా లేక నేనే స్వప్నములో నున్నానా? అయ్యో! మీయూర నుప్పింతచౌక యెట్లాయెను?

సదా—ఇదేమి? చౌకయనియిట్లాడెదు? మనమున్న జగమువంటి జగములఁ బదింటినైనను దనజలరాశియందు ముంచఁగలసముద్రుఁడు ఏద్రవ్యము లేక బీదసాదలకును, గొడ్డుగోదలకును, ప్రాణాధారముగావలసిన వారందఱికిఁ దనివి దీఱునంత క్షారోదకమివ్వనుండ, నిది చౌక యెట్లగును? ఉప్పుచేసిమోసితెచ్చు కూలియేకదా మన మివ్వవలయు? అయిన మీసీమ నిది యెట్లిత్తురు?

నాగ—దీనిలోఁ బండ్రెండు కొలతలివ్వ వచ్చును. అందుకే యిట్లాడితి.

సదా—పన్నెండు కొలతలు? పండ్రెండు కొలతలా!

SREE VEMANA ANDHRA BHASHA N... 1923. HYDERABAD-DN.

నాగ—ఔను. కారణమునే జెప్పెదను. నాప్రశ్నకుత్తరమిమ్ము. మీచంద్రహాసు రాజ్యమున నుప్పునకుఁ బన్నుకలదా? లేదా?

సదా—ఉప్పునకుఁబన్ను! ఉప్పునకు పన్ను! ఉప్పునకాప్పను! (భ్రాంతిలోఁజూచును)

[ప్రవేశము: కొట్లాడుచు అపేక్షకుఁడు, ఆత్మప్రియుఁడు.]

అపేక్ష—నీవేమైనను జెప్పుము, నేనువినను. నాకాల్వఁబూడువను నీకుధైర్యమెట్లు కలిగె? నన్నేల యడుగ వైతివి?

ఆత్మ—నాపళ్ళెంతయు జలమయ మగుచుండఁగాఁ జూచియూరకుండు మన్నావా? నీ కాల్వ పూడినఁబీడవీడినది.

అపేక్ష—నాకాల్వ పూడినఁబీడవీడెనా? నీయుసురూడిననాకుఁబీడవీడదో? కట్టుకొనుము. ఎవ్వరిపీడవీడునో చూచెద.

ఆత్మ—సిద్ధము రమ్ము. కీడుమూడునో! పీడవీడునో! కాడుమాడునో!

ఇరువురు—(కొట్టుకొనుచుఁ గిందుమీఁదగుదురు).

సదా—(దిగివచ్చి) అయ్యో! అయ్యో! తాళుఁడు. తాళుఁడు. (అనియెంత చెప్పినను వినక పిడిగ్రుద్దులాటలాడెదరు. తుదకు) ధూర్తులారా! మీకుఁ జంద్రహాసు నాజ్ఞ కలదు.

అపేక్ష—ఆత్మ(కొట్టులాటమాని యొకరినొకరాలింగనము చేసికొని) సోదరా! క్షమింపుము. మనము మిత్రులము పోయివత్తుము (అని ఒకరికొకరు నమస్కరింతురు.)
(నిష్క్రమింతురు)

సదా—(తన స్థానమునకు వచ్చును.)

నాగరిక—అబ్బా! మీచంద్రహాసుని దర్ప మెంతనవచ్చును?

[ప్రవేశము: రాజభటుఁడు.]

భట—సదాచారా! చంద్రహాసరాజుగారు నినుఁ దోడ్తెమ్మన్నారు. మీయింటికిఁ గ్రొత్తగా నెవరో వచ్చియున్నారే వారినిరమ్మన్నారు. మీరు రాఁదీఱకున్నఁ దామె యిప్పుడే వచ్చెదమన్నారు.

సదా—ఇపుడే వచ్చెదము. (భట నిష్క్రమము)

నాగ—ఇదేమాశ్చర్యము! రాజచంద్రుని కీవృత్తాంతమెట్లు తెలిసెను?

సదా—అతనిగూఢచారులు సంఖ్యాతీతులు పోవుదము రమ్ము.

నాగ—(లేచుచు నందున్న వెండిచెంబుచేపట్టును.)

సదా—దానినేలగైకొనెదు? అందు పడియుండనీ.

నాగ—ఈవీధి నిట్లు దీనివేసినవెట్లు?

సదా—ఇంతయేనా చంద్రహాసరాజు ప్రభావము! చౌర్యమన్న మాట యుండదెఱుంగము వలసిన పదార్థమువలసినచోట వేయుము. పోవదు. పోదము లెమ్ము. (నిష్క్ర).

ద్వితీయాంకము

ద్వితీయరంగము-కుంతలరాజు నగరు.

[ప్ర॥ సుదర్శనుఁడు, కుంభీనసుఁడు, చంద్రహాస సుభటులు.]

భటులు—(చంద్రహాసుఁడు కానుకగాఁ బంపిన యమూల్యాభరణములు మొదలగు పదార్థములనర్పణముచేసి)

ఏలికా! మాచంద్రహాస మహారాజు దేవరయడుగుందామరలకు భక్తితో మ్రొక్కితి నని విన్నవింపుమన్నాఁడు. దేవరకూరిమి గలుగఁ దనకేమియుఁ గొదువగలుగదని విన్నవింపుమన్నాఁడు. ఎల్లప్పుడు దేవరయానతి నౌఁదల మోసికొని నెఱవేర్చువాఁడ నన్నాఁడు. పొదుపుగుబ్బలిమొదలు గ్రుంకుమెట్టుదాఁక మంచుకొండనుండి సిరిచందపు గుబ్బలి వఱకు నెడములేక నిండియుండు దేవర యశముసీడఁ దానొక మానిసినైతినన్నాఁడు. ఎకిమీఁడా! పరాకు.

సుదర్శనుఁడు—భటసత్తమా! మిక్కిలి సంతసించితిని. మీకులిందుఁ డిప్పుడు సమధిక సంతోష యుక్తుఁడై యున్నాఁడనుటకును నాకు మోదముగలిగెడు. ఇప్పుడు మీచంద్రహాసుని రాజ్యము చక్కఁగ నున్నదా?

భట—జియ్యా! ఆయెకిమీనియేలుబడి కడుచల్లని దని ప్రజలందఱు నుగ్గడింతురు. లెంకల నెల్ల సెయ్యురంబోలెఁ జూచుచు వారిసేవమే మీసేవయని తలపోయుచు తచ్చికడలఁ వేరెన్నికకలుగు కైవడిప్రజలఁ బ్రోచుమీయుందఱ మాఱేని నగ్గింపనేఁ జాలువాఁడఁ గాను. అయినను, సాహేబూ! నీవైచనవిచ్చుటఁ బలికెదను. మారాయఁడు దేవర లెంకలకెల్ల వన్నెదెచ్చువాఁడు.

సుదర్శన—సుభటా! మిక్కిలి సంతసించితిని. ప్రజాపాలి తృప్తిపొందులీల రాజ్యమేలు వాఁడు గలుగుటరిది. కావున మీరాజుతో నాకెంతయు నాహ్లాదము గలిగెనని చెప్పుము. మీకులిందకుని క్షేమమునడిగితిననుము. మైత్రిఁబాయక యుండుమనుము.

భట—జోహారులు. (నిష్క్రమింతురు.)

సుదర్శన—చూచితే! సచివా? ఆకులిందకుని దెంత పుష్టరాజ్యముగా నున్నది? ఈవత్సరము నాకతఁడు పంపియుండు పదార్థము లమూల్యములు.

కుంభీనస—రాజేంద్రా! నాకువిశ్వాసము కలుగదు. ఆకులిందకుఁడు ధర్మభంగి రాజ్య మేలుచున్న వానికిట్టి పదార్థములు గలుగఁ జాలవు. మన్నింపుఁడు. వానిభటులు చెప్పిన మాటలపైననే మనము నమ్మవచ్చునా? అందేమో జరుగుచున్నది. మమ్ముఁ గన్నులుమూయుటకును, ఆయధర్మముల వెలికి రానీయకుండుటకును నిట్టియమూల్య వస్తువులఁ బంపియున్నాఁడు, కాని యితరముకాదు.

చ జనముల కెట్టిబాధలు విశంకతఁ జేసెనొ దుష్టకృత్యముల్
పనుపడి యేమొనర్చెనొకొ వానిని బాహిర పెట్టకుంటకై
కనుమఱఁగింప మమ్మునిటు కష్టములంపె నమూల్య వస్తువుల్
మనకటుగాక లేనిబహుమాన మొనర్చుటనేఁడునైజమే.

సుద—కుంభీనసా! నాకుఁజూడఁగానీవుజగము నంతయు వేఱుకంట నేచూచుచున్నట్లున్నది

కుంభీనస—అయిన చిత్తము. నాదేమిపోవును? తెప్పుప్రాణముపై వచ్చినపుడుగదా కుంభీనసుఁడు కావలయును?

సుద—కుంభీనసా! కోపగింపకుము. నేనూరక యంటిఁగాని నీకు మనసురాకున్న నామాటాడియుండను. క్షమింపుము.

కుంభీనస—అయ్యో! ఇటుకలదా? నాకెన్నఁటికైనఁ గోపముగలుగునా? నేనెవ్వరిపైఁ గోపగింపవలయు? ననురక్షించు నేలికపైననా? ననుఁగాపాడు తండ్రిపైననా?

ఉ. చెన్నగుఁ గోపమంచనినఁ జెప్పెడిదేమిఁకఁ గోపమేరిపైఁ
బిన్నటనాటనుండి ననుఁ బెంచి దయామతి నాదరించి య
భ్యున్నతినించి సంపదలమించి భరించినవానిపైననా
యెన్నఁగనాదుకోప మిటులేని ధరిత్రిని నుండువాఁడనే.

నిక్కముగా నేనుజగమును వేఱుకంటఁ జూచుట పైచూపువలనఁగాదు లోని చూపువలన. ఈ కుళిందకుఁడు మనకుఁ గీడుదలఁచి యున్నాఁడనుట కింతకంటె వేఱు నిదర్శనములేదు.

సుదర్శన—కుంభీనసా! ధీవిశేషమున నీకెప్పుడు నేనెడమియ్యవలయు. నీవన్నమాట యదార్థమే యుండవచ్చును. ఇదెట్లుపరీక్షింపవలయు?

కుంభీ—నీచరణదాసుఁడ నేనుండ యోచింపవలయునా? నేనేపోయి పరీక్షించివత్తును.

సుద—అట్లయిన నవశ్యముకానిమ్ము.

కుంభీనస—నాకుఁ గుళిందకుని సింహాసనచ్యుతుఁజేయుట కధికారపత్రికయిమ్ము.

సుద—అదిప్పుడేల?

కుంభీ—అదియుఁ జెప్పవలయునా? నేఁబోయియందు విచారింతును. అంతయుఁ జక్కఁగ నేయున్న నూరకయేవత్తును. ఏదేని యపాయమున్నట్టున్న మించిపోవక ముందే యాపనిఁ గావింతును.

సుద—నీయిష్టము వ్రాయించియిత్తును. అయినఁ ద్వరపడి యట్టికార్యమును మాత్రము చేయకుమా?

కుంభీ—దానికై మీరు భయంపడవలదు. నేఁబోయివత్తును.

సుద—మఱచితి. నీవుతొల్త నిచ్చటికి వచ్చినప్పుడు నాతో నేమియో విశేషవృత్తాంతము మాటలాడవలయునని వచ్చితి నంటివి. ఇంతలోన నీకుశేషమని కానుకలు వచ్చినందున నాప్రస్తావము మానితిమి ఏమి కార్యము?

కుంభీ—రాజచంద్రా! ఒకవిషయమున నాకేమియుఁ దోఁపకున్నది. నీకుఁగూఁతురును, నాకుఁగొడుకును గలుగకముందు మనము సంబంధులము కావలయునని వినోద సంభాషణము చేయుచుంటిమి. అప్పటికది హితమని తోఁచెనుగాని పిదప నాలోచింపఁగా నట్లు ఘటిల్లుట నాకును నీకును నపకీర్తికి హేతువని తెలిసితి. తెలిసి గాలవునితోఁ బదునేను సంవత్సరములకుముందే యీవిషయము వచించితి. పుట్టిననాఁటనుండియు ననుంగుపైపోయినవలెనున్న నీమాటతో ముదునా లేక యపకీర్తిపాలొదునాయని యోచించుచుంటి. ఒకనాఁడు నీవు నాతోడ నీకూఁతును నాకుఁబుట్టఁబోవు నీపౌత్రున్ దౌహిత్రుని కివ్వఁ దలంపుగొనిన చందము చెప్పఁగా నా నెత్తురు గాలు వోసితినని సంతసిల్లితిని. నాతలపైనున్న భారము దీఱెనని సంతసించితిని. నాదౌర్భాగ్యమునఁ నసువులచే నాముద్దుకుమారుఁడు చిక్కి పదునైదు సంవత్సరములైనను గానరాకున్నాఁడు. వానికై నీకుఁజెప్పక నేనెంత పరితపించినదియు, నెంత కార్యము చేసినదియు నాదైవమునకే తెలియును. ఇప్పుడు భీమపురమునసున్న మాసుబంధులు తనదు దుహితను నాసుతుని కివ్వఁ దలపడి మిక్కిలి నిక్కచ్చిగాఁ జెప్పనంపయున్నారు. ఇంకఁ పిడయఁబాలునని మాటనంపియున్నారు. వలదందు నావారికి లేనియాగ్రహముగలుగును. కానియిందు నా చిన్ననాఁటనుండి నేఁజెప్పుచున్నమాట వీడఁబుచ్చితినా అని నీయందు నేనోయని భీతిల్లెద. కొడుకన్ననో యిరువదిరెండేఁడులవాఁడాయె. ఏమియుఁ జేయనేరకున్నాఁడను. ఎట్లయిన ననుగ్రహించి నాకొడుకునకు నాయిష్టముగలవారితో వివాహము సెలవీయ్య నానతీయవలయునని ప్రార్థించెద. నాయూరిలో నిందము భంగిఁ గనక కరుణింపవేఁడెద.

(నమస్కరించును.)

అనుబంధము 6.

సుద—కుంభీనసా! లెమ్ము లెమ్ము. నీసువిచారమునకుఁ బరమానందము వహించితి. నీయట్టివానితో సంబంధము తపఃఫలమునఁగదా లభింపవలయును? అయిన నింతమాత్రము నాప్రార్థన మొనరింపవలయు.

తే. గీ. మంత్రిసత్త్మ మహామణి మంతువగిదిఁ
దెలియునంబ్జాక్ష యొక్కింత తలఁపుమయ్య
సచివయెల్లైన నాఱు మాసములవఱకు
నీ కుమారుని పెండిలి నిలుపుమయ్య.

3

నాచెలియలిపైనున్న నాప్రేమకై యామె లేకుండుటవలన నామె కొడుకునకు నాతనయ నివ్వనెంచియున్నాను. ఆ మణిమంతకుమారు నరయుటకుఁ బోయియున్న కేరళబ్రాహ్మణుఁడు మూఁడునెలల క్రిందట వ్రాసినజాబుఁ జూచితివిగదా? మూఁగతనము గలిగియున్న నొక చెంచువానివలన నొక్కింత వృత్తాంతము తెలిసినదనియు, నింకను విచారించుచున్నాననియు వ్రాసెను. అదియేమి దైవాయత్తమో, లేక నాయభిలాష విశేషమో, నీవెంత నిరాశచెప్పినను నామణిమంతుఁడు నాకుఁ జిక్కవచ్చునని తోఁచుచున్నది. కావున నెట్లయిన ననుగ్రహించి యింకొక యాఱునెలలు నీకుమారునకుఁ బెండ్లి గావింపకుము. అంతలో వాఁడు చిక్కకున్న నిను నిర్బంధపెట్టియైన నాసుత నొసఁగెద.

కుంభీ—అయ్యో! నా కాయభిలాష మేలేదే. మీరేల యిట్లు నిర్బంధపెట్టెదరు?

సుద—ఇంకొండాడకుము. నామైత్రి నూఁదియింత పాలింపుము.

కుంభీ—భాగ్యము. (నిష్క్ర.)

———o———

ద్వితీయాఙ్కము-తృతీయరంగము.

కుంభీనసుని యిల్లు.

[ప్రవేశము: కుంభీనసుఁడు విషయ.]

కుంభీ—విషయా! ప్రియతనయా! నీవిట్లొనర్పకున్న విధిలేదు. ఆమాధవుఁడు వయసున నింత మీఱినవాఁడేకాక గుణమున రూపమున మిక్కిలి యెక్కుడగువాఁడు. తనయా! కన్నకూఁతురుల మంచిచోట్లఁ బెండిలిచేసి యిచ్చుటకంటెఁ దండ్రులకు వేఱొక చింతగలుగునా? నామాటత్రోయక పాటింపుము.

సీ. చంచలత్వముమాని మించుగాధనలక్ష్మి
తవిలివానింట దాండవముసేయు
నొదవియుండెడునందు మదపుటేనుఁగులన్న
బలుతురంగములన్నఁ గొల్లదిమీఱి
వనితలుపెక్కులైయును బిడ్డపాపల
జంజాటమెఱుఁగని జనవిభుండు
ప్రాకటమతిఁ దనరాజ్యభారమునీకె
చెన్నారనర్పింప నున్నవాఁడు

గీ. సర్వసుఖములఁగనసయ్యె నుర్విమేల
నయ్యె నిదియెంతభాగ్యమయ్యారె తనయ
యట్టివయసున నింతెక్కువైన నేమి
మాధవుండన్న రెండవమాధవుండు.

అనుబంధము 7.

విషయ—అయ్యో! నీమాట నే జవదాఁటుదాననా? అయినను నాయభిలాషము నీవడుగ నుత్సహించినందున నింతమాటాడ సాహసించెదను. ఇది నీకెంత యభీష్టముగానున్నను నాకు మదికలుగదు. రాజ్యము నాకుఁ గలుగుఁగాయని నీవాలోచించినట్లున్నది. మనసురాని సురరాజ్యముకంటెను మనసుకలిగిన దరిద్రభంగియయిన మేలగుఁగదా? ఎట్టి బీదవానికైన నన్నొసంగుము. వలదనను. నాకు రాజ్యము మేలుమాత్రమని యూరకుండకుము.

అనుబంధము 8.

కుంభీ—కుమారీ! ఎన్నెన్నిచోట్లనో విచారించితినే నీకనుకూలవరుని. ఎందునుఁ జిక్కకున్నాఁడు. నేనేమిచేయుదును. నీవు పసిదానవు. కావున నిట్లాడెదవు. రాజ్యమన్న నూరక వచ్చునా? ఈలోకమున జనించుటకు ఫలముభోగము లనుభవింప నేకదా? నాకంటె నీక్షేమచింతయందు నీకెక్కువగాఁ దెలియునని నమ్మితివా? నీకుపదేశింపఁగోరి నిన్నడుగుటయేకాక వలయునని నేఁబట్టుపట్టిన నీవడ్డముచెప్పుదానవా? ఊరకియ్యకొనుము. నీవెఱుఁగవు. నేను జాబువ్రాయఁ బోయెద. (నిష్క్ర—)

విష—అయ్యో! మాయయ్యకేమి భ్రాంతికలిగియున్నది? ఎనుబదియేండ్లు మీఁదవచ్చిన ముదివగ్గునకు నన్నివ్వ నెంచియున్నాఁడే? ఇట్టిదుఃఖ మెందైనఁగలదా? నాకుఁ బరిణయము కావలయునని మొఱపెట్టికొంటినా? ఏల పిట్టపిడుగున నిట్టి తలంపు గలిగినాఁడు? రాజ్యము నాకు లభింపవలయునని యాశించినాఁడు కాఁబోలు. అయ్యో! రాజ్యమా! ఆరాజ్యమున నేమిసుఖము లనుభవింపవలయు. రాజ్యమునా నన్నుఁ బరిణయ మాడుమనుచున్నాఁడు? మాతండ్రియా కడుమువ్కరము గలవాఁడు. పట్టినపట్టు తప్పక సాధించువాఁడు. నేనేమిచేయుదును. ఎవరు నన్ను రక్షించువారు? కన్నతండ్రియే నను విక్రయింపఁ దలఁపుగొన్న నాఁపఁగలవారెవ్వరు? దైవమా! నన్నేమి చేయనెంచితివి?

అనుబంధము 9.

అక్కటా! తండ్రియగుఁగాక దైవమేయగుఁగాక నాకేమి పుట్టుకొఱ్ఱయుఁ జేయుమన్నఁ జేయుదునా? అంతవిధిలేని సందర్భము వచ్చినప్పుడు విషమునిండ ద్రాగి (నిష్క్రమించును.)

SREE ... MANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD-DN. 1923

[పునః ప్రవేశము. కుంభీనసుఁడు, మదనుఁడు]

కుంభీ—మదనా! అదియేమి సంతోషవృత్తాంతము చెప్పినను వలయూఁచుచూరకున్నావు?

మదన—జనకా! నేనేమియు మాటాడఁజాలకున్నాను.

కుంభీ—అట్లనా? ఎందుకు? సంతోషముననా?

మదన—ఏమయిన ననుకొనుము. పోనీ, రాజిందుకు సమ్మతించెనా?

కుంభీ—ఇదేల యిట్లడిగెదవు? ఇరువదిరెండేఁడుల కొడుకవయ్యు నీతండ్రి సామర్థ్యము నూహింపఁజాలవా? నాకభీష్టమైన కార్యమునకు నీ మదిరాజు సమ్మతి యొకటి కావలయునా? అప్పుడే చెప్పితినే! ఇంకొక యాఱునెలలవకాశము మాత్రము కోరినాఁడని, నేనిచ్చితిని.

మదన—అవును, కానిమ్మిప్పుడేల? యింకను నాఱునెలలున్నదికదా?

కుంభీ—ఓరీ నిర్భాగ్యుఁడా! ఈ యాఱునెలలలో జన్మప్రాశయము కాఁగలదని యెంచెదవా? అదిగాక నీచందము నాకుఁదెలియనే తెలియదు. భూరిరాజ్యముతోడ రాఁగల రాచకన్నియ నినుఁ జేపట్టుటకు వలయు సన్నాహములు నేఁ జేసియుండఁ గొంచమైన సంతసించినభంగి ముఖభావమువలనఁ దెలుపక యుపేక్షించుచున్నావే?

మత్త. ఓరి నీ మొగ మించుకంతయు నూహ సేయఁగఁజాలనే
భూరిరాజ్యము నిచ్చు బంగరుబొమ్మ ముద్దులగుమ్మనిన్
దారగా ఘటియింపఁ జాలినతండ్రి నించుక మెచ్చవే
గారవింపవె సంతసింపవె కారణంబది యేమొకో.

నీరోగమైన నేమి?

మదన—అయ్యా! నన్నపరాధిగా భావింపక వాత్సల్యత మన్నింతువేని మదినున్న యాశయము వెలుపలనిర్భీతిగా నాడుటకు నీకభయదాన మొసఁగుదువేని వచించెద.

కుంభీనస—నీయాశయము నాశనమాయె. అదియేమి వచింపుము. నాయభీష్టము గాంచక నీవింకెవ్వరినైన—

మదన—తండ్రీ! క్షమింపుము. నన్ను నీవెంతదురాత్ముఁ డెంతయవిధేయుఁ డనితలంచినను నీచరణములపైఁబడి క్షమింపవేఁడువాఁడ. నాసర్వైహికాశలు నిష్కపటముగా నింకొకరిపై మోపెట్టియున్నాను.

కుంభీనస—ఎవ్వరిపై?

మదన—వాసంతికపై.

కుంభీనస—ఏసంతిక?

మదన—నీవు కన్నెయనినను నేను మహాపరాధి నని యొప్పుకొనఁ గలవాఁడఁ గాని నిక్కమును దాఁపఁజాలను. ఈ రాజు మేనకోడలగు వాసంతిక నామనసుగొన్నది. దానిఁ దప్ప నొరుల నేఁ జేపట్టనని బాస యొనర్చినాఁడ. నీవు నాకిప్పింప నెంచిన చంపకమాలినీ దేవియే మాయిరువురి మోహముల వర్ధమాన దశకుఁ దెచ్చుటకు వలయు నాస్పదములు కలిగించినది. ఆచంపకమాలినీ దేవిని, నేవిషయ మెట్లో యట్లు తోఁబుట్టువుగా భావింపునాఁడ ననుమాఱకుము. నీయాన నేజవదాఁటువాఁడఁ గాననుట నీవే యెఱుఁగుదువు. ఆవాసంతిక యన్నను మణిమంతుని వరయుటకై పోయియున్న కేరళ బ్రాహ్మణుఁడు మరలి వచ్చిన వెంటనే యామణిమంతుఁడు చిక్కినను జిక్కకున్నను నేనునిన్ను, నా వాసంతిక తనమామను బ్రార్థించి వివాహముచేసికొన వలయునని నిన్ననే నిశ్చయించి యున్నాము.

అనుబంధము 10.

కుంభీనస—దురాత్మా! నీవు నాకుసుతుఁడవా? పితృాజ్ఞపాలించినపుడు కదా సుపుత్రముకును ఫలము? నాయుత్తరువు గొనక నీవు మదురుఁడవయిన నావాసంతికను మోహించినది యొక్కయవిధేయత. నేఁజెప్పు మాత్రోయించునది మఱియొక్కటి. నీవు నీ యానీచ వృత్తాంతములు నాతోఁ జెప్పుకొన సాహసించినది యింకొకటి. దీనికి నిన్నేమి చేసినఁ బాపమగును? నీకెక్కడలభించెరా యావాసంతిక? గంధర్వయున్నను దండ్రిని గాక రాజ్యమార్హమై మేనమామయింట నొకపిడికెడు మెతుకులకై పడియున్న యనాథ స్త్రీయగు నా నీవు కోరవలయు? నీకెవ్వరుం జెప్పువారు లేరా? నా కెంత యపకీర్తి నాపాదించ కుంకించితివి?

మ॥ కడుఁగారమున నిన్నుఁ గాస్తనని పొంగంబోకు మేఁగూర్మిఁ బా
పెడుచోటం గయుణింతు నొండయిన నాభీలక్రుధానప్నికిన్
గడిగాఁ దిత్తిలిపింపఁజాలుదు సుమా నాయాన నీవిం క్రగోయుమా
బడబాగ్నిస్వాడిమ్ముగున్న వగిదిన్ భాపింపు పుత్రాధమా.

ఇంతనుండి యాభ్రాంతి వదలుము. నేఁటినుండి నీవు రాజునంతఃపురమునకుఁ బోయిన నాయానగలదు. రేపే చందనావతికిఁ బోయి పదిదినములలోన మరలివచ్చెద. ఇంత వఱకు నీకవకాశమిచ్చితి. యోచించుకొనుము. నీకుఁ గలుగనున్న సౌఖ్యమునకు రాయి వేసికొనకుము. వచ్చినపిదప నాయిష్టానుసృతి నాయాన నొసగ్గనైతేని, నేను దండ్రినిఁ గాను నీవు కొడుకవు కావనుకొనుము.

మదన—జనకా!

కుంభీ—ఇంక మాటాడకుము. పొమ్ము పొమ్మిక్కడనుండి. (నిష్క్ర.)

—: ద్వితీయాంకము సమాప్తము. :—

శ్రీ

అభిజ్ఞాన మణిమంత నాటకము.

తృతీయాఙ్కము-ప్రథమరంగము.

---;o:---

చందానవతిలో కుంభీనసుని విడిది.

[ప్రవేశము: కుంభీనసుఁడు ఏకతమున.]

కుంభీ—ఆహా! ఏమియీ చందనావతీపురిసొంపు? ఇదినాకన్నులు చల్లఁజేయుకొలఁది కడుపున దావాగ్ని పుట్టుచున్నది. ఇంతవైభవమెట్లుకలిగె? ప్రభువగు కుంతలాధిపునకైన నింతలేదే? సేవకుఁడగు నీ కులిందున కెట్లుకలిగె? ఇదియూరక యిట్లే పోవ నిచ్చినఁ బ్రమాదము కలుగు. ఈ చంద్రహాసుఁ డెవ్వఁడో వీనికెంతఖ్యాతి! ఎంత యైశ్వర్యము? తలఁచుకొన్నంతనే సంతాపమును జూచినంతనే నిర్భర దుఃఖమును కలుగుచున్నది.

ఉత్సాహావృత్తము.

అతిశయంబు నతిభయంబు నావహించెఁ జందనా
వతి చెలంగె మతికలంగె వనట పొంగె పిసిసి
గతినయారెహితము గోరుగతిని నూరకుండినన్
వెతలఁబోను మతముగాదు వితముకాదు చూచెదన్.

ఏదేని యొక కారణమున వీని రాజ్యచ్యుతునిఁ జేయకున్న మోసమగును.

[ప్రవేశము: సేవకుఁడు.]

సేవ—మంత్రిసత్తమా! కులిందక రాజన్యుఁడు కుమారునితో విచ్చేసి దేవరయోలగ మపేక్షించుచున్నాఁడు.

కుంభీ—(లేచిపోయి కులిందకుని జంద్రహాసునిఁ బిలుచుకొనివచ్చును.) రాజచంద్రా! నీ రాజ్యమువంటి క్షేమరాజ్యమును నేనెన్నఁడును జూచియెఱుఁగను. నీప్రజలెంత తుష్టులైయున్నారు! పురమునకెంత సౌకర్యము కలిగియున్నది! కన్నులకానందముగా నున్నది.

కుళి—సచివోత్తంసమా! ఇదియంతయు మన యేలికయగు సుధర్మను ననుగ్రహమే కదా? నీ సన్మంత్రమహాత్మ్యమున ప్రకృతి జనులఁ జల్లనిమాపుమాయను నా సుధర్మన రాజన్యుఁ బోలిన చల్లనియేలిక కలిగియుండ మాయట్టి భృత్యులకేమి కొఱఁత?

కుంభీ—రాజవతంసమా! ఇచ్చటి వృత్తాంత మాధూమాధవుఁడు నావలన వినిన నీ వినయ సంపత్తికిని నీ రాజ్యపాలన వైదుష్యమునకును మిక్కిలి సంతసించువాఁడు. కానుకలఁ గొనివచ్చిన మీభటులు చెప్పినంతనే నన్నుఁ జూచి రమ్మనిన యా ఱేఁడిట్టి మహానంద వృత్తాంతము చెప్పిన నెంత సంతోషింపఁడు? నాకెంతయు నానందముద్భవిల్లె. నీవొనర్చిన యిట్టి బహుమతికిని, నిట్టి యపూర్వానందకర స్వాగతమునకును నేఁ దగని వాఁడనని యెంతును.

కుళి—అయ్యో! పెద్దడా! నేనేమంత యొనర్చితిని? ఇందున నాయదియేమున్నది? అంతయు మన ప్రభువు సంపదయే కదా! మహనీయుఁడవగు నీవు నాకు నాకు స్వామి భృత్యాంతరుని పైనున్న ప్రేమ ప్రకటింపనుగదా విచ్చేసితివి? నీయట్టి యుదారగుణ భూషణునకు నవ్యాజకరుణాగుణ పోషణునకు సర్వసత్కారము లొనరింప నాకు సాధ్యమా? ఎట్టి లోపములున్నను మన్నింపవలయు? ఇదే నాకుమారు నీకుమారుఁ బోలె నింకముందుఁ గాపాడుకొనుచు రావలయు.

చంద్ర—(నమస్కరించును.)

కుంభీ—ఈ కుమారుఁడే నా చంద్రహాసుఁడు? ఎంతో యన్వర్థాభిధానుఁడు. కుమారా! నిన్నుఁ జూడ నిర్భరానంద ముప్పతిల్లె. నీ మూఁడింతలు వయసున్నవైన వారలు నీకరింపఁ జాలని సత్కీర్తి నీ వీ యీడుననే యార్జించితివి.

చంద్ర—అమాత్యపుంగవా! కరుణాగుణ భూషణుఁడవగు నీయట్టి విజ్ఞశిరోమణికిఁ గల నైజసద్గుణమున నన్ను సంతసించిన మాటలాడెదవు కాక నక్షత్రమండలిముందట దీపమున్న చందమున నీయెదుట నేనెంతవాఁడను?

ఉ. ఏమని చెప్పువాఁడ జగదీడితమయ్యెను నీసుకీర్తి సు
ధామితధీర సంపద బృహస్పతినా నుతికెక్కె నట్టి యా
మామకబుద్ధియన్న హనుమంతుని ముందటఁ గుప్పిగంతులట్
సామెతగాదె ధీసచివ చంద్రమ మాటలు వేయునేటికిన్.

కుంభీ—ఔరా! కుమారా! నీవినయ సంపద కడుఁ గొనియాడఁదగినది. కుళిందరాజా! నీవీ కుమారునకుఁ బట్టము గట్టునపుడు నీదత్తపుత్రుఁడని స్వామికి మనవి వ్రాసుకొంటిని. ఇతఁడెవ్వరికొడుకు?

కుళి—సచివోత్తమా! దత్తపుత్రుఁడనికాదు. స్వయంప్రాప్త పుత్రుఁడని వ్రాసితిని.

కుంభీ—అవును. స్వయంప్రాప్తపుత్రుఁడే? ఇతఁడు నీకెక్కడ లభించె?

VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD-DN.

కుళింద—అమాత్యచంద్రమా! నేనొకానొకనాఁడు రాత్రి వేఁటకుఁబోయియుండి యలసి యరణ్యమునఁ బండుకొనియుండఁగా నొకానొక బాలాక్రందనము వినిపోయి చూచుచుండఁగా, ఈ కుమారుఁడు శిఖండిత నిజపక్షిసంహారోద్విగ్నుఁడై రోదనము చేయుచుండెను.

క॥ రాసూనుఁ డనక సను భూ
తాసూయుండనక పాపఁ డనక కిరాతా
భ్యాసమనక కటకటయే
యాసురబీజుండు ఏసి నడఁచెనో తెలియదు॥

ఏ మహాసురబీజుఁడు కన్నులు తెఱవని యీ ముద్దుకుమారు నట్లొనర్చియుండెనో యెఱుఁగ.

కుంభీ—(ఆతురమున) ఇది యెన్ని దినముల క్రిందట?

కుళింద—ఇప్పటికిఁ బదునైదు సంవత్సరములాయెను.

కుంభీ—ఈపాపఁడెచ్చటఁ బడియుండెను?

కుళింద—ఇదేమి సాభిలాషముగా నడిగెదవు? నీవీకుమారు చందమేమైన నెఱుఁగుదువా? వీఁడు మంగళపురి వైపుననున్న యరణ్యమునఁ బడియుండె.

కుంభీ—సాభిలాషత యేమియు లేదు. నాలుగేండ్లపాపనిఁ గ్రూరాత్ము లిట్లొనర్చిరే యని యనుతాపమున నడిగితి.

కుళింద—నిక్కముగ వాఁడు నాలుగైదేఁడులవాఁడే. చెప్పకమునుపే వయసు నెటులూహించితివి?

కుంభీనస—అదేల? వానివయసు నీవేయింతకుముందు వచించితివే?

కుళింద—వచించితిఁగాఁబోలు. వీనికిఁ బేరు సయితము చక్కఁగాఁ జెప్పఁజాలని లేఁ బ్రాయము.

కుంభీనస—పేరేదైనఁ జెప్పెనా?

కుళింద—"షుష్మంత" "మమ్మంత" యనియేయనసాగె. ఇప్పటికిఁ నెఱుఁగఁడు.

కుంభీనస—(నవ్వుచు) "మమ్మంత" ఇది యేమి పేరు. సుస్మఘుఁడని పేరిడియుండిరి కాఁబోలు నీకుమారునికి. (చంద్రహాసు నాలింగనము చేసికొని కన్నీరునించి) చంద్రహాసకుమారా! ఎంత చిన్నవాఁడవు. నీవెంతపాటు గంటివి?

సీ॥ తలిదండ్రులెవరన్నఁ దెలియఁజాలనిరీతి
నకటశోకాబ్ధిపాలైతివన్న
కసిగందునిన్నుఁగాన నసిధారఁగోయింప
నెంచునంతటిపగ యెవ్వరికన్న

నినుఁగాలుగోసిన నీచులు నీపసితనమైన
నోర్కిఁ(ంత తలఁపరన్న
తవిలి రాతిరి ఘనాటవిఁగాలుగోయ
నాజాలికేగతి నోర్వఁజాలితన్న

గీ. పాపిదైవంబునకు నెంత వైరమన్న
యెంతలేఁ బ్రాయమన బాధ లెనసితన్న
భంగములకోర్చి యేలీల బ్రదికితన్న
తలఁచినంత సంతాపంబు గలుగునన్న ॥

కావున నేకదా నీవింత ప్రజ్ఞావంతుఁడైనది? నీయట్టి ముద్దుపాపని కకారణ శత్రువు లెట్లేర్పడిరో ఏదురాత్ములు, ఏహాలాహల హృదయులు నీకిట్టి పరిభవము గలుగఁజేసిరో. అంతపుఁసాధించిరో. కుమారా! నీ చరిత్రమింత సకరుణముగా నుండునే! (దుఃఖించును)

కుళింద—మంత్రివర్యా! ఏల శోకించెదవు? అయ్యో! ఎంతటి కరుణాళుఁడవు? నాపట్టి చరిత్రము నిన్నింత పశ్చాత్తాపయుక్తునిఁ జేసెనే? ఇంతయే చాలును. వాఁడు ధన్యుఁడయ్యె. ఇట్టికృపాబుద్ధి నేవినిఁ గాపాడుకొని రావలయును.

కుంభీ—కుళిందకా! ఈతనయుని పాటువిన్నట్టి వజ్రహృదయుండైనను గాలియంగాఁ ప్రాయమై పోవదా! నాతనివిదీటి నింతటిపాటుదప్పిన నానికేమి యుపయోగము గావింపఁగలను. కుమారా! ఇట్టియద్భుత చరిత్రుఁడవు నీవు. నీవు బ్రదికియున్నంత కాలము నన్నుఁ దలంపుమానఁజాలని దివ్యసుఖము గలిగింప నాసుతునకు జాబువ్రాసి పంపుము. నీవు రేఁపుదయమునఁ గుంతల రాజధానికిఁ బ్రయాణము కావలయును.

చంద్ర—భాగ్యము. మన్నింతు వేని యొకవిన్నపమొనరించెద.

కుంభీ—అదేమి? నిర్భీతిగా వచింపుము.

చంద్ర—చిన్ననాటినుండి నాయొద్ద నొకసాలగ్రామమున్నది. అనన్యామునను(గాలు బ్రెంపినపుడు నాయొద్దనుండె. దాని మహాత్మ్యమువలననే కాఁబోలు గొంతుగోయ నుంకించిన హంత్యకారులు కాలుమాత్రముకోసిరి. నేను పెద్దవాఁడనైన పిదప నాసాలగ్రామము వాసుదేవమూర్తియని యెఱిఁగితి. సభక్తికమై యోపరమేశున కిందొక్క యాలయము కట్టించియున్నాఁడ. రేఁపుదయమున నందు స్థిరవార పూజ మహోత్సవముగా జరుగ గలదు. కావున—

కుంభీ—ఇంకేమియు ననకుము. మతియు మేలయ్యె. ఆపూజ జరిగిన పిదపనే పోయెదుగాక లెమ్ము.

4

కుళింద—మంత్రివర్యా! ఆ దేవోత్సవమునకు వెంచేయుటకు నీ కేమైన నభ్యంతరము కలదా యని యడుగవచ్చునా?

కుంభి—నేను స్థిరవార ముదయమునఁ జరజ్జపమనువ్రతము గావించువాడుక. ఊరి వెలుపల నడుచుచునే చేయఁదగిన దగుటం జరజ్జపమనిపించుకొనియె. సాయంకాలమున—

కుళింద—భాగ్యమట్లే నీయిచ్చవొప్పునఁగానిమ్ము.

కుంభి—ఇంక మీరు సెలవుగైకొనవచ్చును. (చంద్రహాసు నాలింగన మొనర్చు.)

కుళింద
చంద్ర } (నమస్కరించి. నిష్క్ర.)

కుంభి—హా! దైవమా! ఇట్టి విపరీత మెందైనవింటిమే? ఆమణిమంత హతకుఁడెన్నఁడో నీల్గినిద్దురవోయెనని నమ్మియుంటినే? తుదకిదియిట్లు పరిణమించెఁగా? ఆయఘోరుఁడను కృతఘ్నునకు వేయిరౌప్యముల నిచ్చితినే. ఇట్లు గావించుటకా? అయ్యయో! ఈ దావాగ్ని నేనెట్లుసహింతును? ఆయఘోరుఁడను చండాలునితోఁ దలదెచ్చి యిమ్మనక యేదోనొకయంగముఁ దెచ్చియిమ్మనియేల కట్టడివెట్టితిని. ఇంత మారణోద్యోగమునకు సమ్మతించియు నాతలఁజూచుటకే నేల రోఁతఁగలిగించుకొంటి? తీరె, నాపని యంతయుఁదీరె, బుద్ధికతలకుఁబారె, దుఃఖాంబుధిమీరె, సర్వాశాంతము సమకూరె.

కవిరాజ విరాజితము.

తలఁగొనిరమ్మని యాజ్ఞయొనర్పఁ దప్పొనరించితి నెంతయుదు
ర్బలమతి నంగముదెమ్మని పల్కితిఁబశ్చిమబుద్ధితనాకొదవెన్
విలయముడాసె విశంకతబాసె వివేకముమాసెను నాగతికిన్
దలఁపఁగ నెంతనినామిడిమేలపుదైవముదూరెద మూఢుఁడనో.

ఇంక నేమిచేయుదు? "సప్తమందైవచింతనం"అనుభంగినాసప్తమభంగియేచెలఁగెఁగా ఆహా! "తానొకటి తలఁప దైవము తానొక్కటితలఁచు" ననుట కిదియే తార్కాణము గదా? ఇంకేమి చేయఁగలను? నాయన్నియభిలాషములును మానెదను. రాజ్యమా! నాతలఁపునుండి వెడలిపొమ్ము. ఐశ్వర్యమా! నీకునాకుఁ గడుదూరము. హా! దైవమా! ఆహా! నే నేల యింత బేలనయ్యెద!

అనుబంధము 10.

ఇప్పటికిని మించిపోయినదేమి? అప్పుడే ప్రతిక్రియ నూహించితినే? ఇంతలో నేల నిరాశ. ఈ రాజ్యమున కీచంద్రహాసుఁడు సార్వభౌముఁడై యాబాలవృద్ధముగాఁ జల్లని దొరయని పొగడొందియున్నాఁడు. ఇందు వీనికిఁ గీడుచింతించితినేని నాకే మోసమగును. స్థలాంతరావాసుఁడనియు, ద్రవ్యైకదర్శియగుట నిష్కరుణ తాదండధరుఁడని నుతిగన్న

వాఁడనియు నమ్మిన యఘోరుఁడే యిట్లొనర్చె. ఇంకెవ్వరి నిట్టి కార్యమునకుఁ బెట్టవలయు "తానొనర్చుట యుత్తమము. కొడుకొనర్చుట మధ్యమము. అన్యుఁడొనర్చుట పాడు" అ లోకోక్తికలదు. కావున నాయభీష్టకార్యము నేనైన, నాకొడుకైనఁ జేయవలయు. నాకొడుకుతోడను జేయింపఁజూచెద. నేనుం జేసిచూచెద. నాకొడుకునకు జాబువ్రాసెద. వాఁడు నాయానతిమీఱజాలనివాఁడు. అట్లుమీఱఁజాల కుండుటకు వానికిని నొకమోసము గావించెద. వాని వాసంతికం గొనుటకు సమ్మతించెదనని యంటినా, వాఁడు తనతల్లి నయి నను జంపఁగలిగినంత యుత్సాహముగలవాఁడగు. కార్యమొకటి కాఁజేయునీ. తర్వాత వాసం—కీశాంతికయే. ఇదియే మేలు. (జాబువ్రాసి) ఓరీ !

[ప్రవేశము: సేవకుఁడు]

నేను నాకుమారున కొక యత్యావశ్యకమగు రాచకార్య విషయమై యీజాబు వ్రాసియున్నాను. ఈ జాబునీ వెవ్వరికిం జూపక నీవిద్యోదయకుఁ బోదువనియైన వచింపక గుఱ్ఱము నెక్కి శీఘ్రగమనమునఁ గుంతలమునకుఁ బోయి మాయదనున కీజాబినిమ్ము. ఈ జాబులో వ్రాసియున్నవాఁడు రేఁపు సాయంతనమున నిచ్చోటువిడిచి రాఁగలఁడనియు, అతనిగుఱించి నేవ్రాసియున్న విచారము సంకోచింప కొనర్పవలయుననియు, నోటిమాటలఁ జెప్పుము. ఇప్పుడే ఈ రాత్రియే నీవు వెడలి పొమ్ము.

సేవక—భాగ్యము. (నిష్క్రమి)

కుంభి—ఇప్పుడా వాలుదేవ సాలగ్రామ మెక్కుడనుండునో చూచెదఁగాక. (నిష్క్రమి)

తృతీయాఙ్కము.

ద్వితీయరంగము-చందనావతిలో వీధి.

[ప్ర॥ చంద్రహాసుఁడు, కుళిందకుఁడు, గుఱ్ఱపుసైన్యము. అందఱు నుత్సవముతో]

చంద్ర—సైనికులారా! ఈ పౌరుల నేల నిర్బంధించెదరు. వారినూరక పోవనిండు. కొంచె మెడగలుగ మాత్రము చూచికొనుఁడు.

(ఒకయమ్ము చంద్రహాసుని చెవికిఁ దగులును.)

చంద్ర—హా! (అని గుఱ్ఱమునుండి వ్రాలును.)

కుళింద—(వచ్చి) కుమారా! కుమారా! ఇదియేమి (దుఃఖించును.)

సైనికులు—పట్టుఁడు. పట్టుఁడు. ఎవఁడో మానవ పాతకుఁడు మా ప్రభువుఁ జంపఁ నమ్ము వేసినాఁడు. ఆవైపున నుండివచ్చినది. అందేయెందో నుండవలయు. చూచిపట్టుఁడు

(అందఱు అలబలము చేయుచుఁ బోయెదరు)

కుళింద—అయ్యో! కుమారా! నాకింత భాగ్యమైనను దైవము చూడఁడాయెనే? అయ్యో! నేనెట్లు భరియింతును?

చంద్ర—(లేచి) జనకా! ఏమియును లేదు. నీవు భీతిల్లకుము. ఎవఁడో గురిచెప్పినాఁడు. శ్రవణమునకు మాత్రముతగిలి యంత నెత్తురువచ్చినది. ఒక్కింతయైనను నపాయము గలుగఁ గదు. దేవదర్శనమునకుఁ బోవుదము. ఏమియులేదు.

అనుబంధము 11.

సైనికులారా! నాకపాయ మొనర్ప నెంచిన వాఁడెవ్వఁడైనను మొఱలిడుఁడనుమన వాని బాధింపకుఁడు. నేను దండ్యుఁడనని యతఁడెంచిన నా శిరసును మనసార యొసంగ నే నే సిద్ధముగానున్నాఁడనే? యీభంగియేలయని వచింపుఁడు.

[ప్ర॥ సైనికులు కుంభీనసుని బట్టుకొని వత్తురు.]

సైని—రాజచంద్రా? ఈ దురాత్ముఁడే నీకుఁగీడొనర్ప నుద్యమించినవాఁడు. మా కాజ్ఞ యిడి పట్టణమధ్యమున నిప్పుడే వీని నింతింతఁ గోయుదము.

చంద్ర—(చూచి) అయ్యయ్యో! దురాత్ములారా! ఈ మహామహుఁడు నాతండ్రినిఁ బోలినవాఁడే? నా యేడుగడయే? నా దైవమే? ఈతని నా మీరిట్లు పరిభవించితిరి? మీచేతులఁ బురువులు పడవే?

తే. గీ. సిగ్గుగలుగదె మీకు దుర్నీతులారా
ప్రాణములయాశ లేదె పాపాత్ములార
ఈ మహాత్ముని బట్టి మీ కెట్లు చేతు
లాడె పలుగాకులార క్రూరాత్ములార.

మంత్రివతంసమా! నాభటులగు నీ దురాత్ములు నీకొనర్చిన యవమతి నాజన్మమునంతవఱకు నన్ను నపకీర్తిభాజనునిఁ గావింపఁజాలియుండును. రక్షింపుము. రక్షింపుము. (అని నమస్కరించును) పురరక్షకులారా! ఈ సైనికపంక్తులను నేఁడే పట్టుఁడు మన్ననమున—

కుంభీ—చంద్రహాసా! తాళుము. వారేమపకారమొనర్చిరి? సర్వజ్ఞపదాయమానుండవై తిరుగాడుచున్న నన్ను వీరేల యిట్లు పట్టుకొనివచ్చిరి? ఇదివచింపుము. అయ్యో! నీయంసమూలమున నిట్టిల రక్తముగారుచున్నది? ఏమీవృత్తాంతము.

చంద్ర—సుధీసచివతిలకమా! దేవాలయమునకుఁ బోవుచున్న నాకీదుర్మార్గులు నా సైన్యము నుండి యొక్కుమ్మడిగిరి. నన్నుఁ జంపఁబూనిరి. నాకే దైవసహాయము లేకపోయిన నిప్పటికిఁ జచ్చియుందును. నా సైనికులు—

కుంభీ—(చంద్రహాసు నాలింగనముచేసికొని) కుమారా! దైవమునకే నీయెడ బగయున్నట్లున్నది. ఎన్ని గండములు తప్పించుకొనఁగలిగి?

అనుబంధము 12.

చల్లని ప్రభువని నిన్నెల్లెడఁ గొండాడుచున్న నీ రాజ్యమునను, ఇట్టి దుష్టసుస్సృష్టి మానవాధముఁడున్నాఁడా? ఇంక నీవెట్లు భరింపఁగలవు? అయ్యో! చంద్రహాసా! (దుఃఖించును).

చంద్ర—మంత్రివతంసమా! దుఃఖింపకుము. దైవానుగ్రహ మొకటి గలిగియుండవలయుఁ గాక, యిట్టియుపాయము లెన్ని కడచనఁజాలవు? కోపమును నిగ్రహింపుము. నీయట్టి వాని నకారణముగా నవమతి యొనర్చిన దురాత్ముల :—

కుంభీ—నాకొఱకై వారి క్షమింపుము. నీవు మొదలఁ బ్రీతిగలవారగుటచే వారు పొరబాటున నిట్లొనర్చిరి కాక వేఱు కాదు.

చంద్ర—దురాత్ములారా! ఈ మంత్రి చంద్రుని కరుణ జేసి బ్రతికితిరి పొండు.

సైన—అయ్యా! క్షమింపుము. నీకొఱకై మేము మరణమున్నఁ దృణముగాఁ జూచెదము. మమ్ముఁ జావువలనఁ దప్పించు పుణ్యము గట్టికొన్న గాంచిన యీ మంత్రిసత్తమునకు మేము వందన మొనర్పవలసిన వారము. అయ్యా! యిట్టి మానవశ్రేష్ఠుని పుణ్యమున నిలువఁగలిగిన ప్రాణములు మాకువలదు. ఇపుడే కైకొనుము. ఉన్నమాట చెప్పుటకు వెనుదీయము. ప్రమాణము చేయుమన్నఁ జేయఁగలము. ఈతఁడు వచ్చు—

కుంభీ—(నవ్వి) అమ్మో! వీరికెట్టి భ్రాంతి. అయిన నిట్టి విశ్వాసయోగ్యులగు సేవకు లున్నందునకు—

చంద్ర—ఇంక నోరుమూయుఁడు. మంత్రీంద్రా! ఎట్లును వచ్చియున్నాఁడవు.—

కుంభీ—దేవాలయమునకే పోవుదము పొమ్ము. (నిష్క్ర).

———0———

తృతీయాఙ్కము-తృతీయరంగము.

———0———

కుంతలోద్యానవనము.

[ప్రవేశము: చంద్రహాసుఁడు (హయారూఢుఁడై).]

చంద్ర—ఆహా! ఈ యుద్యానవెంత మనోహరముగా నున్నది? నాయశ్వము మిక్కిలి యాయాసముగొనియున్నది. ఈ రెండు దినములలో నలువదియోజనములు వచ్చియున్నది. ఇందింత విశ్రమించుకొనియెద. నాకు మంత్రిపుంగవుఁ డేమిసౌఖ్యము గలిగింప నున్నాఁడో యెఱుఁగను.

అనుబంధము 13.

(జాబుతీసి చదువును.) "నేను జంఘాలుఁడను భటునివెంట నీకుఁబంపిన జాబునందు వ్రాసియున్న చంద్రహాసుఁడీ జాబు తెచ్చువాఁడే. కొంచెమైనను యోచింపకనే నీకాజ్ఞాపించియున్న పని యొనర్పుము. ఇతనిగుణములిట్టివియనియు నితనివలన సంపూర్ణము లగుకార్యము లిట్టివనియు వర్ణింప శక్యముకాకుండు. నీవు నాకుఁ గొడుకవైనందుకు నే నాజ్ఞపెట్టిన కార్యమొనర్చుటయే ఫలము. దానివలన నీ యభీష్టమును, నాయభీష్టమును నెఱవేఱఁగలవు" ఏమి యొనర్ప వ్రాసియున్నాఁడో యించుకయుఁ దెలియకున్నది. ఈజాబును మూయకయే నాకిచ్చి నాతో జెప్పఁడాయె. ఇంతకు నాజంఘాలుఁడు వచ్చియున్నాఁడో, లేదో. వాఁడు నాకంటె నొకదినము ముందే చందనావతిని విడిచె. నాయశ్వమెంత వేగము కలదైయైనను నేఁడుదయమునకైన వాఁడు వచ్చియుండఁడా? సావకాశముగా విచారించుకొని పోయెదఁగాక. నాకు నిద్దురవచ్చుచున్నదింత పండుకొందును.

[ప్రవేశము: చంపకమాలిని, వాసంతిక. దాసి.]

అనుబంధము 14.

చంప—వాసంతికా! ఊరడిల్లుము.

వాసం—నన్నూరడిల్లు మనవేల. నాకేమియు గోచరించలేదే.

విషయ—చంపకమాలినీ! వాసంతికా! మన మావైపునకుఁబోయి వనవినోదములఁ దిలకించి వత్తమా!

చంప—ఇంతకంటె నేమిఁజూడవలయు? వనమంతయు దిరిగితిమే, భోజన మయినప్పటి నుండి?

విషయ—నాకింకను జేసినభోజన మరుగనేలేదు. అట్లు పోయివత్తమనుచుందును.

చంపక—మాచేతఁగాదు. నీవుపోయిరమ్ము.

విషయ—ఇంతలసభావ మేటికే? దాసీ! ఆవైపునఁ బోయివత్తము రమ్ము. చంపకమాలినీ! నేనిపుడ మరలివత్తును. (నిష్క్ర—)

చంపక—(కూర్చుండి) వాసంతికా! కూరుచుండుము. ఏల యిట్లు చింతించెదవే? నీ యభీష్టములన్నియు నెఱవేఱఁగలవు లెమ్ము.

వాసం—(కన్నీరునించి) చెలియా! నేహతభాగ్యురాలను. ఊరక తీఱరాని పిచ్చి మోహము వట్టితిని. ఇంత బేలనైతిని.

చంపక—సఖీ! నిక్కముగా నీవు బేలవే.

అనుబంధము 15.

ఇంతయా మదనుని హృదయమానసము గుఱుతింపఁ జాలవు? వాఁడు వ్రాసియున్న జాబునైనను జక్కఁగా చూడవే? ఎంత సకరుణముగా వ్రాసియున్నాఁడు. మీఱరాని జనకాజ్ఞవలనఁ గాక యతఁడు రాకుండునా? గోచరింపని మింటిలోనైన నే యతఁడు వచ్చును.

వాసం—నెచ్చెలీ! నను క్షమింపుము. నే నామదనునిఁ జూడఁజాల. మరింత సంతాపము భరియింపఁజాల. లేని వ్యర్థాశలు నాకేల కలిగించెదవు? క్షమింపుము.

అనుబంధము 16.

చంపక—అనఁగా! ఇదేటిమాట? జనకాజ్ఞ మీఱక మదనుఁడు మన యుత్సవమునకుఁ రాఁడనికదా మనమీ వనభోజన నెపము పెట్టి వాని నిట్టడవికి బిలిపించితిమి? ఇట్టి వానికి నీ సమ్ముఖము గలిగింపకున్న నెట్లుండును? అదిగో! మదనుఁడియ్యెడకే వచ్చుచున్నాఁడు. వలసినదంతయు నడిగి తెలిసికొనుము. నేనా విషయను వెదుకఁ బోయెదను.

వాసం—చెలీ! పోకుము. పోకుము. (చీరపట్టి) నన్నొంటిగా నిలుపకుము. ఈ పది దినములనుండియు సంతాపము తగ్గించుకొనుచు మానుచు వచ్చియున్న నాకుఁ గ్రొత్తగా నేటికిఁ గలిగించెదు? వలదు. వలదు.

చంపక—వాసంతికా! ఇట్టి మౌగ్ధ్యము నీకేలగలిగె? సంతాపము సంతాపమని నీవేల యిల్లు వనటఁజెందెదు? ఎట్టి కార్యమైనను ప్రాణమైన నొసంగి సముకూర్చునా యట్టి సఖి నీకుండ సర్వైహికసౌఖ్యములు నీవలననే కలుగునని ప్రాణపదముగానిన్న నమ్మియున్న మదనుఁడట్టిపతి నీకుండునీకు సంతాపము కలుఁగునా?

అనుబంధము 17.

ఇది యంతయు మీ మోహము పరిపూర్ణ ఫలమునకు వచ్చుటకై కలిగిన యవశ్యాంతరాయమని భావింపుము. ఇందువలననే మీయానందము మఱింత యెక్కువగునని నమ్ముము. నను విడువుము. (విడిపించుకొని నిష్క్ర.)

[ప్రవేశము: మదనుఁడు]

వాసం—(మొగము మావైపునఁ ద్రిప్పి కన్నీరునించును.)

మదన—కామినీ! ఏటికిట్లు కన్నీరు నించెదవు? ఇట్టివంతకు ముఖ్య కారణమయిన యీ పాపాత్ముఁగన్నెత్తి తిలకింపుము. (కన్నీరు తుడుచును.)

వాసం—(చేయివిసరి యేడ్చును.)

మదన—మనోహారిణీ! నేనిక్కముగా క్షంతవ్యుఁడఁగాను. నీకెంతయుఁ జెప్పరాని యపరాధ మొనర్చినవాఁడ. నా మనవిమాత్ర మింతయాలకింపుము. పిదప వలసిన శిక్ష యొసంగుము.

సీ. ఇంతైన నరయక యిలాగు కనలూని
తలఁకంగఁదగునె యోకులుకులాడి
చెన్నారఁగడగంట నన్నింతకనవు
నీకీరసమిఁక తేల యెన్నెలాడి
యకట నామనవి నీవొక యింతవినుటి
నంతచెవికి ప్రేఁగగునె యోచిన్నెలాడి
యపరాధములెయున్నఁ గృపమీఱ
నొకమాటుమన్నింపఁదగదె యోవన్నెలాడి.

గీ. నీవు మనసారనన్ను మన్నింపకున్న
మేనుబరువగు నీయాన మెచ్చులాడి
వినుము నాయన యే నేరమును నెఱుంగ
మోహమును విడనాడకో ముద్దులాడి.

నిన్నెల్లప్పుడు ప్రాణపదముగా భావించువాఁడు. నీవులేకున్న నీలోకమే తనకులేనట్లు త్రికరణశుద్ధిగాఁ దలంచువాఁడు. సర్వాశలు నీపైననే మోపెట్టియున్నవాఁడు. నీవు నిక్కముంపుటర్ధాంగినిగా నిన్నాశ్లేషింపఁగలుగు కాలమును మేఘోదయమును వానకోయిల వోలె నెదురు చూచుచున్నవాఁడు. ఉల్లంఘింపరాని జనకాజ్ఞకై యుదయమునుండి మఱల నుదయమువఱకు నొక్కటేభంగి నాహార నిద్రలెఱుఁగక రోదన మొనర్చుచు విధిని దూఱువాఁడు. నీవనాదరణ మొనర్చినఁ బ్రాణములనైనఁ దృణప్రాయముగా మాన నిశ్చయించి యున్నవాఁడు. అనన్యథాగతిరుఁడై, విఖండిత సమస్తాశాపాశుఁడై, యవిదిత క్రియాంతరుఁడై, అనవలోకిత పదార్థాంతరుఁడై, అననువేద్యదిగంతుఁడై, యననుభూత సౌఖ్య ప్రక్రియుఁడై, అజ్ఞాతశ్రాంతుఁడై, ఆక్రమితచింతుఁడైయున్న మానవమాత్రుఁడు, మనస్సాక్షిగ నున్న సంకటములు వచింప విని మన్నింపఁ గుతూహలము గలదేని యాలకింప వలయునని నీచరణములపైఁబడి విన్నవించువాఁడ. (అని కాళ్ళపైఁ బడును).

అనుబంధము 18

వాసం—ఆర్యా.

మదన—అయ్యో! వాసంతికా! ప్రియాయనుట మానితివి. నాథాయనుట మానితివి. మోహనా యనుటమానితివి. మదనా యనుటమానితివి. ఆర్యాయనసాగితివి. కానిమ్ము ఇది యంతయు నా దురదృష్టముగదా?

అనుబంధము 19.

తరుణీ! నేనెంత యపరాధము గావించినవాఁడనైనను, అంతటి ద్రోహాత్ముఁడఁ గాను సుమా! రాజాంతఃపురము నొద్దకుఁ బోవలదని మాజనకుఁడాజ్ఞ పెట్టియున్నందున నేపడిన సంతాపము విచారించువారే లేకయున్నారు.

తరుణీ! తండ్రియాటల నతనికే కరుణ కలుగనచ్చుననియు నింతలోఁ బిత్రాజ్ఞ యుల్లంఘనము చేసినపాపమేలయనియు నింతతడసితిఁగాక యన్యముకాదు. నేఁడో రేపో యతఁడు రానున్నవాఁడు. వచ్చినవెంటనే యతని చరణములపైఁబడి, యానతిఁగాంచి ధన్యుండఁగా నెంచియున్నాఁడను. కావున నింతలో నన్ను నార్యాయని యఱగంటఁ జూడకుము. చూచితివా, నా ప్రాణములు నిక్కముగా నిలువవు.

వాసం—పోనిమ్ము. ఇంతైన వచింపుము. నీతండ్రికి నాపై నింతపగయేల?

మదన—తరుణీ! పగయేల కలుగును? ఇట్టి యకారణవైర ముండునా? ఏమికారణమో యాకస్మికముగ నూరికిఁ బోవనున్నవాఁ డదేమిదైవాయత్తమో, యన్నటువచింపవే. వేఁడుకొననైన నవకాశము గలుగదయ్యె ఈబుద్ధి యున్నాఁడుండఁగలదు [illegible] వచ్చిన వెంటనే త్రిప్పెదను.

ANDHRA BHASHA

వాసం—నాభాగ్యము నేనేమనఁగలను? నీతండ్రి నాపైఁ జింతమానుమని యానతిచ్చెనని వ్రాసితివిగదా? ఇంకెవ్వరినైనఁ బరిణయ మాడుమనెనా? లేక బ్రహ్మచర్యము నే యుపాసింపుమనెనా?

మదన—తరుణీ! ఆసంకటము నన్నడుగకుము. నానోటినుండి నాదుశ్చరితము నాడింపకుము. రెండు, మూఁడు దినములలో నాయభీష్టము లన్నియు నెఱవేఱఁగలవు కదా యేల త్వరపడియెదవు?

వాసం—సచివోత్తమా! నీవేల యీభ్రాంతివహించెదు? నీతోడనన్నేల నెఱవేఱనికోరికలకాశ పెట్టెదవు? కారణము లెన్నియో నాలోచించి మీతండ్రి నీకాయాజ్ఞనొసంగెఁగాక యూరక కతనికిఁ బిచ్చిపట్టెనా? నన్నింకఁ దల్ంపకుము. మన ఋణమింతయే యని యెంచుము. నీ కేమి నాయట్టియు, నన్ను మించినట్టియుఁ దరుణు లెందఱో దాసులై యుండఁగలరు. నాకుఁగదా ప్రాప్తముచాలదు. ఊరకాశలు పెట్టుకొనకుము నన్ను మఱవకుము. అంత తీవ్రశాసన మొసంగియున్న తండ్రి మరలనన్ను వరించుటకు సమ్మతించునను పెట్టిభ్రాంతి? వదలుము-వదలుము చెలితనము మాత్రము మఱవకుము. నీవును, నీతండ్రి కోరికలిగించెడు నీయిల్లాలును సుఖముగానున్నఁ జూచి సంతోషించుటయే నాకుఁబదివేలు పొమ్ము. నమస్కరింతును.

మదన—నారీరత్నమా! నాజగన్మోహినీ! నన్ను మన్నింపుము. ఇన్ని దినములనుండి నన్ను జూచియు నామనసు నింతారయవైతివేయని వందురుచున్నాఁడఁగాక నీమాటకు నాకేమియు దుఃఖము కలుగదు. నాతండ్రి నన్ను వరింపుమన్న దుశ్చరితము నూగక వెలికేల చెప్పవలయునని మానితి. నీ నీమాటలాడుటవలన విధిలేక చెప్పవలసివచ్చెను. అదియేది యెట్లున్నను జగమంతయు నావలన నిలువవలసివచ్చినను, నన్నింతింతగా ఖండించినను, తండ్రిగాఁ డాపితామహుఁడే నను నిర్బంధించినను, నిన్నుమానిన వనితాంతర ప్రసక్తికి నిచ్చయింతునని నమ్మితివా? నామోహ మంతయులికిపోవునది యని విశ్వసించితివా? కొడుకే తనకుఁ గావలసియున్నవాఁడైన నాతండ్రినిన్ను జెట్టపట్టుటకు సమ్మతింపఁడా? సమ్మతింపకయేపోనిమ్ము. ఇంతవిశాలమయిన యీజగము మనమెక్కడ నింత పొట్టపోసికొనఁ జాలము? రాజ్యమేవలయునా? మంత్రిత్వమేవలయునా? దినదిన ప్రశంకితదేహయాత్రా విచారుఁడనగుబీదనైయున్నను నీదండనుండఁగలనుగాక రాజ్యసామ్రాజ్యమును జరఠాంగుష్ఠమున మోసికొనియున్న యాయపరేందిరనైనను నేనొల్లను.

అనుబంధము 20

వానిశ్చయము నింత యూహింపలేవైతివా? చెప్పఁగూడదనియున్న రహస్యము చెప్పవలసి వచ్చినను బాధకము గలుగదు. మాతండ్రి నాకుఁ బరిణయమొనర్ప నెంచిన సతీమణిపేరు మాత్రము నేనుడివితినా యప్పుడాకార్యము నేఁజేయఁజాలుటయుఁ జాలకుం

కాంతయు నూహింపఁగలవు ఎవరినిఁ బరిణయమాడుమనెనంటివి? మఱియెవ్వరినిఁగాదు. నాతల్లి వరుసయన్న నేమి, తోఁబుట్టువు వరుసయన్న నేమి, యేమన్నను బూజనీయురాలగు చంపకమాలినీ సతినిసుమా ఇంకనైననూహింపుము.

వాసం—నిక్కమా ? (నవ్వి)

మదన—నీయాన నిక్కము దీనికి నేనవ్వవలయునో యేడ్వవలయునో యెఱుఁగను.

వాసం—మాయన్న మణిమంతుని నరయఁబోయిన వృత్తాంతమును జంపకమాలిని మామావు యతనికి నివ్వనెంచియున్న వృత్తాంతమును మీతండ్రి యెఱుఁగఁడా ?

మదన—ఎఱిఁగియుండ వచ్చును. దీర్ఘముగమాటలాడుటకేయవకాశమే లేకపోయెఁగదా?

వాసం—నాథా ! అయిన మీతండ్రివచ్చిన నేమిచేయనెంచితివి ?

మదన—ప్రియా ! "నాథా"యను తియ్యనిమాట నీముద్దునోట మరల వినఁగలిగెఁ గదా! ఇంక నా సర్వాశలు ఫలించె. (ఆలింగన మొనర్చును.)

వాసం—ప్రాణేశా ! నన్ను విడువుము. చంపకమాలిని యిచటే వచ్చుచున్నది. మనమానైపు నరుఁబోయి తనివితీఱ మాటలాడుదము రమ్ము.

(మదనునితో నిష్క్రమి)

పునః ప్ర॥ చంపకమాలిని.

చంపక—విమలయు దాసియు నెందుఁబోయిరో తెలియదయ్యె. ఇందుఁడిన వాసంతికయు మదనుఁడును గానరాలేదు. ఆనైపున నేమైనపోయియున్నా రేమో చూచెద. (ప్రక్కకుఁ బోవుట నభినయించి పండుకొనియున్న చంద్రహాసునిఁజూచి) ఆహా ! ఏమహానుభావుఁ డిందుఁ బండుకొని యుండునది? లక్షణములన్నియుఁజూడ రాకుమారునివలెనున్నాఁడు. రాకుమారుఁడై యున్న నేకాకిమున యస్వాధ్యుఁడై యీయుద్యానవనమునకు రాను గారణమేమి? ఏమిది? ఈ మనోహరునిఁ జూచినప్పుడే నా గుండెలిట్లు టకటకఁ గొట్టుకొనుచున్నవి ? మనసున కేమియు నెఱుఁగరాని శాంతం కముకలుగుచున్నది. ఆహా ! ఇదియా మోహము? చూచినఁ జూడఁగూడ దనిపించుచున్నది. చూడకుండినఁ జూడవలయు ననిపించుచున్నది? చూచిచూడకున్నాను. చూడక చూచుచున్నాను. ఇదియా మోహము? అయ్యో ! వీనిముద్దుమోము, వీనిగొప్ప కన్నులు, వీని వెడదయురము, వీనినిడివిచేతులు, వీని శృంగారమైనను మాయనంగుని కైన నుండెనో లేదో?

అనుబంధము 21

ఇట్టివానికి నర్ధాంగిని యనిపించుకొన్న యిందుపదన సౌఖ్యమే సౌఖ్యము. అకటా ! నాతండ్రినన్నుఁ గానకున్న మణిమంతునికివ్వఁదలంచియున్నాఁడు పెద్దకాలము వినుటఁజేసి చూడనివాఁడైనను నా మణిమంతునిపై మదివోడమియుండె. ఆమణిమంతుఁడు

చిక్కకుండుటంజేసియే కాంబోలు నీధరణీపయిపై నాకుమోహముప్పతిల్లి యున్నది. ఈ మహాపురుషుండెవ్వండో మేలుకొల్పి విచారింతుంగాక (సమీపమునకువచ్చి దిక్కులు చూచి) దూరమున విషయ వచ్చుచున్నట్లున్నది. అదిపోయిన పిదప విచారింతును ఇప్పు డాసరసిదిగి యణగియుందును. (ప్రక్కకుం బోవును)

[పునః ప్ర॥ విషయ.]

విషయ—ఏమిది? సాయంకాలము కావచ్చినను నొక్కరైనం గానరాకున్నారు! దాసి యెప్పుడో నన్నువిడిచితసికె. ఇందువచ్చిచూడ వాసంతికయుం జంపకమాలినియు లేకున్నారు. విడిదియొద్దకుం బోయియుందురు. నాకును నాయాసమయ్యె. పోయెద. (ప్రక్కకుంబోయి పండుకొనియున్న చంద్రహాసునింజూచి) ఆహా! ఎవ్వండీపురుషోత్త ముండు! రోహిణీప్రణయశాంతి నిరీక్షించుచు ధరాతలమునకు దిగి పండియున్న యకలం కుండగు హిమభానుండో! పిన్నాటకై డాగియున్న రతీసతిని వెదకి కానక యాయా సమున మేనుమఱచి సుఖశయనముగాంచిన సాంగభూషణుండగు ననంగుండో! వసేం దిరాభోగతుష్టుండై శయనించియున్న జాతిసంయుతుండగు మాధవుండో! గంభొప్పన సాకల్పిత సంకేత ప్రాగాగతుండై పగటిపై నిసుగుజనింపఁ బడియున్న నిమేషశాలి యగు నైలబిల కుమారుండో! తెలియరాకున్నాఁడు. ఈపురుషోత్తముహృదయ సీమవసించు భాగ్యముఁగన్న చెలువదికదాలక్ష్మీవిలాసము! ఈ చతురాననుముఖసీమ ముద్దాడు ధన్యతగన్న రమణీమణిది గదా వాణీవిశేషము? ఈమహీశునర్ధాంగి యనిపిం చుకొన్న వెలఁదిదిగదా సర్వమంగళాత్వము? ఆహా! ఇంతటి తేజోవైభవముఁ, బుడమి నున్న యేపురుషునందును జూడనైతిఁగదా!

అనుబంధము 22

ఎట్లయిననుజేసి యీమోహనాంగు చరణతలంబునఁ బడియెద. అయ్యోగో! మాజనకుండు నన్నెవ్వరికో ముదివరున కివ్వనెంచియున్నాఁడే. అదియంతయు నిష్ప్రయో జనముగా నొనరించెద. ఈ పురుషవరుని మేలుకొలిపి దాసిగానన్నేలుమని విన్నవించి కృతార్థనయ్యెద. పురుషవర్యా! పురుషవర్యా! ఆహా! పథిశ్రాంతుండై యధిక నిద్రా యుక్తుడై యున్నావాఁడు. శరీరముపైఁజేయిపెట్టిననైన మేలుకొనునేమో (శరీరము ముట్టి) ఆహా! యింతైనను లేవఁడు. ఈ శరీరస్పర్శనమే నాకనంత సుఖమొసంగఁ జాలి యుండు. సమ్మతివడయ కీతనియొడలు నేస్పృశించుభంగి సమ్మతిపై నీమహాత్ముని చర ణములొత్తుభాగ్యము నాకుఁగలుగునా? ఈతని మేలుకొల్ప విధానమైన నెయ్యది? ఇతని దండనున్న నా నోములన్నియు ఫలించిన మహానందముగలిగెడు. ఊరకతనివివీఁఱ నితని ముద్దాడు కుతూహలము నన్నెంతయుఁ దీవరించెడు చేయుదునా? అక్కటా! ఎంతయలౌకికము? ఎవ్వఁడో? ఎట్టివాఁడో? ఏదేశమో యమ టరయక యిట్లొనర్ప వచ్చునా? ఎట్లయిన వేఱుభంగి మేలుకొలిపెద. శరీరముపైమెల్లఁగఁగొట్టును.

చంపక—(ప్రక్కన స్వగతము) అకటా! ఇదినాకొక్కటి యనర్థమచ్చె . . . ఇక్కడనుండి వెడలిపోవు మార్గమే లేదు. విషయయున్న యెడనుండియే పోవలెను. . . . చుంటిననియది యేమనుకొనునో? ఇప్పటికే మిక్కిలి దూరము పోవని . . . యత్నము లేదు. విధిలేక పొంచుటే వినవలసి వచ్చెను.

చంద్ర—(లేచి విషయనుజూచి) అలివేణీ! నీవు సాక్షాత్కరించిన యూరవనలక్ష్మిగ నె . . . నున్నావు. నీ వెవ్వర వింతవచింపుమా.

విషయ—ధరణీశకుమారా! ఎన్నడును నీవిందు వచ్చినవాడవు కావని తోచుచున్నది.

ఉ॥ పంచపాది॥

ధీరతగాగణింపక సునీగుణభూషణ నీచరిత్రమిం
తారయవచ్చునేని వెలయంగరుణించెద వేని . . .
యూరవసి . . . నివ్వగనచోచి . . .
పేరది యేమి రాకొమరు పెంపు . . . చియున . . .
గారణమేమి విస్తరముగా వినుపించి యనుగ్రహింపవే॥

అనుబంధము 23

నీ వెవ్వర నేయూరు? ఏకతమున యు . . . చుచున్న . . .

చంద్ర—నేనుచందనావతీపురి రాజయుడగు కళిందమునికుమారుడను. . . . నన్నందురు. ఈ యూరనే నాకించుక కార్యమున్నందున వచ్చియున్నాడ . . . నీ వెవరు?

విషయ—రాజకుమారా! నేనీకుంతలేశు . . . కానిక . . . నను. . . . పేరిదానను. ఈ రాజును రాచకన్నియలును . . . వచ్చి . . . వచ్చియున్న దానను.

శా. సీతారామసరస్వతీవటపలాశిచ్ఛా . . . మొ
యాతాయాతజనంబులంగనక . . .
ప్రీతుండౌనిను . . . వాడవనకే . . . నా
స్వాతంత్ర్యంబుక్షమింపుమొందెలుగి . . . యొసంగించెదిదా.

నీవు మిక్కిలి నిద్దురపోవుచుండగాజూచి . . . నీయందు . . . చరయ నుద్యోగించిన నా స్వాతంత్ర్యము . . . మన్నింపుము.

చంద్ర—(స్వ) ఆహా! దీని రూపముఁబోలె దీనిపల్కులును ముద్దుగాఱుచున్నవి. ఇది నా మనసును హరింపఁజేయుచున్నది, (ప్రకాశము) విషయాదేవీ! నీవు నన్ను మేలుకొలిపి కడుపుణ్యము గట్టుకొంటివి. చందనావతినుండి యహోరాత్రములనక తురంగముపై వచ్చిన యాయాసమున శ్రాంతుఁడనై యుండుటచే నీపుదయమువఱకును నిట్లె నిదురించుచుంటిఁ గాఁబోలు. కార్యభారము మిక్కిలిగానున్నది. నేనిఁకఁ బోయివచ్చెద.

(లేచును.)

విషయ—పురుషపుంగవా! పోయెదుగాని కూరుచుండుము. ఇంకను సాయంకాలము కాలేదు. మఱచితి నీవు చందనావతినుండి వచ్చితినంటివికదా? ఇప్పుడు మాయయ్య యందుండవలయు. అతనికి—

చంద్ర—మీయయ్య యెవరు?

విషయ—కుంభీనసుఁడను పేరఁ బరఁగు మంత్రిసత్తముఁడు.

చంద్ర—ఆసచివవతంసుఁడు మీజనకుఁడా? మిక్కిలి మేలయ్యె. అతఁడు పంపఁగనే నేనిపుడీ కుంతలమునకు వచ్చితి తరుణీమణీ! నీకుఁదోఁబుట్టు వెవరైననున్నారా?

విషయ—మదనుఁడను మాయన్న గలఁడు.

చంద్ర—ఆ మదనునొద్దకే ననుమీయయ్య పంపియున్నాఁడు.

విషయ—ఏమి కార్యము?

చంద్ర—ఆ కార్యమేమో నాకుఁ దెలియదు.

విషయ—అది రాచకార్యమగుట గోప్యముచేయఁ జూచెదవు కాఁబోలు.

చంద్ర—అకటా! నిక్కముగా నాకే యాకార్యము తెలియదు. ఆమంత్రిసత్తముఁడు నాపూర్వచరిత్రమంతయు విని నాయెడఁ బరమప్రీతి గలిగి "చంద్రహాసా! నీవీక్షణమున కుంతలమునకు నాకొడుకు మదనునొద్దకుఁ బొ"మ్మనియె. అతఁడు నాకు దివ్యసుఖము గలిగింపఁగలవాఁడని మాత్రము నుడివె. ఒకజాబు వ్రాసి యొకజంఘాలుఁడను భటునిచే నాకంటె ముందుఁబంపె. నాచేనీ జాబిచ్చె. ఆజంఘాలుఁడింకను మీయొద్దకు రాలేదా?

(అని జాబిచ్చును)

విషయ—(జాబుచేకొని), అంటింపనైన లేదే?

చంద్ర—అట్లనే యిచ్చియున్నాఁడు.

విషయ—(జాబు చదువుకొని) (స్వ) ఈజాబు కడువిచిత్రముగానున్నది. జంఘాలుఁడింకను వచ్చినట్టులేదు. కానిమ్ము. చూతము (ప్ర) రాజకుమారా! మాయింటికి విందవై వచ్చినందున మన కపరిచయదోషముగలుగదు. నేను నిన్నొకటి యడిగినఁ గోపము రాదుకదా? నీకు వివాహమైయున్నదా?

చంద్ర—తరుణీమణీ! నీయడిగిన యర్థము విశదమయ్యె. నే వివాహితుఁడను గాను. నాభాగ్యదేవతఁబోలె విలసిల్లు నీయట్టి మోహనాంగి తనకుఁ బుత్రిగానుండుట తెలిసిన పిదప నీజనకుఁ డాడిన "దివ్యసుఖము" నర్థమిప్పుడు గ్రహించితి.

అనుబంధము 24

విషయ—అయిన నేఁగడుధన్యను. ఏమి దైవాయత్తమైనిన్నుఁ జూచినక్షణమే నామనసు నాది కాదయ్యె. నేను నీస్వత్వుని యనుకొంటిని. చెప్పరాని మోహాశంకాక్షేపణములు ముప్పిరిగొనియె. నీవు నీకడగంటిచూపున నను వీక్షించు భాగ్యము నాకుఁ గలుగునా యని వేఁకరిత్తి. నీవీమాటలిప్పుడాడుటచే నాదైనను నెఱవేఱియుండఁగొండాడెద.

మనకవకాశము మిక్కిలిగఁ జాలదు. అందందు విహరింపఁబోయియున్న నాయాళీజనము నన్ను వెదకుచుందురు. మాయన్న మదనుఁడీవనమునందే యున్నాఁడు. జంఘాలుఁడు తెచ్చియున్న జాబింకను వచ్చియున్నదో లేదో యరసి నీవృత్తాంతమును వివరించి యిదెచనుదెంచెద. నాకు సెలవా?

చంద్ర—తరుణీమణీ! నీవు నాచెంతనున్న నీలోకమునే మఱచియుంటిని.

అనుబంధము 25

జంఘాలుఁడు వచ్చియున్నను రాకున్నను మానె. మదనుఁడు ననుఁగమ్మనినను రావలదన్నను మానె ఎట్లును నే నీవాఁడసుమా! నీవు ననుఁ బాసి పోయెదవన్న నీవియోగము క్షణమాత్రమే యుండఁగలదని యెంత తెలిసియున్నను నాకు మదికి సంతాపముద్భవిల్లెను. అయినను బోయిరమ్ము.

విషయ—అయిన నేఁబోయివత్తునా?

చంద్ర—పొమ్ము, పోయిరమ్ము.

విషయ—అట్లయిన ననుంబొమ్మంటివా? అసహ్యపడితివా?

చంద్ర—ఆ! ఏల యిట్లు పలుమాఱడిగెదవు? ఆహా! తెలిసెను. కామినీ నన్ను క్షమింపుము. నేనగరవాస మెప్పుడును నోసరింపనివాఁడనగుటచే నాకెంత మోహము కలిగినను మాటలమించి వేఱొక కార్యమొనర్చుటకు సంకోచించితిని, నీవై యిప్పుడనుగ్రహించిన మాటలాడితివి. ఇంకఁ బోయిరమ్ము, పోయిరమ్ము. శీఘ్రము మఱలరమ్ము.

కం. కోరికలెల్లను నేఁడే
తీరెనుగా నాదుభాగ్య దేవతవగు నీ
వీరీతిఁ గటాక్షింపను
దారగుణాపోయి మరలఁ దయయకరమ్మా.

అనుబంధము 26.

(అని యాశ్లేషించి ముద్దాడును).

విషయ—(చంద్రహాసుని ముద్దాడును).

చంప—(స్వ) హా!

ANDHRA BHASHA N... 1923. ...ABAD-DN.

విజయ—రాజశేఖరా! నేఁబోయివత్తును నిన్నియ్యెడ విడిచిపోవుటకు నాకుఁ గాళ్లు రావు. అయినను, బోయివత్తును ఈ సరసియున్న యుదకము కడుమధురము. నే వచ్చువఱకు నీసరస్సునఁ గాలకరణీయము లొనర్చి జలపానము చేసియుండుము.

(ఆశ్లేషించి నిష్క్ర-).

చంప—(స్వ) అయ్యో! గ్రహచారమా! ఇంకేమిగతి. (పండుకొని నిద్రనభినయించును).

చంద్ర—(సరసిలోనికిదిగి పండుకొనియున్న చంపకమాలినిజూచి భ్రమము, నభినయించి) ఆహా! ఈతరుణి యెవరు? ధరణికి నవతరించిన సాక్షాద్రతీసతివలె నున్నదికదా?

అనుబంధము 27.

ఇది యింతసమీపమున నున్నది. మామాటలన్నియు వినిరయుఁగాఁబోలు. అయిన నిద్రించియున్నది. భయమేమియులేదు. అయినను మేలుకొల్పి యింత విచారింతును. ఇదియు నామనసునుహరింపఁజాలియున్నది. ఎవ్వరో విచారించెద. అబలా!

చంపక—(నీలిగి మూలిగి కన్నులుతెఱచి భయము నభినయించి నిలిచి) ఆహా! నాకన్నులకేమయిన భ్రమగలిగెనా? మానవపుంగవా! నీ వెవరవు!

చంద్ర—మానినీమణీ! నేను స్థలాంతరమునుండి వచ్చియున్నవాఁడ. నేనెవ్వఁడైనదియు విన్నవింపువాఁడఁ గాని జగన్మోహనమగు నిట్టిరూపము ధరించియు నీ సరసిగట్టున నీచెట్టునీడ నిట్లు నిదురించు తలంపుగొన్న నీవెవరవో యింతవచింపుము.

చంపక—ఆహా! ఈ వృత్తాంతము నడుగుటకా నీవు నన్నిట్లు నిద్రాభంగము గావించినది? ఔరా! నీవెంత సాహసముగలవాఁడవు? స్థలాంతరస్థుఁడవై యూరుపేరెఱుఁగని వనితలు నిద్రించియుండ నబలాయని పిలిచి నిద్రచెఱచుటకు నీకేమక్కఱ?

అనుబంధము 28.

మీసీమనున్న పురుషులెల్ల వెలఁదులనిట్లే యొనర్చువారా? ఆయూరైననెయ్యది యింత వచింపుము. తెలియవలయు. కాదేని యూరక నీదారిఁబొమ్ము.

చంద్ర—వనితామణీ! నేనెంతయుఁ గావరమున నొనర్చిన నీమధుర నిద్రాభంగ సాహస కృత్యమునకు నన్నుక్షమింపుము. నాయూర వచించెదను. నీమనసునకు నొప్పి కలిగింతునని నేనెంచనైతి.

తే. గీ. రమణిమన్నింపు నాకావరంపుకరణి
కుసుమకోమలమగు మేను గులకరాళ్ళ
నెంత నొచ్చెనోయనుకొంటి నింతెకాని
యకటనీచంద మెఱుఁగ లేనైతినబల.

మన్నింపుము. మన్నింపుము.

చంపక—నామనస్సునకు నొప్పికలిగించినది యింతమాత్రమా? ఇంతాగదమా? (ఏడ్చును)

చంద్ర—అయ్యయ్యో! తరుణీజనవతంసమా! గాఢనిద్ర నీవిందుండుటనట్లే సరసిలో నెక్కడ పడియెదవో యనుభయమున—

చంపక—భయముననట్లే సరసినిఁ బడవైచితివి కాఁబోలు. అయింతకార్య మొనర్చియున్న నీకుఁ గడుపుణ్యము కలిగియుండుఁగా? (దుఃఖించును).

చంద్ర—అక్కటా! నేనెంత తప్పుచేసితిని? కామినీ! నాయపరాధములన్నియు మన్నింపుము. నిన్నెంతయు నలయించినవాఁడ. అరయక నీమనసున కింతాయాసము కలిగించినవాఁడ. కామినీ! నేఁజేసిన యపరాధములలోనిది యొకటియని గ్రహించినను ననుగ్రహింపుము. అపరిచయురాలగు నిన్నడిగెడు నాస్వాతంత్ర్యమును మన్నింపుము. నీపరితాపము చూడఁగా నాకువింతగాఁ దోఁచుచున్నది. నిద్రాభంగ మాత్రమునకె యింత దుఃఖించువారి నెందైనఁ గంటిమే? కావున నీసంతాప కారణమేమో నాకు వచింపఁ దగినదేని వచింపఁ బ్రార్థించెద.

చంపక—రాకుమారా! నీవేమియూర్చెదవా—తీర్చెదవా—నాసంతాపము? నన్నేల యడిగెదవు?

చంద్ర—అయ్యో! తరుణీ అట్లేల సంశయించెదవు? ఆర్పను దీర్పను నాకుమాత్రము శక్యముండెనా నాయాన వలయునంత శ్రమించెదను. అయ్యయ్యో! నీయట్టి కోమలాంగికి సంతాపము కలిగింపఁ గలిగినపదార్థమైన నెయ్యది? శోకింపకుము. చూడుము నీకన్నులనుగండుమీలు బాష్పహ్రదమున మునిఁగి తేలుచున్నవి గదా? ఏలనీకిట్టి యలంతలు?

చంప—రాజచంద్రమా? ఏ రాకన్నియను. ఈ కోని మంత్రికూఁతురగు విమలయనునొక్క నెయ్యంపుసఖిని. దానిదాసియని నన్నన్నను గాఁబోలుదు. ఆవిమలయ సరసిలోఁ దా మునిఁగి యీసరసిని ననుముంచెను. విధిలేక నాకుఁ జూడఁగలసి వచ్చెను. మేలుకొని యున్నదాననై నిద్రించితి ఆసంకేతముకలవో లేక జూపట్టె. కల్లయన్నను ననుకొనుము సంకేత భంగమైనట్లు కనిపించెఁగాని సంకేతభంగము కాలేదు. భంగము కాలేదనిగాదె జనునా? భంగమేయయినది. ఆశించితి— ఆశలఁజూచితి. ఆసంతాపముననే దుఃఖించితి— ఆదుఃఖముననే సంతసించితి.

అనుబంధము 29

చంద్ర—మానవతీమణీ! నీమాటలు నాకెంచుకైన నర్థముకావయ్యె.

చంప—నాకే యర్థముకాలేదు మఱొకసారి వచింతు లెమ్ము.

(ప్రక్షి—ప్త సం [illegible])

చంద్ర—ఇదియేమాశ్చర్యము? ఈయబల యిట్లుమాటలాడెను? ఇట్లులేచిపోయెను? ఆహా! తెలిసెను. దీనికించుక యున్మాదమున్నట్లుతోఁచుచున్నది. దీనిపేరైన నడుగనైతి. మావిషయవచ్చిన వృత్తాంతము లడిగెదను. ఇప్పుడీసరసిని డిగ్గి యుచితకర్మల నిర్వర్తించెదను. (నిష్క్ర-౧.)

[పునః ప్ర॥ విషయ. జాబుతో. ప్రక్కన]

విషయ—ఆహా! ఇది యేమనర్థముగానున్నది? మాజనకుఁ డింతటి క్రూరకర్ముఁడగునే? నిరపరాధియైయున్న యీరాకుమారునిందుఁ బంపుట చంపుటకొఱకా? అక్కటా! ఎంతఘాతుక కృత్యము. ఈ జాబుమాత్రము మాయన్నచేతఁ బడియుండెనా ధూవా సంతికకై యీకార్యము నొనర్చుచునే యుండెఁగాఁబోలు. నామనోహరుఁడగు చంద్రహాసున కాయుశ్శేషమున్నందుననే యీజాబు నాచేతఁజిక్కె. కానున్న నెంత యనర్థము జరుగనుండెనో?

అనుబంధము 30

మాయన్నకిచ్చెదనని చెప్పి యా జంఘాలుని యొద్దనుండి బలవంతముగా నీజాబుఁ దెప్పించుకొంటిని. తెప్పించుకొని, యెంత మోస కృత్యమైనను మానెనని మెల్లఁగ విచ్చి చూచితి. ఈపిడుగుపాటుంగాంచితి. ఇప్పుడేమిచేయుదు? నామనోరమణున కీజాబు చూపించి హెచ్చరిక నొసంగి యూరక చందనావతికిఁ బంపుదునా? అట్లయిన నేమిఫలము ఇట్టిదురాత్ముని పుత్రియని నన్నితఁడు పరిణయమాడుటకు నిచ్చయించునా? లేకమాయన్న కూరకయీజాబిచ్చి యాకార్యమొనర్ప వలదని చరణములపైఁబడి విన్నవింతునా? అదియు నిష్ఫలము. మాయన్న జనకాజ్ఞమీఱువాఁడుకాఁడు. నాప్రార్థనపై నిప్పటికి మాత్రమూర కున్నను నాప్రాణవిభునకు వేఱుభంగినయిన కీడుజనింపఁ గలదు. ఒండేని నీజాబు నూరక యుల్లేచించి వైతునా? దానివలన నేమికార్యము సాధించినట్లు? జాబెక్కడపోయెనని విచారించిన నామోసమేర్పడుఁగదా? దైవమా! ఏమిచేయుదును? ఆహా! నాకొకటితోఁచు చున్నది. అట్లొనర్చిన నెట్లుండును? దానికీజా బొప్పద మిచ్చునేమో చూచెద.

(జాబు చదువును.)

"తనయా!

కేఁపు నీయెడకు రానున్న చంద్రహాసుం డనువాఁడు మనకు మహామిత్రుఁడు.

"మహామిత్రుఁడు" అమిత్రుఁడన్నను ననవచ్చును. మిత్రుఁడన్నను సరియగును దీనివలన దోషములేదు. ముందుఁజూచెద.

"మహామిత్రుఁడునాయుద్యమము లన్నియు వానివలనన విఫల ములు కాఁగలవు.

"వానివలననవిఫలములు కాఁగలవు" దీనినిట్లు చదువవచ్చుఁగదా? వానివలన, నవి ఫలములు కాఁగలవు మంచిమాటాయె ముందుఁజూచెద.

"ఫలములు కాఁగలవు. వీఁడు మనువాఁడైన నాసర్వోపాయము లసార్థకములగు"

ఇదికొంచెముకష్టము. "వీఁడు మనువాఁడైన" ఇట్లయిన సరిపోవును. "న" అను అక్షరమునఁ గొమ్ముతీసెదను. అప్పుడు "వీఁడు మనువాఁడైన" యనియగు. ఆపిమ్మట "సర్వోపాయముల" యనుచోఁ గడనుంచెదను. సాగను. వీఁడుమనువాఁడైన నాసర్వోపాయములు సార్థకములగు తరువాతఁ జూచెదను.

"సార్థకములగు. వీని ప్రభావములనంతములు. శక్తియు పరిమితము. ఇంతన్న వారిచే గుణభూషణముఁ డనపించుకొనినాఁడు. ఇట్టివానికేమి చేసినది దీటునని యోచించి యోచించి, యేదేమియు నొనరింపను శక్యముగు కాకుండుటచేఁ దుదకు నీయొద్దకుఁ బంపియున్నాఁడను.

ఇదియంతయు నిరుపాధికముగానే యున్నది. ఇంకను ననుకూలముగానున్నది, ముందు.

"ఉన్నాఁడను. వీఁడు వచ్చినవెంటనే యొంటనక యిదియేమని విచారింపక నిర్భీతిమై నిశ్చలమానసమున భూరిభోజన యుక్తముగా విషమునొసఁగి ప్రాణపీడన కార్యము నిర్వహించి కడగాపించి నాకానందము ఘటిల్లఁజేయుము.

దీనికేమిచేయవలయు? (యోచించి) భళీ! భళీ! ఇదియింత యొప్పునే? "విషము నొసఁగి" యనుదాని "విషయనొసఁగి" యనిచేయుట కెంత కావలయు? "ప్రాణపీడనకార్యమును" పాణిపీడన కార్యమనిచేయుట యొక పెచ్చా! ఔరా! ఇదియెంత యనుకూలము గానున్నది? "భూరిభోజనయుక్తముగా విషయానొసఁగి పాణిపీడన కార్యము నిర్వహించి కడగాపించి నాకానందము ఘటిల్లఁజేయుము" అనియగు. ముందు

"నేదండ లేనని యించుకైన యోచింపక యీపని యొనర్పుము ఇదియే నీపుత్రతకు ఫలము. నాపూర్ణానుగ్రహమునకుఁ బాత్రుఁడ వయ్యెదవు. ఆయనుగ్రహమునకు సూచకముగా నీవానంతికను నీవు పెండ్లియాడ నిప్పుడే సెలవిచ్చుచున్నాను. నేనొక నాలుగైదుదిన

ములలో నిక్కడ మిగిలిన కార్యములఁ దీర్చి యయోధ్యకు వచ్చెదఁ. వచ్చిన వెంటనే నీపరిణయము యథావిధి నొనరించెద. ఈ చంద్రహాసో ద్వాసనము మాత్రము తడవు సేయక యొనరింపుము.

“ఉద్వాస”మన్న మారణమగుఁగదా! దీని నుద్వాహమని చేయుటకుఁ గష్టము కాదు. భళిభళి! ఇది యిట్లనుకూలమగునే? మా తండ్రి యేమి తలంచియున్నను దైవమే నా నేనెంచినట్లే యగుటకుఁ దలంచియున్నాఁడు. ఇంచుకైన గుట్టు తెలియని భంగి నీ కార్యము మొట్టమొదట నొనర్చి యీ జాబును మామయ్యకిచ్చెదను.

అప్పుడు మామయ్య దుష్కార్యము నా నాథునితోఁ జెప్పవలసిన పనియు లేదు నాకాశాభంగము గలుగు కార్యమును లేదు. నా నాథునికింక ముందపాయమును గలుగదు.

అనుబంధము ౩।

సీ. బళిబళి యీ కమ్మ వెలలేనిదయ్యెఁగా
యెన్ని కార్యములఁ జేయించెనిదియు
మోహమహాజలరాశి మునిఁగి కానని నాదు
కోరికలెల్ల నిండారుటొకటి
యే పాపమెఱుఁగక యిటు వచ్చియున్న నా
ప్రాణేశు నిపుడు కాపాడుటొకటి
యసువులఁ బెఱుఁగ విసంబొసఁగుచుండెనో యేమొ
మామయ్య పాపంబు వాయుటొకటి
తే. గీ. సమయదోషంబునకుఁ జిక్కి చంప నెంచి
యున్న జనకుని కుపకారమొనయుటొకటి
యిన్ని మది నెంచి యిటు చేసియున్న దాన
నోపి పరమేశ పాపవే పాపసమితి.

పరమేశా! నేనొనర్చినది పాపకృత్యమే యయినను నెంతో పుణ్యమున కుపకారముల కాస్పదమగునని సాహసించితి. అనవరతము నినుమది నమ్మియే పాపము నెన్నఁడు నెఱుఁగనిదాన. మాధవా! ననురక్షింపుము. మాధవా! యన్న జన్మస్థితిగలిగ రాజ్యము నా కివ్వ నెంచియున్న మాధవా! నీకుమాత్ర మాశాభంగము కాఁగలదు. ధనాశగల వెలఁదు లెందఱు నీకుఁ జిక్కిరు? ఇప్పటికి నూఁడిల్లుము. నేఁ జేదప్పితిని గాని యింకెందఱో తరుణులు నీవలఁబడఁగలరు లెమ్ము. (జాబు దిద్ది లేచిపోవుచుండ)

[పునః ప్ర॥ చంపకమాలిని]

చంపక—వినయా? ఇదియేమే? చూచియుఁ జూడనట్లు సంభ్రమమునఁ బోవుచున్నావు?

వినయ—చంపకమాలినీ! నీకొఱకై వెదకుచుంటి నిప్పుడు నన్ను విడువుము. మగుడవచ్చి మాటలాడెదను.

చంపక—ఇదేమి యొయ్యారమే? ఎక్కడకుఁ బోవుచున్నావు! మాటలైన నాడవు?

వినయ—మాయన్న యొద్దనొక తీఱరానిపని యున్నదే క్షమింపుము. నీకు నమస్కరింతును నన్ను విడువుము.

చంపక—విడువక కట్టివైతునా? పోయెదు కాని కూర్చుండుము. చందనాంగలనుండి మీ యయ్యయొద్దనుండి జంఘాలుఁడనువాఁడు వచ్చియున్నాఁడే. వినలేదా?

వినయ—వింటిని. నీకు వాని పేరెట్లు తెలిసెను!

చంపక—అదియేమబ్బురము? మీయయ్యకు క్షేమమా?

వినయ—సఖీ! నేనిప్పుడే వచ్చి యంతయు వివరింతును ఇప్పటికిమాత్రము నన్ను విడువుము. నీకు నమస్కరింతును.

చంపక—నీకే నేనమస్కరింతును. కూర్చుండుము నేనొక వృత్తాంతము చెప్పుటకు వచ్చియున్నాను. నిన్ను విడువను ఎట్లుపోఁగలవు?

వినయ—ఇదేమి సవతిమచ్చరమే నీకు?

చంపక—సవతి మచ్చరమునకు దూరమేల? నీయొడినుండు కాఁగితమేమి?

వినయ—చెలియా! మనము ప్రాణసఖులము నీవు నన్నింకఁ బోనివ్వకున్న మనసఖిత్వమునకే సంశయమని యెంచుము. విడువుము.

చంపక—(విడువక) ఎంత నేర్పరివే? అదియంతయు నుండనీ! నీముఖమేల యిట్లు వికాసభావముఁ జెందియున్నది? నాకంటెఁ బ్రాణసఖి నీకుఁగలదా? నీసంతోషమున నింత భాగము నాకివ్వరాదా? ఈ యానందమునకుఁ గారణమేమింత వచింపుము.

వినయ—అవును బ్రహ్మానందము ఇంకనైన విడువుము.

చంపక—ఏమి మగఁడు దొరకినంత సంతోషమునను న్నావు కదవే?

వినయ—నాకు మగఁడు దొరకినంత సంతోషమైన నీకు మగఁడుపోయినంత దుఃఖమా?

చంపక—(స్వ) ఔరా! ఇదెట్టి మర్మభేదనవాక్యము? నా చందమునిక్కమైనఁ దెలిసెనదా? (ప్ర) సోదరీ! నీవీమాటాడిన నాకుఁ గోపముకలుగునని యెంచి పొరబడితివి. నీకు మగఁడు కల్గిన నాకుగలుగఁడా నాకుఁ బోయిన నీకుఁ బోవఁడా? ఇంతగోప్యము చేసెదవే? నీమానసము చంద్రహాసమున ఖండించినట్లి ట్లిల ఖండితోక్తు లాడెదవు.

వినయ—(స్వ) ఇదేమి యిట్లనుచున్నది? (ప్ర) కావుననే నీవును నాయెడ చంద్రహాసము బూనితివి కాఁబోలు ఇంకఁజాలును.

చంపక—(స్వ) నాకుఁ దెలియకున్నది. ఎంతవఱకుఁబోవునోచూచెద. (ప్ర) విషయా! నేఁడేటికే యిట్లయితివి? మాటలు నిష్ఠురములు. మోమున నాచంద్రహాసానందశర వికసనభావము. ఈ చందమేమో తెలియకున్నది. ఇంతైనఁజెప్పుము. అది మీయయ్య వ్రాసినజాబా? నీకుఁదగినమగనిఁ బంపుదునని యేమైన వ్రాసియున్నాఁడా?

విషయ—ఊఁ! నాకును నీకునుఁదగిన వానినే పంపుదునని వ్రాసియున్నాఁడు.

(విడిపించుకొని మఱియొకప్రక్కకు నిష్క్రమి.)

చంపక—ఈ విషయచందము నాకించుకైనఁ దెలియకున్నది. ఇదియాడినమాటలు మర్మగర్భములు ఆకస్మికమనుటకు నొకటికాదు రెండుకాదు. కావుననే చంద్రహాసుఁ బ్రేముడించి చూచినచందము గుఱుతెఱిఁగియే యిటు మాటలాడినది. ఎట్లెఱిఁగెను? మొదట వానియొద్ద నేనుండినది చూచెనందునా సరసిలోనున్న నావైపున నైనఁ జూడదయ్యె. అట్లు నేసరసినుండుటఁ దెలిసియున్నఁ జంద్రహాసుతో నంత నిర్భీతిగా మాటలాడునా? అది యక్కడనుండి వెడలి పోయినపిదప మరల నాస్థలమునకు రాలేదు. నాకేమో యగమ్యగోచరముగానున్నది. చందనావతినుండి జంఘాలుఁ డిప్పుడే వచ్చుటయు జాబుఁ దెచ్చుటయు నది యీవిషయచేఁ జిక్కుటయు నాకుఁ దెలిసి విచారింపఁబూనిన నదియించుకైన నాస్పదమీదయ్యె. ఇంతమచ్చగమా? ఆ చంద్రహాసుఁడు నాకెట్లులభించువాఁడు? హా! దైవమా! నేనింకెట్లుభరించుదాన అదిగో వాసంతిక యియ్యెడకే వచ్చుచున్నది. మదనుఁడు తోడులేక విచారగ్రస్తురాలైన చందమున నొంటిగా నిట్లువచ్చుచున్నది. నేదీనితో నిప్పుడు మాటలాడఁజాల.

(నిష్క్రమి.)

(పునః ప్ర॥ వాసంతిక.)

వాసం—అక్కటా! సాయంకాలమయ్యె. ఇంకనూరికిఁ బోవలయు. ఇంకమామదను నెన్నఁడు చూడఁగలుగునో?

అనుబంధము ౬2.

ఇంతమోహము గలవాఁడయ్యు నంతఃపురము నికటమునకు రానసుచున్నాఁడు. ఇతనితండ్రి యింతటి యాజ్ఞయిడునే? ఆ తండ్రి యెప్పుడు వచ్చునో వచ్చినామనో హరుని మనవికేమనునో నాప్రాప్తియెట్లున్నదో తెలియకున్నదికదా? ఈ యుద్యానమున నైన నామోహనాంగునితోఁ దనివిదీఱ మాటలాడ వలయునన్న నెన్నియో యంతరాయములు. రెండుమాఱులా విషయవచ్చుటచే నొకరినొకరొక్కింతసేపు బాసిపోవలసి వచ్చె. ఇంతకుముందు మామామ పిలుచుచున్నాఁడని సేవకుఁడు చెప్పినందునఁబోయె. అరగడియలో వత్తునన్నవాఁడు నాలుగుగడియలైయుండియు రాకున్నాఁడు. అందేమి యంతరాయము గలిగెనో.

(పునః ప్ర॥ మదనుఁడు. జాబుతో)

అనుబంధము 33.

మదన—వాసంతికా! వాసంతికా! మనభాగ్య మసమానము. (కౌఁగిలించును)

వాసం—నాథా! నాథా! ఏమి? ఏమి?

మదన—నాకుమాటలురావు. ఈ జాబుచూడుము.

వాసం—(జాబు చదివి కన్నులకొత్తుకొని నమస్కరించి కన్నీరునించి) నాథా! మీజనకుఁడు నాపై నవ్యాజకరుణఁబూని నన్నింత ధన్యాత్మఁజేయునే? నాకింతటిభాగ్యమున్నదే? నాథా! ఇదియంతయు స్వప్నము కాదుగదా? నేనునిదురించుచుండలేదుగదా? ఇదికృత్రిమపులేఖ కాదుగదా?

మదన—కామినీ! అనుతాపము వెనువెంటఁ జనుదెంచు సంతోషము కడుంగడు ననుపమము గదా? ఊఱడిల్లుము, కార్యభాగములు మిక్కిలిగా నున్నవి. ఈ జాబునందలి చంద్రహాసుఁ డిక్కడకే వచ్చియున్నాఁడఁట. పిలుపింపవలయు. మావిషయ నిప్పుడే నిశ్చితార్థ మొనరింప వలయు. ఓరీ సేవకా!

(ప్ర॥ సేవకుఁడు)

నీ వీక్షణమునఁబోయి యాచంద్రహాస కుమారునిఁ దోడ్కొనిరమ్ము.

సేవక—భాగ్యము, (నిష్క్రమి)

(పునః ప్ర॥ విషయ.)

మదన—రమ్మా! విషయా! మనయిరువురకు మనతండ్రి యత్యంత మోదము నొసంగి యున్నాఁడు. ఈజాబు చదువుకొనుము.

విషయ—(చదువుట నభినయించి లజ్జించును)

మదన—విషయా! నీవిందేయుండుము. అయ్యెడ నారాజకుమారుఁడు వచ్చుచున్నట్లున్నది. పిలిచికొని వత్తును. (నిష్క్రమి)

విషయ—వాసంతికా! కాదు మఱచితి వదినెయా! నీవీజాబు చూచియున్నావా?

వాసం—విషయా! ఇదేమి వినోదమే? ముసలిమొగనిమాని మంచిమగనిఁ గలిగించుకొంటివని సరసములాడఁ జూచెదవా?

విషయ—మంచిసరసమాయె లెమ్ము. మదనునిఁ జూడలేదేయని యొంటికంటిరెప్పు గలిగియుంటివే. నేఁడది యొదవినందులకా నీకీయుపేక్ష?

తృతీయాఙ్కము తృతీయరంగము.

[పునః ప్ర॥ మదనుఁడు చంద్రహాసుఁడు]

మదన—విషయా! ఇందురమ్మ వాసంతికా! చంపకమాలినీదేవి లేదాయె.

[పునః ప్ర॥ దాసి.]

దాసి—వాసంతికాదేవి! చంపకమాలినీదేవి శిరోభారమువలనఁ బండుకొనియున్నది. నిన్ను రమ్మన్నది.

మదన—మన మందఱము పోవుదము. చంద్రహాసకుమారా! ఇంతగాఁ బ్రశంసించి వ్రాసిన మాయయ్య లేఖయే యుండ నేనింకొకటాడనేల? ఈ జాబున నతఁడు, "భూరిభోజనయుక్తముగా విషయను నీకొసఁగుమనియుఁ దడవుసేయవలదనియు" వ్రాసినాఁడు ఈ రాత్రియే లగ్నమేర్పఱచి సపాకల్యముగ నుద్వాహమహోత్సవము నెఱవేర్చువాఁడ. ఇప్పుడే యీవనదేవత యెదుట మాజనకునాజ్ఞచొప్పున నీవిషయాతలోదరిని నీకొసఁగువాఁడ. (చేయిచేయిఁ జేర్చును.)

అందఱు మంగళము పాడుదురు.

తృతీయాఙ్కము-సమాప్తము.

శ్రీ

అభిజ్ఞానమణిమంత్ర నాటకము.

చతుర్థాఙ్కము - ప్రథమరంగము.

కుంభీనసునియిల్లు.

[ప్రవేశము: కుంభీనసుఁడు.]

కుంభీ—ఏమిది? త్రోవనెందఱో బ్రాహ్మణులు నన్నుఁజూచి పరమసమ్మోద మార దీవన లిచ్చుచువచ్చిరి. ఇంటికివచ్చి చూతుఁగదా పెండ్లిపందిళ్లు వేయఁబడి గృహమంతయు నలంకారయుక్తమై పచ్చతోరణములు గలదియై యున్నది. పోయినపదపఁ దానే తెలియుఁగదాయనియు నెవరిపెండ్లియని నేయడిగిన నాకుఁదెలియకయే పెండ్లి జరిగినదాయని యితరులనుకొనుట యేలయనియు నొకరిని నేనడుగకపోయితి. తెల్లవాటి యున్నను నింటనొక్కరు లేకున్నారు. ఏమిచిత్రమో?

(ప్ర॥ మదనుఁడు).

మదనా! రమ్ము. కూర్చుండుము. నాజాబు ముట్టెనా?

మదన—నాఁడే ముట్టెను.

కుంభీ—దానియందు నేనాజ్ఞయిడిన తీఱున నొనర్చియున్నావా?

మదన—అభ్యంతరముగలదా? వీసమంతయుఁ దక్కువగాకుండ జరిపియున్నాను.

కుంభీ—ఆజాబేమి చంద్రహాసునకంటెముందే వచ్చెనా? వెనుకనా?

మదన—ఒక్కనాఁడే జంద్రహాసుఁడును జాబునువచ్చినది.

కుంభీ—ఆజాబునందలి కార్యమెప్పుడు జరిగెను?

మదన—నాఁడే. నాఁటిరాత్రియే జరిగినది.

కుంభీ—దానివలన నూరిలో నేమైనఁగలకలమాయెనా? లేకయూరకె నెమ్మదిగనే ముగిసెనా?

మదన—ఊరిలో నసాధ్యకోలాహలముగా జరిగినది.

కుంభీ—నన్నెవ్వరైన సంశయించిరా?

మదన—సంశయించువారెవ్వరు? అందఱు ప్రశంసించువారే.

కుంభీ—ఇంకమనకు నిశ్చయముకదా?

మదన—ఈవఱకున్మాత్రమును భయములేదు. మీయాజ్ఞకేమైనఁదిరుగు బాటుండినఁగదా?

కుంభీ—ఈపెండ్లి పందిలి యేటికి?

మదన—ఇదిలేకున్నఁగార్యమెట్లు జరుగఁగలదు?

కుంభీ—ఆహా! పెండ్లినెపమున నాపనికాఁజేసితివో? పోనీ! చంద్రహాసుఁడేమైనఁ గటకటపడెనా?

మదన—అయ్యో! ఇట్లేలపలికెదవు? వానియానందము మిన్నుముట్టినది.

కుంభీ—అయినఁగొనవఱకు నట్లే యానందముననుండెనా!

మదన—కొనవఱకనెందుకు? ఇప్పటికిని.

కుంభీ—ఇప్పటికిని! ఇప్పుడువాఁడెందున్నాఁడు?

మదన—నిద్దురపోయి యున్నాఁడు.

కుంభీ—లేవని నిద్రయేకదా?

మదన—అయ్యో! నీకెందుకు కోపము? పెండ్లి సందడిని రాత్రియంతయు నిద్దురలేదు. ఇప్పుడింకను సూర్యోదయమైనను గాలేదు. ఇంతలోననే లేవవచ్చును. నేను మేలు కొల్పిపంపుదునా?

కుంభీ—ఎవరిని?

మదన—ఆదేల యిట్లడిగెదు? ఎవరిని? చంద్రహాసుని.

కుంభీ—ఎందున్నాఁడు?

మదన—ఇంకెందుండఁ గలఁడు? పడకటింటియందు.

కుంభీ—ఏ పడకటింటి యందు?

మదన—నీకేమిభ్రాంతి? వివాహపడకటిల్లు గాకయింకే పడకటిల్లు? నాచెలియలిని వానికిచ్చి వివాహము చేయుమని జాబువ్రాసియుండి యిట్లడుగ నేమికారణము?

కుంభీ—ఆజాబు నీయొద్దనే యున్నదికదా?

మదన—ప్రాణపదముగాఁ బదిలపఱచి యున్నాను. అందేమైన సందేహమా?

కుంభీ—(నవ్వి) సందేహ మేమియులేదు. నాకు దానిందెచ్చియిమ్ము.

మదన—నాయొద్దనే యున్నది. కైకొమ్ము. (ఇచ్చును)

కుంభీ—(దానినిఁజదివి) మదనా! ఇదిసరియే. దీనియందేమియు సంశయములేదు. ఇప్పుడు వివాహమై యెన్నిదినములైనది?

మదన—నేటికి నెనిమిది దినములు కాలేదా?

కుంభీ—సంతోషము. నీకింకను నిద్రవచ్చుచున్నట్లున్నది. నాకును నిద్రవచ్చుచున్నది పండుకొనుము. పొమ్ము.

మదన—భాగ్యము. (నిష్క్రమి)

కుంభీ—హా! హా! (అనిముఖము మోదుకొని) నామాలదైవము నాకింత భంగపాటుకలిగించునే? కట్టా! ఇట్లౌనని నేనొకనాఁడుం దలఁపనైతిఁగదా? నాలుగేండ్లబాలు నా క్రూరకర్మకుఁ జంపుటకు వేన వేలుద్రవ్యమిచ్చితి. అదురాత్ముఁడగు నఘోరుఁడు బోటనవ్రేలితోఁ బరిసమాప్తి యొనరించె. నేనేయాచందనావతిలో వేషమువేసికొని యెట్లైనను కానిమ్మని వానిపై నమ్మకమేసి వెంటనే యానను పును జెఱువున బడనైచితి. కాండీరులలో నాయట్టికృతి పుంఖుఁడుగలుగఁడని యున్న నాయాహాపురుషికయంతయుఁగడఁజేర గొంతునకు వేసినయమ్ము చెవికిఁదగులునట్లు సగార్థప్పుపుడుక్రిందనైతి. ఆభటాధములకుఁజిక్కి గుఱుతింపఁబడి ప్రాణము లెట్లో తప్పించుకొంటిని. ఇప్పుడు ఖండితముగా నాచెవులార యాదుర్భిజుని చావువిందునని వచ్చి, వాఁడు నాకల్లుఁడైన దుర్గతికి నాటపడైతి. నాయట్టిహాతభాగ్యుఁడుండునే? ఏదుర్భజుఁడి బాబు నిట్లు దిద్దియున్నవాఁడు? అక్కటా! రెండు మూఁడక్షరములు మాత్రముమాత్రే బాబునంతయు విపరీతార్థముగా నొనర్చి యున్నాఁడే? ఏమాశ్చర్యము? నాపాదు చేతులకట్టి శబ్దములేల రావలయు? విషము నొసఁగుమనుట కంటె గరళము నొసంగుమనియు, ప్రాణపీడన కార్యమనుటకంటె, సంహారణోద్యోగమనియు, ఉద్వాసమనుటకంటె మారణమనియు నేలవ్రాయనైతి? ఇదియంతయు. దైవాయత్తముగదా? ఇట్లు కానున్నది వేఱుభంగి నెట్లగు?

శా. భావం బెవ్వరెఱుంగరాని కరణిం భంజింతుఁ బ్రత్యర్థినం
తేవిద్యాంసుఁ డనంచు నెంచితిఁ బరాధీనుండగా నెన్నఁడుఁ
ధీవైయర్థ్యతనేఁడు నాకొదవె సాధింపంగ లే నైతిఁగా
దైవాధీనతయింత చేకురెమదిఁ దర్కింప నింకేటికిఁ.

అక్కటా! నాకడుపున దావాగ్ని పుట్టె. చూచినఁ దెగటార్పనున్న యాజన్మశాత్రవుని నాయల్లునిఁగా నింకెట్లు పూజింపగలను? ఈబాబునిట్లు కల్పించినవారైన నెవరు? నాకుఁజూడ జంద్రహాసుఁడో, ఈదురాత్ముఁడగు మదనుఁడో, లేక యేమైన విషయహృదయమగు విషయయో, కాదేని నాకొడుకుంగోరని యాచంపకమాలినియో యయ్యుండుర నాక వేరెవ్వరికీయాస్థ? ఇంకను విచారించి చూచెద. ఇంతలో విచిత్రసా! నన్నుఁ గాలనలచి నేలరాచుచున్న నాదుష్టదైవము నేనేపాదతాడనం బొనర్పఁజూతేసా? కానిమ్ము! చూతము.

అనుబంధము 34.

అదే! యారాజహంతకుఁడగు చంద్రహాసుఁడియ్యెడకే వచ్చుచున్నాఁడు [illegible] దుర్బుఁడు చచ్చియుండునని నమ్మి యాకులిందకుని రాజ్యచ్యుతునిఁజేసి యందు మాప్రతినిధి నుంచి వచ్చితినే! ఈ వృత్తాంతమునకు వీనికే ముత్తరమివ్వగలను?

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD-DN. 1923.

[ప్ర: చంద్రహాసుఁడు, విషయ.]

చంద్ర
విషయ } (కుంభీనసునకు నమస్కరింతురు)

కుంభీ—చంద్రహాస కుమారా! తనయా! విషయా! లెండు. (ఆలింగనము చేసుకొనును.)

చంద్ర—మామా! మంత్రిసత్తమా! నాపైఁగల నీయవ్యాజకరుణ నేనేమని కొండాడుదును? ఎన్ని జన్మములెత్తినను నీ ఋణము నేఁ దీర్చికొనఁజాలువాఁడనా? ఆజన్మకృతజ్ఞతా సూచకములగు మన్నమస్కృతులఁ గైకొనుము.

కుంభీ—కుమారా? నీయట్టివాఁడు నాజామాతగాఁ గలుగుట నాభాగ్యమునఁగదా. నా దైవము నేన నుతింపవలయుఁగాక, నీవు నన్నుఁ గొండాడ వలయునా? తనయా! విషయా! నీకనురూపపతి నెందుఁ గానకయున్నవారిలో నింత నయసు. చెల్లినవాని నేనాఁడు ప్రస్తావించిన నంతాగ్రహముగ మాటలాడితివే? ఇప్పుడైన నీకు సంతోషము కలిగెనా?

విషయ—అయ్యా! కన్నతండ్రివగు నీవునన్నట్లు త్రోయుదువా! వేడుకకట్లంటివి కాక. నీయాజ్ఞ మీఁగుటకంటె నాకు సంతోషము కలుగునా?

కుంభీ—కుమారీ! నీమగనితో నేనంతరంగమున గొన్ని మాటలాడవలయు. నీవంతఃపురమునకుం బొమ్ము. తరువాత నీతోడను గొన్ని మాటలాడవలయు గమ్ము.

విషయ— (నిష్క్రమించును.)

కుంభీ—కుమారా! ఇప్పటికి నామనసున నెన్నఁడులేని యానందము గలిగె. నీతోడ నీవృత్తాంతము చందనావతిపురి నేదోల్త చెప్పకుండినందునకును, నామనస్సంతోషము నొదవింపఁగల నీవివాహమునకు నేను రాకుండుటకును క్షమింపుము. మఱియొక్క మాట నీవు చందనావతినుండి వెడలివచ్చితివిగదా? నేనందు విచారించితి. ఆనాఁడా వాసుదేవదేవాలయమున కుత్సవముతో నీవు పోవుచుండిన కాలమున నీపై నమ్ము వేసిరి గదా వారిని గుఱుతించితి. నీయానవచించెదను.

అనుబంధము 35

నీతండ్రియని పిలిపించుకొనుచున్న కుళిందచండాలుఁడున్నాఁడే. వాఁడే యీకార్య మొనరింపించినది. దృష్టాంతయుక్తముగ నీవృత్తాంతము వెలికి వచ్చినవెంటనే యాహతకుని రాజ్యచ్యుతునిఁ గావించితి.

చంద్ర—హా! దైవమా! (మూర్ఛ.)

కుంభీ—(ఆలింగనముచేసికొని సేదఁదీర్చి) కుమారా! కుమారా!

చంద్ర—(లేచి) హా! హా! (యని ముఖముమోదుకొని) శ్వశురా! నిన్నెంతపూజనీయుఁడని యెంచితి. ఎంత నీకుకృతజ్ఞుఁడుగా నుండఁగలవాఁడనని భావించితి? అయ్యయో!

ఏమికార్యముఁ జేసితివి? నాకెంతపాపము వినిపించితి? అక్కటా! నాతండ్రియే నాలుగేండ్ల బాలుఁడగు నన్నుఁ బెంచి పెద్దచేసి కాపాడినతండ్రియే? కన్నతండ్రి నరయ నేనున్న పరాచితునకు గన్నతండ్రికంటె నెక్కుడు మన్నించినపెంపుడు తండ్రియే? అతఁడు నన్నుఁ జంపఁగోరెననుట నీవెట్లు నమ్మితివి? చంపఁదలఁచియుండెనా—చిన్ననాఁడే యొట్లుగొంతుపిసికి మృతికలిగించియున్న నతనికడ్డమా? నీవు నాకుఁ దలఁచని యంతఁ దాఁచియుండిన నానిధానములసన్నిధి నాతలగోసియిడుచుంటివే? అట్టివానినా నీవిట్లొనర్చితివి? ఇంతఘాతుకకృత్యమెందైననువింటిమే, దురాత్మా! నీవునాకు మాతృవైరకత్వమున నిర్మూలప్రతికఁగాక యింకొరుఁడైయుండిన మొండెమేర్పడుచుండె. నీవు నాశత్రుఁడవా శత్రుమాత్రుఁడవుగాక? ఛీ! ఏమి సంతోషమని యానీచవాక్యము నాడఁబోయితివి? ఇదే పోయెదను. పరిపంథిస్తోమమునుజించి చెండాడి ఘోరపరాభవముగావించి నన్నుఁ బెంచిన మాతండ్రిని జెఱ విడిపించెద.

శా. హేతిప్రక్రియఁ గోక భీషణముగా సింహంపుటుగ్రంబునన్
చేతం గ్రుంగఁగ నీకముల్ గలఁగవే చేసేతఁ బ్రత్యర్థిసం
ఘాతంబుందునుమాడి మాజనకుసిన్ గారుణ్యసంయుక్తుసిన్
బ్రీతస్వాంతునొనర్చెదన్ యశమొగిన్ బ్రఖ్యాపితంబొంచెదన్.

అక్కటా! నీవిషయము నాకొసంగి పుణ్యముఁ గట్టికొన్నవాఁడనని యెంచితిఁ గాక యిట్టివిషము నొసఁగగల పాపాత్ముఁడనని యెఱుఁగనైతి. ఇదే పోయెదను—నిదే పోయెదను.
(అని పోవఁబోవ)

కుంభీ—(చంద్రహాసు నాలింగనము చేసికొని) కుమారా! ఇట్టిసదిశాపము నీకుఁ గలిగించువాఁడనని యెఱుఁగనైతి. సదుద్దేశమున నీమేలుఁ గోరి కని యొనరించితిఁ గాక లేకున్న నీకింత సౌఖ్యమునొసంగి నాయల్లునిఁగాఁ జేసికొనఁ బెంచి నేకపక్షపాతిఁగా వింతునా?

సీ. చంద్రనావతినీదు చరితంబు వినినంత కరుణ
చూపినభంగి యరయవలదె
వినినంత నేనాదు తనయునకొక కమ్మయకట
పంపినరీతి యరయవలదె
నిను బాలిశులు బాణమున వైచినపుడు
నే నడలిన పగిదియింతరయవలదె
గారాము తనయనీదారగాఁ జేయుయనుదా
రవైఖరి యింతయరయవలదె

తే. గీ. యింతయుసుజూడ కిటులాడ నెంచినాఁడ
వకటయీజాడన కేడయనఘవీడ
వలదెనీఁవాడఁ గొనియాడవలయువాఁడ
గాంచెనేడ నఘమేడ కడిఁదిప్రోడ.

నీ కొలుఁబడి చల్లనియేలుబడియని జనులందఱు నినుఁగొండాడ ననూయతోడ నిన్నుఁగనని తండ్రిగావున గుళిందకుఁడికార్యమొనర్చియుండిన నుండవచ్చునని నమ్మితి. నీవు ధనువేల పూనవలయును? నీకు శత్రువు లెవరున్నారు? ఇదియంత నీకహితమగు భంగి నైన నంతయేల నే నేరాజేంద్రునొద్దకుఁబోయి ప్రత్యాజ్ఞ గైకొనివచ్చెద.

చంద్ర—పొమ్ము-పొమ్ము-తొలుతఁబొమ్ము. పోవకున్న—

కుంభి— (శీఘ్రముగ నిష్క్రమి.)

చంద్ర—హా! దైవమా! (మూర్ఛిల్లును.)

(యవనిక దిగజారును.)

—0—

చతుర్థాంకము-ద్వితీయరంగము.

కుంభీనసుని యిల్లు.

[ప్ర॥ కుంభీనసుఁడు బిందోజీ.]

కుం—బిందోజీ! కాలసర్పములంత క్రూరములా? వాని నాకుఁదెచ్చి యివ్వఁగలవా? నేనొక మహౌషధముకై వానిఁబట్టదగియున్నది.

బిందో—వలసియున్న నీకొఱకు ఈ సంధ్యవేళకే యట్టివాటిని పదింటినిఁదెచ్చి యివ్వఁగలఁడు. విషముతీసియే కదా తెచ్చియియ్యవలయు?

కుం—విషముఁదీసినపిదప నౌషధమున కేమిప్రయోజనము? పూర్ణవిషములగునవియే కావలయు.

బిందో—ఆహా! అట్టివానినే నైనఁదెచ్చి యివ్వఁగలను కాని నీ వెట్లుపట్టియుంచెదవు?

కుం—ఒక సంచిలోనుంచి యుందునని చెప్పితినే? అట్లొనర్పరాదా?

బిం—ఉండవచ్చుగాని వానిని వెలికిఁదీయుటయే యసాధ్యము. మూతవిప్పిన వెంటనే యడ్డమువచ్చిన వారిఁ గఱచిచంపును.

శుం—అట్లు కాదు నేనొకగదిలో నింతగండి చేసి యాగండియందు దూసంచినుంచి వెనుకటి సూత్రములనీడిచి లోపలికిఁద్రోసి భస్మము చేసెదను.

బిం—అంతయేల? నేనేపలయున్న వానిఁదెచ్చి నీయిష్టమువచ్చినచోట వైచెదనే?

శుం—అట్లయిన గోరోచనయుండదేనా? అది యొకకాలము గుఱుతించి పక్వము మాని యెవ్వరు నెఱుంగకుండ వేయవలయును.

బిం—అట్లయిన దేవరచిత్తము. నేనేమో స్వామియాన జనుపువాఁడను. దానియందపాయమైన నేను త్తరవాదినిగాను.

శుం—ఆవిషయమున నీ వేమియును భయపడకుము. నాకు మాత్రముభయము లేదా? పోనీ! బిందోజీ! అట్లు గండిలోనుండి వేసినకాలమున నాగదిలో నెవ్వరైన మనుష్యుఁడున్న నెట్లు?

బిం—అయ్యయ్యయ్యయ్యయ్యయ్యయ్యో! బ్రదుకునా?

శుం—కాఁబట్టి మిక్కిలి జాగరూకతతో చేయవలయుఁగదా?

బిం—అడుగవలెనా? మఱి నేను పోయివత్తును. మీకీసాయంకాలమునకెన్ని కావలయును?

శుం—నాలుగింటికిఁ దక్కువ లేకుండ కావలయును. సాయంకాలముకే. కావలయును మఱువకుము. తప్పకుము.

బిం—అయిన పోయివత్తును. (నిష్క్రమి.)

శుం—ఇంక నాగేంద్రహాసుఁ డెక్కడనుండునో చూచెద. అహహా! నాయల్లుఁడే బిడ్డమగఁడే. వాడుపోయిన నాబిడ్డ విధవయగునే. ఆ దుఃఖము కలకాలము చూడవలసి వచ్చునే. దీనికెట్లు చేయవలయును? హా! హా! నేవినను. నేవినను. ఓయంతస్సాక్షీ! నన్నిట్లేల కళవళింపఁజేసెదవు? నాపట్టినపట్టు విడుచుట నాజాతకమున వ్రాయఁబడనే లేదు. ఈ మణిమంతుఁ బొనిపుచ్చుటకుఁ గంకణము పూనితి. అనాథుఁడు కృతఘ్నుఁడయ్యె. నాశరలక్ష్య మసార్థకమయ్యె. కొడుకు శత్రువయ్యె. అయినను మించిపోయినదేమి. అవశ్యము నాప్రతిన నెఱవేర్చెద. విడువను-విడువను. అల్లుఁడు! అల్లుఁడు! కనలేదు-పెంచలేదు. అరణ్యమునఁబోవుచునఁట నఱుకఁబడియుండెనఁట తాఁదెచ్చి గొన్నాళ్లు సంరక్షించెనఁట-అట్టికులిందకుని లేని యభిమానముపూని వానిఁ జంపనులేదు-నఱుకను లేదు. రాజ్యచ్యుతునిఁ మాత్ర మొనరించినంతనే పూజనీయుఁడ నైశ్వర్యుఁడనైయున్న నన్ను నీచాతినీచములగు నిష్ఠురోక్తులాడినవాఁ డల్లుఁడా? నిష్కారణుఁడగు భిల్లుఁడుగాక. వానికై యింకేల చింతింపవలయును? బిడ్డ! మంటిగడ్డ! ఎట్లును నేను దానినొకవృద్ధునకటా సుతునికివ్వ నెంచియుంటి. అచిరకాలముననే విధవగా నొనర్ప నెంచియుంటి. ఇప్పుడునట్లే కాఁగలదు. లోపమేమి? అదిగాక నేవిచారింప నీదుర్జాతియే నాజాబును మార్చినదనుట రూఢమయ్యె. "ప్రాణపీడన

మని" వ్రాసినందున "బాణిపీడన"మని మార్చఁబడియెఁగదా? యాణికారమునందు గుడి (ఇత్వము) దానిచేవ్రాలు పోలిక నేయున్నది. జనకుఁడవు పక్షపాత మింతైనలేక జాబువిచ్చి యనర్థముఁగమార్చె యాజనకునాజన్మవిరోధినీ పలుగాకిఁదాఁ బెండ్లి యాడునే? ఇంత యసదృశాద్భుత పాండిత్యమునకా రక్కసి విధవయే కాఁదగి యున్నది. కుంభీనసా! నీవింకనల్లుడను నామమును దలంపకుము. బిడ్డయను నభిమానము నెక్కరానీయకుము. విడువుము విడువుము. కరుణయను పదార్థమే యెఱుఁగని నీకిప్పటికి గరుణఁపుమాట. కట్టితివి సీమసీమల నీవిజయతోరణములు. కొట్టితివి పరిపంథిస్తోమమడుగుపట్టి. మెట్టితివి రాజాధిరాజుల కిరీటములపై ధీవిశేషసంభావనీయముగా నీచరణయుగళము. పట్టితివి నీవైరినే భంగినైనఁ జంపుటకు ఘోరప్రతిజ్ఞ. ఇంక శంక దొట్టనేల? వేఱుమది పుట్టనేల? దైవముఁ దిట్టనేల? నీచకరుణ చూపట్టనేల? ధీరత పోఁదట్టదేల?

తే. గీ. తనయుయగుగాక తగుఁగాక తగదుగాక
సమయమగుగాక చనుఁగాక చనదుగాక
దుఃఖమగుగాక దురితంబు దొడరుగాక
వీనిఁజంపక విడువ నేవిడువ విడువ.

ప్ర॥ చంద్రహాసుఁడు.

కుంభీ—కుమారా! చంద్రహాసా! (ఆలింగనము చేసికొని) రమ్ము. చూడుమిదె నీతండ్రిని మరల రాజ్యపట్టమున నునుపనోసగిన రాజశ్రీముఖము. (ఇచ్చును).

అనుబంధము ౩౬

చంద్ర—(చూచి) శ్వశురా! నీకారుణ్యభావము నింతని పొగడ నేర్తునే? కాలబలమునను పితృభక్తివిశేషమునను నిరుద్దేశముగా నేనొర్చిన సర్వాపరాధములు క్షమింపవలయును. (నమస్కరించును).

అనుబంధము 37

కుంభీ—కుమారా! లెమ్ము. లెమ్ము. నీయెడనా నాకు భేదబుద్ధి? నీదుఃఖము దప్పనాకు వేఱొకదుఃఖము గలుగునా? క్షమాపణము నడుగవలసిన వాఁడనేఁగదా? నిన్నింత వంచినందుకు.

చంద్ర—జనకా? నాకిప్పుడే యాజ్ఞ యిమ్ము. అశ్వారోహుఁడనై నే నేపోయెద.

కుంభీ—పుత్రా! అంతనీకేలతొందర? నీధీరవచనము నాలించిన వెంటనె రాజశ్రీముఖము వచ్చుటకైనఁ దడవగుఁగా యనియెనె యందున మాప్రతినిధి కాజ్ఞాపత్రము వ్రాసియొక సాదితో నుదయముననె పంపితి. ఇప్పుడిదియు మఱియొక యాశ్వికునితోఁ బంపెద.

చంద్ర—మామా! అంతయేల? నాకేమియు శ్రమగలుఁగదు. నే నేపోయెద.

కుంభీ—కుమారా! నామాట పాటింపుము. నీకింత మనస్తాపము గలుగుటకుఁ గారణము నిప్పుడు తెలిసితి. మాయింటఁ బెండ్లియయిన మూఁడవనాఁడుగాని తుదకు పదిదినముల లోపలఁగాని యూరివెలినున్న దుర్గాలయమునకు రాత్రి పదిగడియల పిదపఁబోయి ప్రదక్షిణత్రితయ మొనరించు సంప్రదాయము. నేనిన్నుఁ జందనావతినుండి పంపునపుడు దీనిఁ జెప్పుటకు మఱచితి. ఇదియొనర్పమిం జేసి నీకీదుఃఖము పొదవినది. మీతండ్రికై నీవింతైనఁ జింతింపకుము. నేటికే నీవివాహమై తొమ్మిది దినములైనవి. ఈ రాత్రి యీ సంప్రదాయవిధి యొనర్పుము. అది మహా కఠినకార్యము. దానికెన్నియో యంతరాయములు గలుగు. ప్రదక్షిణ కాలమునఁ బెద్దపులులు వచ్చినట్లు, పాములు తేళ్లు కనిపించినట్లు, ఏమేమో భయంకర వృత్తములు జరుగును. వానినన్నిటను గొనక నెఱవేర్ప వలయు. ఈ రాత్రి యీ కార్యమొనర్చి రేఁపుదయమున నే వలసియున్న పోయెదవు లెమ్ము. అయ్యో! కుమారా! నీవిప్పుడు పోయిన మా ముద్దుకూఁతురు నీవిరహాగ్నము నెట్లు సహింపఁగలదు? ఆతనయతో మహోత్సవమున నీపురస్సరముగ మాపిటికిమగలు పెండ్లి యొనర్చుటమాని నిన్నొంటిగాఁ బోవనిత్తునా? ఇంకను సంగతుల వచించెద నిట్లురమ్ము. (నిష్కు—౨)

———(౧)———

చతుర్థాఙ్కము-తృతీయరంగము.

సుదర్శను నంతఃపురము

[ప్ర॥ సుదర్శనుఁడు చంపకమాలిని వాసంతిక.]

సుదర్శన—తనయా! చంపకమాలినీ! మనమానాఁడు వనభోజనమునకుఁ బోయియున్న నాటినుండియు నీచంద మొకవిధముగానున్నది. చెలికత్తియలతోడను జనకులగు మాతోడను జక్కఁగ మాటలాడవు. నిద్రయందూరక కలవరించెదవు. నిన్న మీజనని నిన్నెంత క్రుచ్చిక్రుచ్చి యడిగినను జెప్పవైతివఁట.

అనుబంధము 38

అయినను నేఁగుఱుతించియున్నవాఁడ. కుమారీ! నీకు మిక్కిలి యననుఙ్గై యుండఁబోయ కుండిన నీవిమయ యానాఁడే వివాహిత యగుటంజేసి నీయొద్దకు రాకున్నం దున నీకునట్లే వివాహమేల కాలేదని కదా యోచింతువు! నిక్కము వచింపుము.

చంపక—జనకా! నాకాచింత యేమియు లేదు. ఆ నాఁడెండదెబ్బఁ దిరిగినందున నింతాయాసమై యింకను దగ్గుచున్నదిగాక యొండొకటికాదు. నావివాహమునకై నాకుచింత యేటికిఁ గలుగు? ధరాభార మంతయు మోసియున్న నీయట్టి ప్రేముడించు తండ్రి యుండ నాకట్టిచింతకలుగునా? నా వివాహము నీవెప్పుడుతలఁచినఁగాదు?

వాసంతిక—మామా! నే వచించెదను. చంపకా! ననుఁగోపగింపకుము. మామా! నీవన్న మాటయే సత్యము. ఆవిషయకుద్వ్యాహమగుటచే నీకన్నె కాతలఁపుపుట్టి యిట్లున్నది

చంపక—మంచివినోదమాయెను లేవే. నీతో నేఁ జెప్పకుంటినా?

వాసం—ఇఁకూరకుండుము. మా మామ యెంతయో విశ్వాసముగా నడుగుచున్న నిప్పుడేల దాఁచెదవు?

సుదర్శ—వాసంతికా! నీవు నిక్కమాడితివి. పుత్రీ! నేనేమిచేయఁగలను? మా మణిమంతునికై యిన్నిదినములూరకుంటిఁగాక వాఁడున్న నిన్నిదినములు నిన్నవివాహితగా నుంచియుందునా? ఆప్రాప్తము నాకు లేదు. పదునైదు, పదునాఱు వత్సరములయ్యె వానిపొలకువయే కానరాలేదు. ఇంతవఱకు లేని యాశలు కల్పించుకొనుచుంటి. మొన్న కేరళబ్రాహ్మణుఁడు వ్రాసినజాబుపై నింక నిరాశయాయెను. చెంచువానితో నీపదునైదు వర్షములు నూరూరు తిరిగెనఁట. వాఁడు తుదక ఘోరుండను బోయవానిఁ జూపెనఁట. వాఁడో యెంతబాధించినను దనకేమియుఁ దెలియదను చున్నాఁడఁట. ఆచెంచువాఁడే పొరవడియెనో కాక దేశము దిరుగఁ జాలక విసిగి యెవ్వనినో యొక్కనిఁ జూపెనో యేమిగతియో తెలియకున్నది.

వాసం—మామా! మా కేరళబ్రాహ్మణుఁడు వారినిఁబిలుచుకొని వచ్చెదనని కదా వ్రాసెను.

సుదర్శ—అవును మొన్న యుదయముననే రావలసియుండె. ఇదివఱకు రాలేదు. ఏమయిన ఫలమున్నఁ గదా వచ్చును.

చంపక—జనకా! నాకొఱకై యెంతయో వగఁజెందితివి. హతభాగ్యురాలగు నాకు నా మణిమంతుఁ డెక్కడఁ లభింపఁగలఁడు? (దుఃఖించును).

అనుబంధము 39

సుదర్శ—పుత్రికా! దుఃఖింపకుము. ఎప్పుడో యాశవిడిచిన వానికిప్పుడు దుఃఖించియేమి ప్రయోజనము? మణిమంతుని భాగ్యమిట్లయ్యె. వాసంతికా! శోకింపకుము. ప్రయోజనమేమి? మణిమంతుని భాగ్యమిట్లయ్యెఁగదా? ఇంకెవరినైన వరయుదము కుమారీ! నీమనసునకు వచ్చువాడెవడైన నున్నాఁడా?

చంప—అయ్యా! నీమనసున కెవఁడువచ్చునో యతడే నామనసునకు వచ్చువాఁడు గదా.

సుదర్శ—పట్టీ! మన కుంభీనసుని కుమారుఁడు మదనుఁడెట్లు?

వాసం—(తలవంచును)

చంపక—హా! హా! అయ్యో! ఆమాటనకుము

సుద—అమ్మరో! ఇదియేల?

చంపక—అయ్యో! చెప్పవలసివచ్చినందునఁ జెప్పనేవలయు. తండ్రీ! నీవు నాపైఁ బ్రేమగల వాఁడవనుట కెన్నియో దృష్టాంతములు కలవు? ఇప్పటి నామాటఁ జెప్పుదు వేని యిది యొక్కటగు దృష్టాంతము. ఆమదనుఁడు నాతోఁడఁబుట్టువుగా భావింతు. నాయనుంగు మఱదలి వాసంతిక వానియెడఁ దప్పని పతిభావము వాటించియున్నది. ఆమదనుఁడును వాసంతికయే తనభాగ్యలక్ష్మిగా భావించియున్నాఁడు. ఇంకేమి కావలయు? నీయానతి యొక్కటియే కదా? నావివాహమునకై యోచింపకుము. నీయిష్టము వచ్చినప్పుడు కాఁగలదు. పుత్రినగు నాయెడ నీకు నిక్కంపు కరుణ గలదేని యీ వాసంతికా పరిణయమున కానతీయవలయునని యత్యర్థము విన్నవించుచున్నాను. (నమస్కరించును)

వాసం—(లజ్జించును).

సుద—(వాసంతికయెడను-జంపకమాలినియెడను జూచి) తనయా! లెమ్ము. నీవింతఁ బ్రార్థింపనేల? ఈమదన వివాహమునకుఁ గుంభీనసుఁడొప్పునున్నాఁడా?

చంప—విషయను-జంద్ర-హా-సున (గుటికలు మ్రింగి) కిమ్మని మదనునకు వ్రాసెననియేఁ జెప్పియున్న యాజాబునందే దీనికి నతఁడంగీకరించియున్నాఁడు.

సుద—అట్లయిన మిక్కిలి మేలయ్యెఁ. నాకుఁ బరమ సమ్మోదమగుఁగదా? తనయా! నీ యభీష్టము నెఱవేఱ్చుట? రేపే వివాహప్రయత్నము గావించెద.

వాసం—మామా! పుత్రిపై గరుణగలుగుట నీకబ్బురము కాదు. నైజమే. చిన్ననాఁటినుండి తలిదండ్రుల నెఱుఁగక నాతల్లియుఁ దండ్రియు దైవమును నీవుగదయు నీవేయని భావించియున్నదానను. పుత్రికంటె నన్నెక్కువగా మన్నించి పెంచి రక్షించితివి. నీపుత్రి యభిలాషమైన నొకప్పుడు నీవు లేదని యన్ననని యుందువుగాక నాకుఁ దీర్చని యభిలాషమే నీకుఁ గలుగదు. అట్టినన్ను వ్యాజ్య కరుణచే నీనాడు మనస్సిద్ధి కలిగించితివి.

అనుబంధము 40

ఈ సంతోషసమయమున నేనిన్నొకటి యడుగుదును. నీవవశ్యము నెరవేర్తువను విశ్వాసమున నే యడుగ సాహసించెదను. నాయనుంగగు నీ చంపకమాలిని మదనుని వరించిన వాఁడీ యూరనేయున్నాఁడు. మాయింటొక్క యనుంగగు విషయను [illegible] మొనర్చియన్వర్థాభిధానమగు చంద్రహాస నామమును వహించియున్నవాఁడు. పుత్రి యభిలాషము నిండింపను గాపాడిన భంగి నాయభిలాషము నిండింప నీపుత్రి నింత రక్షింపుము.

సుద—(ఆశ్చర్యమున) తనయా! నిక్కమా!

ANDHRA BHASHA NILAYAM HYDERABAD-DN. 1923

చంపక—(లజ్జించును.)

సుద—అమ్మరో! నీకట్టి యభిలాషమా! కృతసా పత్నికయై యావిషయ యుండఁ నీవు భోగినీత్వమున కియ్యకొందువా?

చంపక—జనకా! ఇంక నీయెదుట నాడుటకు సిగ్గేటికి? నీవు విషయ వధూత్వము సిద్ధించుటకు శకించిన మాటలాడితివిగాక వరవైలక్ష్యమునకు శంకింపనైతివి. ఇంతియే చాలు. ఆవిషయయును నేనునుబరమాప్తలము. ఆమనోహారునకై దాని దాసియని పించుకొనఁజాలుదు. అందునున్న చరిత్రము కడువింత. ఆ చంద్రహాసుని తొలుత మోహించినది నేను. అతఁడు తొలుత మోహించినది విషయను. మాలో నెవ్వరధి విన్నయన్నను గావచ్చును.

సుద—తనయా! మీ యిరువుర వృత్తాంతములు వింతలుగా యున్నవి. మీయభిలాషముల దీర్చుటకంటె నాకు వేఱుకార్యము కలదా? అయినను మీజననితో మాటాడవలసియున్నది.
రమ్ము.

క॥ ఎడఁగాన కెందు మిమ్ముం
దడయక నేఁజూతు నాదుధననిధులనుచుఁగా
ఉడుగని మీయభిలాషమె
కడునా యభిలాషమయ్యెఁ గామినులారా॥

(నిష్క్ర-9)

—0—

శ్రీ

అభిజ్ఞానమణిమంత్ర నాటకము.

పఞ్చమాఙ్కము—ప్రథమరంగము.

సుదర్శనునగరోపపురము.

[ప్ర॥ సుదర్శనుఁడు కేరళబ్రాహ్మణుఁడు. చెంచువాఁడు.]

(విమర్శాద్యంతేః పుగస్త్రీలు. (దూరమున)

సుద—బ్రాహ్మణోత్తమా! మొన్న నేనేమియు నెఱుంగని బాలుని మన్నించి నిర్భయ్యేడకుఁ బిలుచుకొని వచ్చినందున నేమిఫలము?

బ్రాహ్మ—రాజేంద్రా! వాఁడు గాఁ కింకొక్కఁడుండఁడు. మన సామంతుని వృత్తాంతము నెఱిఁగినవాఁడు. ఏమిదుష్కృత్యము సర్చి యున్నాఁడో మాటుపడి యున్నాఁడు.

సుద—అవును. మనమింకఁ జేయవలయునుపాయమేమి? విప్రనాయకా! నీవెఱుఁగినది యుండరాదు?

చెంచు—జియ్యా! నేనాచెట్టు చాటుననున్న పుడీ తలుప బెక్కలు మాటలాడిన వాడు వింటిని. పేరుపిలిచినదియు వింటిని. మఱచిపోయియున్న కతమునఁ దోల్తనూహింపలేనైతి. పట్టినవెంటనే వీనిపేరు తెలిసె. తెలిసినంతనే యఘోరుఁడనుట మదికివచ్చె. వీఁడుగాఁ కింకొక్కఁడు కాఁడు?

సుద—అయిన నాయఘోరుని బిలిచికొనిరమ్ము.

చెంచు— (నిష్క్రమి)

సుద—సేవకా! ఇప్పుడపోయి మాకుంభీనస మంత్రినిఁ బిలుచుకొనిరమ్ము.

(పునః ప్ర॥ చెంచు అఘోరునితో).

అఘోర—సామీ! దండం.

సుద—అఘోరా! కూర్చుండుము. నీ ముఖము చూచిన నీవుసత్యవాది వనుటచాటుచున్నది. ఇయ్యెడనబద్ధములాడినఁ బ్రయోజనములేదు. అఘోరా! నీపుణ్యమగును. నీ చేతులంటి వేఁడుకొందును. ఆకుమారుఁడు నీచేతనే చిక్కినాఁడు. నీ వేమొనర్చియున్నను భయపడక వచింపుము. చంపియున్నను చెప్పనుమాత్రము చెప్పితివా దుఃఖపడను. నిన్నొండనను. ఇంకేభంగి నెట్లొనర్చియున్నను సంతోషమున నీకు బహుమతియిత్తును. నిను వేఁడికొందు వచింపుమా!

అఘోర—సోమీ! నీవుమాతోకరాయఁడున్నట్టుండావు. నీసొమెదుర్గా కల్లలాడేదిలేదు. మాయబ్బతోడు-నీతోడు-తోకరాయణితోడు. సత్తిగం-సత్తిగం-సత్తిగంసెప్తాను. ఆపొద్దూరేతిరికాడ పిండిపోశినట్టు యెన్నెలుండాది. ఎప్పుఁడోన్యాలి, నల్లగ నెత్యాల్లు కాణుమ్మంటికాలోపదంకా సల్లాడం, అంగీ, పైఅంగి, నిండాకరే-కరే-కరే మొద్దాల వచ్చినిల్సు కొనుకోని అగ్గోరా! అగ్గోరా! నన్ను పిలుస్తాడు. పిలుస్తాడయ్యా అంటె. సత్తిగం-సత్తిగం తోకరాయడున్నట్టుండావు; ఏయూరప్పాయంటె. శేతిలో అక్టేయొయ్యిరూపాయలు పోశిండాఁడయ్యా. పోశిండాఁడు యెయ్యొరూపాయలు. యెయ్యా, నూరో, లచ్చో దానన్నాలాయేడికిఁ దెల్సు? యిన్నిరూపాయలు పోశిండాఁడు. మా న్యాస్తగాడెయ్యి రూపాలనె పోశిండాడు. యేమి శెయ్యాలేప్పాయంటె? గఁళ్లోబుడుతోడుండాను, నతికేశానోద్దైస్తే యింకాకోటిరూపాలిస్తానంటాడు నేనన్కొంటె! యీగాడ్దుల్కు బుట్టిన్నాయాలు బుడుతోణ్ణి నర్కి శే యింతిస్తాడఅన్కొంటె. నూస్తి యెంచ్నెపోతి. గుళ్ళోకి రమ్మంటాడు-పోతి-పిల్లోడుండె-యెత్తుకొస్తి-నూస్తి-అయ్యా తోఁకరాయణితోడు సెప్తాను-ఆయ్యో-ఆయ్యో-అయ్యో యెంతముద్దొస్తుణ్ణాయ్యా?

బ్రాహ్మ—చంపితివా?

అఘోర—నిలశ్శి. కుయ్యోకు. ముద్దొస్తుణ్ణాయ్యా! నూస్తి. నర్కికెశగయ్యాల్లే. నేనూ నా న్యాస్తగాడు మట్టాడు వుంటాంగదా- యీనామ్మనాయాలు యీ శెంచోడు గొణి కేసి గొణికేసి గొణికేశి శెట్టు మగ్గుముంటిస్తుండె. గంద్రగొడ్డలితీస్కొని మొత్తాల్నని పోతాను, మూగినాకొండాలేనయ్యా-లేకుంటేబూడాలకానా తెంచేస్తూంటె. యెంతమోస్గం శేశిండాడయ్యా-సత్తిగం-సత్తిగం తోకరాయఁడున్నట్టుండావు.

బ్రాహ్మ—పాపనేమిచేసితిని చెప్పుము?

అఘోర—సోమీ! యీ బాపన్నాయాలు నోరు మూయించు. ఈడు భళేదబ్బరనాకొండే.

సుద—బ్రాహ్మణా! ఊరకుండుము. అఘోరా! తర్వాతనేమాయె.

అఘోర—ఇంకన్నా వూరోక్కబాపన్నాబట్టా! అక్కడముంటె యీ మూగినాకొండె నేంటిక్కి సంపాల్నని పిల్లోణ్ణి కొండోచ్చేయి-పండబెట్టి-యెంతముద్దొస్తుణ్ణోయ్యా!

సుద—చంపితివా?

అఘోర—అద్దిగో! నీకూబుత్నే తెల్లు. శెప్తాన్నేండి యేలసస్తారు. సంపింటేయెవ్రు పీకుక్కంటుంద్రడి. బొత్నెలుకోని తీస్కపోయి ఆకర్రినాయాల్కు నూపంచి దుడ్డు గుమ్మకొనిపోత్మి.

సుదర్శ—హా! దైవమా!

[ప్ర: సేవకుఁడు మదనునితో.]

సేవక—దేవా! మంత్రిగారింటిలో నుండలేదు. మదనమంత్రిగారిని పిలుచుకొని వచ్చి యున్నాను.

సుదర్శ—మదనా! చంద్రహాసుఁ డెందున్నాఁడు.

మదన—ఏదో పూజకుఁ బోవుటకని పూజాద్రవ్యముల సేకరించుకొనుచున్నాఁడు ఇప్పుడేల?

సుదర్శ—నీవీ క్షణమునఁబోయి వానిఁ గొనిరమ్ము. వైశమ-శీఘ్రము-తక్షణము-వానికేదేని పనియున్న నాపని నీవొనరింతువని పంపుము. ఇప్పుడే వేగిరము తడవు సేయక.

మదన— (నిష్క్ర.)

సుదర్శ—అఘోరా! నీవు వచించిన చరిత్రము మాకు సంతోషావహమయ్యె. పోనిమ్ము ఆ బాలునిఁ జంపుటకు నిన్ను నియమించినవాఁడెవడు!

అఘోర—యట్లామున్నంగి నాయాలయ్యా. అవుతే వాణ్ణిసూశిండ్లే. బక్కొ-రంగా సూస్తె మొగంమీద ముక్కు-అస్టాయే సూస్తాను ఎంతపెద్ద ముక్కు-యా. యిప్పుడు సూపిస్తె పట్టుకొస్తాను. ఇయిగో వాడిచ్చిండే యెయ్యిరూపాలన్ని తాగి-తాగి శెడదాగిపాడు శేస్తి-మాయబ్బతోడు నీవు తోకరాయఁడున్నట్టుండావు యీ కాట్కి-యీ రెండు రూపాయలు నిల్సింది. (అని 3 రూపాయలిచ్చును.)

సుద—(చూచి) బ్రాహ్మణా! ఇవి మా రాజ్యములోని ద్రవ్యము. ఇదే నాముద్రయున్నది. ఆదుర్బీజుఁడీ రాజ్యముననే యుండవలయును. ఈయఘోరునందుఁగొనిపోయి గుఱుతించునట్లొనర్తుము. మామణిమంతునకు నెడమభుజమునపై గురుతు యున్నదని చెప్పియుంటివి. ఇప్పుడు చంద్రహాసునిఁ జూచిన వివరము కాఁగలదు.

(ప్ర॥ చంద్రహాసుడు.)

సుద—(చంద్రహాసునిఁ గూర్చుండఁబెట్టి భుజము పరీక్షించును.)

అఘోర—వోరిపిల్లనాకొడ్కా. యీడ్యాడో స్తివిరా!

సుదర్శ, బ్రాహ్మ—హా! మణిమంతా! మణిమంతా! (ఆలింగనము)

చంద్ర—మణిమంతా! నేమణిమంతుఁడనా? నాపాలక జనకుఁడేదుఁగా "మహ్మంత" యంటివేఁటి. ఆమణిమంతుఁడను పేరివాఁడ నేనా?

నాపం—(రథసముగఁ జనుదెంచి) హా! అన్నా! మణిమంతా! నాకులభింపవనిదుఃఖించుచున్న సోదరా? (ఆలింగనము చేసుకొనును.)

సుద—కుమారీ! ఇంకేల తడవు? నాకోరినభంగి మణిమంతుఁడును నీకోరినచంద్రహాసుఁడునునగు నితఁడే నీకొదవె. ఇదియేసుముహూర్తము (చేయిపై చేయిపెట్టించును)

చంద్ర—ఏమిటిదిది. యేమిటిదిది? నాకింతయైన వచింపుఁడు.

అఘోర—ఓ-యన్నల్లాలా! మణిమంతా-మమ్మతా-మణిమంతా-మమ్మంతా-(ఎగగ్లాడును.)

సుద—మణిమంతకుమారా! సావధానముగఁ గూరుచుండుము. నీచరిత్రమంతయు వివరించెద.

మణి—ఈ యున్మత్తురాలని నేసెంచియున్న కాంతామణి యెవరు?

వాసం—అన్నా! అది మోహోన్మాదము.

చంద్ర—అయిన నేనెవ్వఁడను.

సుద—అందు గూర్చుండి మాటలాడుదమురండు. ఈ యఘోరునకిఁ జక్కని బహుమాన మిప్పింపవలయును.

అనుబంధము 42

అఘోర—ఇట్లయ్యేటట్టయితే దినాము వొక్కొక్కపిల్లోన్ని కోండొచ్చెనే?

(నిష్క్రి.)

——:o:——

పఞ్చమాఙ్కము-ద్వితీయరంగము.

కుంతల కాళ్యాలయము.

[ప: కుంభీనసుఁడు (పాముల సంచులతో).]

కుంభీ—వేళయయినది. ఇక్కడి కార్యములన్నియు సిద్ధములైనవి. ఈగర్భగుడి వెనుకటి గోడకును దుర్గావిగ్రహమునకును గొంచెమైన నెఱ్ఱన యెడముగాలదు. ఈగోడలోఁ దగినంత గండిపెట్టి యున్నాను. ఆదురాత్ముఁడు నేఁజెప్పిన ప్రదక్షిణ మొనర్చుటకై వచ్చి ప్రదక్షిణత్రితయము గావించుఁగదా? రెండవప్రదక్షిణ కాలముననే యీసంచి లోని పాముల నిట్టె లోపలికిఁబంపెద. అప్పుడే ముగియఁగలదు. తప్పెనా, మూఁడవ సారికి మఱియొక సంచి యున్నది. కానీ! ఎట్లుతప్పింపుకొనునో? అయ్యయ్యో! నాజామాతయే వాని వధించుటకిట్లేటికి సమకట్టితి? దానివలన నాకుఁగలుగఁగల ఫలమయిన నేమి? ఎట్లును వాఁడు నాకొసఁగు ధనముఁ బెట్టియున్నాఁడు. ఈ రాజ్యాభివృద్ధి సంపత్క మాలిని యింక నిశ్శంకముగా నాసుతుం జేపట్టునన్న్ను. అప్పుడు నాకుని రాటంకముగదా? ఇట్టిలయొనర్పవలయును? అక్కటా! నాకేమి కాదు పీఁడు నాయాజ్ఞకు ప్రాపుఁడు. వీఁడుండిన నాకు క్షేమము గలుగదని తోఁచుచున్నది. అదిగాక యీ రాజ్య మున్నవాని హాతకుఁడు నాకంటె నసాధ్యుఁడు. నాఁడు దుర్మార్గుఁడు రాజపుత్రునిఁ బట్టియున్నాఁడటే. ఇంతలోన నేవచ్చెదనని జాబువ్రాసియున్నాఁడు. వాఁడు వచ్చిన నాక్షేమమునకు భంగము కలిగినను గలుగవచ్చును. వాఁడునన్ను గుఱుతెఱుఁగఁడు నిజమే. అయినను, నేమార్గమున నెట్లు వచ్చునో. అదిగాక నేఁజందనావళిలో నా కులిందకహాతకుని రాజ్యదారునిగాఁ జేసిన కాలమునఁ జంద్రహాసుఁ డింటిలోఁ జచ్చియుండునని చెప్పితిని. ఇది తెలిసిన నన్ను జను లేమనుకొందురు. అనిమయు నాజాబుమార్చియుండుట గుఱుతించి నిన్ననే నామారుతోఁ బ్రస్తావ వశమున నీ విషయముఁ బ్రశంసించి, "అమ్మా! ఈ చంద్రహాసుఁడు నాకు శత్రుఁడని చంపనెంచి మదనునకు వ్రాసి యుండిన జాబు నాపుణ్యవశమున నెవ్వరో మార్చి నీ లగ్నపత్రికగా నొనర్చిరి. ఏమో యొకప్పుడు వానిపై నావహించిన సంశయమునుబట్టి యట్లొనర్ప నెంచితి. ఇప్పుడు నీ మగని గుణసౌభాగ్యతలఁ జూడఁగా నా భాగ్యమె భాగ్యమనిపించుచున్నది. నీకుఁదగిన మగఁడుగను నాకుఁదగిన యల్లుఁడుగను నున్నాఁడు. నాకెంతె సంతోషమైన"దని యంటిని. దానిపై నా రక్కసితానే యాజాబును మార్చుట నొప్పుకొని నాచరణ ములపైఁబడి క్షమాపణము వేఁడె. నేనుక్షమించితి నంటిని. ఇప్పుడావిషయవిషయమై నాకేమియు భయము కలుగదు కాని యిట్టిజాబు వ్రాసియుంటి నేయని యది తన

9

మగనితోఁ జెప్పదనుటకే మిత్తరవాదము? అప్పుడు నే నెట్టివాఁడ నగుదు? ఈచంద్రహాసుఁడు నన్నెట్లు మానవుఁడని చూచును? కావున నిది కానిపని. పోవలయును నా చంద్రహాసుఁడుండరాదు. (పాములను గొట్టును. అవిబుస్సనును) హా! ఇట్లుండుఁడు.

అనుబంధము 43

మీకైనఁ దప్పనిభంగి మీపని యొనరింపుఁడు. అదిగో! దూరమున నెవ్వరో వచ్చుచున్నట్లున్నది. ఆహా! ఆచంద్రహాసుఁడే మ్రొక్కుబడి చెల్లించుటకు వచ్చుచున్నట్లున్నది. ఆహా! ఈదురాత్ముఁడు తనవృత్తి నించుకైన గుఱుతెఱుఁగఁడుగా? (పాములఁగొట్టును).

[ప్ర: మదనుఁడు (పూజాద్రవ్యములతో).]

మదన—మాయయ్య నాతో నొక్కనాఁడైనను మనయింటనున్న యీ ప్రదక్షిణ సంప్రదాయము చెప్పఁడాయెఁగా! ఎవ్వరిపెండ్లియుఁ గాలేదు. ప్రస్తావనయును గలుగలేదు. నాకు మిక్కిలి యాతురముగా నున్నది. కుంతలేశుఁడంత శీఘ్రముగాఁ జందహాసుఁ బిలువకొని యేలఁగమ్మనెనో తెలియు కుతూహలము మిక్కిలిగానున్నది. శీఘ్రముగఁ బ్రదక్షిణ మొనరించి పోయెద.

(గుడిలోనికిఁ బ్రదక్షిణ మొనరింప వచ్చును).

అనుబంధము 44.

కుంభీ—(కిందపు ప్రదక్షిణమునకు గొడగఁడి నుండి పాములఁగొట్టి విడుచును. పాములు రభసమున మదనునిఁ గఱచును).

మదను—హా! హా! దైవమా! (అని క్రిందఁబడును).

కుంభీ—(మిగిలిన పాముల మఱల విడచుచు. అవియుఁ గఱచును).

మదన—హా! నారాయణ! నారాయణ! అయ్యో! నాపాటున కేమందు? అక్కటా! ఈవృత్తాంతము మాజననీ జనకులతో నెవ్వరుచెప్పువారు? అక్కటా పాములువచ్చినట్లు భయము కలిగించునని చెప్పినమాట యథార్థముగనే నడచెఁగదా! దైవమా! ఈయరణ్యమున నీయర్ధరాత్రమున నన్నెవ్వరు రక్షించువారు? నను మాయింటికెవ్వరు గొనిపోవువారు? అయ్యయ్యో! నాకిట్లవునని యొక్కనాఁడును దలంపఁగదా? జననీ జనకులు సర్వమహైశ్వర్యములు గలిగియుండియు నాకు నిట్లు దిక్కులేని చావు గలుగనే? నేనేమి చేయఁగలను. దైవమును భజించెదఁగాక ఒకటిమాత్రము నాకుఁ గడు సంతోషము. దిగంతవ్యాప్త మహాయశుఁడై కరుణాగుణ భూషణుఁడైయున్న నాముఱఁది యాచంద్రహాస జనవరుండిచ్చటికివచ్చియుండెనా యతని కీగతి గలిగియుండుఁ గదా? అట్లుగాక నేనే దైవాయత్తమై వచ్చియుండినందున నాకింత యూఱట గలిగెను. అయ్యయో! ఆ చంద్రహాసున కిట్లయియుండిన నాకును నాప్రియసోదరి విషయ

కీను మాజననీ జనకులకును నెంత సంతాపము గలుగుచుండెను! అయ్యయ్యో! ఇంత యూతకము వాఁడనయ్యు నొక్కటికి మాత్రము పరితాప పడియుద. నావాసంతిక గలదుగదా హా! వాసంతికా.

అనుబంధము 45.

ఆహా! నాకు మదిదప్పుచువచ్చె. దైవమా! మావాసంతికను రక్షించి—(మూర్ఛిల్లును).

కుంభీ—(దేవాలయములోనికివచ్చి దీపమంటించి) ఆడురాత్మ్యుఁ డీకలకే సిద్ధికుండును. వాకన్నులారఁ బరీక్షించిచూచి సంతసించెదఁగాక.

పంచచామరము.

జయంబు జేజరిల్ల నిండు జంద్రసోన సుందరా
ప్రయోగమింతి సంపతిల్లఁ బట్టవట్టి కీర్తిశ్రీ
భయాత్రసాగ్రగణమ్ముఁ దన్నునాకు నిఁ సద్భక్తియు
యుగయుగా సదాహసయోగ సీన నాశిఁబండి ప్రమోదదేశా.

అహో! నేనెట్లు సైరింపఁగలను? చూచి యెట్లు సహింపఁగలను? అంతవ్యగయుఁ? తనకుఁదానె పలికెఁ దలిగొనుఁగదా? పోయెదను-వలదు-వలదు. ఈదురాత్మ్యునియెడల వాకన్నుల నాచేతుల నే నే నమ్మఁగూడదని భంగిగలిగియున్నది. పాములు కఱచిన నప్పుడు వింటిని. ఆదుర్భ్రుఁడ దౌర్జ్యాయని యఱచిన యూర్తనాదము నింముకవింటిని. ఇంతవినినను వాఁడు చచ్చునను నమ్మకము కలుగనిభంగి తటస్థించినది. ఆస్థానమందు మోసపటుచు నట్లాపాములు మోసపఱచెనా అప్పుడిది యున్నదికదా (కవవాలము మాపి) చూచెదఁ గాక. (లోనికిఁబోయి మూర్ఛిల్లియున్న మదనునిఁ బరీక్షించి చూచి, హా! యని మూర్ఛిల్లును).

[ప్రవేశము: పూజారి.]

పూజారి—ఏమూర్ఖత్వమిది? మాదేవాలయమువొద్ద కలకలి వచ్చినని తెలిసె. నాకేమ యిన ఫలప్రాప్తి కలుగునేమోయని వచ్చితి. లోపల "హా" యను నార్తనాదము విని పించె. ఏమోచూచెద. (చూచి) అయ్యో! అయ్యో! ఇదేమి విపరీతము. ఈ కుంభీనస మంత్రియు మదనుఁడును జచ్చియున్నారే? అయ్యో! పోయిరాజున కెఱింగింతు. (నిష్క్ర—).

కుంభీ—(లేచి) హా! దైవమా! తుదకు నాకీగతి తెచ్చితివా? అయ్యో! నేనింత దైవోపహతుఁడనగుట నెఱుఁగనైతి. ఈభంగి జరుగఁగలదని కలనైన నెన్నవైతి. ఈ కాలసర్పములఁ బట్టి ఈ ఘోరకార్య మొనర్చినది నాముద్దుకుమారుఁ జంపుటకా! అల్లుఁడైనను మానెననియుఁ, గుఱుతురు విధవయైనను మానెననియు నించుకైనఁ గరుణ

సహింపక తెగించి యిట్టికార్య మొనర్చినది యీ మోహాంపుఁ దనయుని మారణక్రియకో దైవమా! నీ వాచంద్రహాసు నెట్లు కాపాడ నేర్చితివి? నన్నెట్లు పరిభవింప నేర్చితివి? కుమారా! మదనా! నేనిపాలిపగదాయ యయకింకరుఁడసుమా! నీతండ్రిగాను. నీముద్దు మోమింత నాకుఁ జూపుము. కన్నెత్తి నన్నింత విలోకింపుము. తనూభవా! నా చేతులార నేనే నినుఁ జంపుదునని యెక్కనాఁడు నెఱుఁగనుమా. నీ వెన్నఁడైన నను కొంటివా! తనయా! నాపాలి మాలదైవము నన్ను నీహత్యకారునిగాఁ గావించెఁగదా? పట్టీ! నీతల్లికి నీకడమాట యేమి వచించెదవు? నేనెట్టి దురాత్ముఁడనైనను, నెట్టి హంతవ్యుఁడనైనను నీపై మోహామువాయుచు నీతల్లి కలదుకదా? ఆయమకేమి మాట చెప్పెదవు? అన్నా! ఏల యిట్లు కన్నులు తెఱవకున్నావు?

అనుబంధము 46.

నీ వాసంతికను నీవు నూతనైనఁ జూడవైతివే? అయ్యో! దైవమా! నిను వధించిన కాలసర్పములు ననువధింపఁగూడదా? హా! వాసుదేవ (అని మూర్ఛ).

[ప్ర: శీఘ్రగమనమున పూజారివెంట సుదర్శనుఁడు, చంద్రహాసుఁడు, అఘోరుఁడు, చెంచు, వాసంతిక, చంపకమాలిని, విషయ, బిందోజి, కేరళబ్రాహ్మణుఁడు].

అందఱు—హా! ఏమైనది? ఏమైనది?

చంద్ర—హా! మదనా! (అని పైఁబడి) అకటా! నేఁడేమి దుర్దినము? మిత్రమా! మదనా! ఏల నాతో మాటలాడవు? నేనే మపరాధ మొనరించితి?

అనుబంధము 47.

విషయ—జనకా! అగ్రజా! ఒక్కసారియే నాకు నిరాయిరువురు లేకపోయితిరే? నే నెట్లు భరియింతును?

వాసం—నాథా! నాఁటిదినములలో మననోములు ఫలింపఁగలవని మొన్న నాకుఁ బూర్ణక్షేమ సుఖము గలిగించితివే? నన్నిట్లొనర్చుటకా? అయ్యో! నేనెట్లు భరియింతును?

బిందోజి—తాళుఁడు. తాళుఁడు. నేఁజక్కఁగాఁ జూచెదను. (చూచి) ఈకుమారుఁడు సర్పదష్టుఁడై యున్నాఁడనుట కేమియు సందేహములేదు. ఈమంత్రిసత్తముఁడూరక మూర్ఛిల్లియున్నాఁడని తోఁచెడు. మరేమియులేదు ఈకుమారునికన్నను యింకను ప్రాణవాయువులు వెంట్రుకల కంటియున్నవి భయపడకుఁడు. నా మణిమంత్రముల వలన సాధింపఁజూచెదను. (చికిత్స చేయును.)

మదన—(కన్నులు తెఱచిలేచి) ఆహా! ఏమిది? మీరందఱిందు వచ్చియున్నారు.

అందఱు—(మదను నాలింగనము చేయుదురు)

మదన—అకటా! ఇందెవ్వరు పడియున్నది? యూజనకుఁడే? దైవమా! జనకా! జనకా! (ఏడ్చును).

కుంభీ—హా! నిగ్రహము నిగ్రహము (అని లేచును).

అఘోర—సామీ సామీ! ఈడే ఈడె. ఈముక్కి జక్కన్నే! తిక్కా! తిక్క మొగాన్ని సాకుండె యింకొటిక్క పోయ్యేవులే?

సుద—ఏమి? ఏమి! ఎవఁడు? ఎవఁడు?

అఘోర—ఈడే-యీడే-యీడే-తప్పుడు నాకొండె. యీడే ఏమన్న! అఘోరా అని పిల్చి రొయ్యిరూపాయ లిస్తివి? గుళ్ళోపనుంటివి బుడుతోణ్ణి కక్కొరమ్మంటివే?

చంద్ర—అబద్ధము అబద్ధము అఘోరా! ఇంకూరకుండుము.

అఘోర—వారన్నా! కులిలేవులే. మా తోకరాయఁడువచ్చి యడిగితే నే జొంకేన నొక్కంటివా? యీడే యీడే?

చంద్ర—ఇంకామాట యొక్కసారి యంటివేని నాఁడు నన్ను నీవు చంపవచ్చినట్లు నిన్ను నేను చంపుచుందును. (అని ఖడ్గము దూయును)

అఘోర—తీయాన్ని, ఓరికె నాగండా! యీడుంటే యీడే.

కుంభీ—అవును నేనే. అవును నేనే. రాజచంద్రమా! చంద్రహాసా! దినకరా! నీతోడ నాకద్దు మండకుఁడు. నేఁజెప్పుట ముగించునంతకు నొండాడకుఁడు. నేను సర్చిన ద్రోహచింతలన్నియు దాఁపకవచించెదను. ఈ కలసియున్న సభయెదుట నీదైవము నెదుట నా యంతరాత్మయెదుట ఇప్పుడు పోదువనున్న యీజగత్తునెదుట వచించెదను. భూమ్యాకాశములందుకు సాక్షులవుదురుగాక. నాదుశ్చరితమంతయు వచించుటచే నాకేమియు ఫలముగలుగదు నిక్కముగనే. అయినను నీజగమంతయు విన్న నెంతయు నుపయోగకరము. నాయట్టి దురాత్ము లెందఱో యుందురుగదా? వారికెల్ల నాయట్టి ఫలప్రాప్తియే కలుగగలదు. ఇదే నాచరిత్రము.

ద్వి. జనులార నేఁడు నా చరితంబువిన్న
ఘననీతి సంధాయ కముగాఁదె తలఁప
ఎల్లభాగ్యముల వసియించెడు ధరణి
వల్లభుల్దనకుఁ గప్పంబుల నొసఁగ
యవనతురుష్కులే యాదిగాఁగల్గు
నవనీశ్వరులు "పరా"కంచుఁ బెక్కండ్రు
సామంతులైకొల్వ సరిలేని కడిమి
శ్రీమీఱ వసుమతిఁ జెలువార నేలు

నీకుంతతేనున కిరవారమంత్రి
నై కర్మిసఖుఁడనై యకలంకగరిమ
సామంత ధారుణీశ్వరులు పూజింప
భూమిపై విఖ్యాతిఁ బొందినవాఁడ
«నాలోచనమున బృహస్పతి యితఁడు
పాలనంబున రమావల్లభుం డితఁడు
ధైర్యంబునను మేరుధరనాథుఁ డితఁడు
కార్యభాగమున యుగంధరుఁ డితఁడు
స్థిరతేమునఁజూడ దిననాథుఁ డితఁడు
పికజవరమంబునఁ బావకుండితఁడు
సాధింతుననియన్న సాధించువాఁడు
వేధింప యమునైన విడువనివాఁడు'
అని జనంబులు కొనియాడంగ జగతి
ననుపమ విఖ్యాతి నార్జింగఁగంటి
«జగతీశుఁడేలయీ సచివుఁడేమాకు
జగదీశుఁడగు నన్న సరణిఁ బేర్వడితి
యవనరాజులు "హుజూ"రనిపిల్చుపలుకు
లవనీశ వరునిఁగా దారయునన్న
యిలకేని నింతైన నెఱుఁగరుకనరు
చెలఁగి యెల్లెడ "దివాన్జి"గారటన్న
"భళిరా" యటందురు ప్రజలెల్లనన్ను
నింతటివిఖ్యాతి యింతటిగరిమ
యింతటిప్రాభవ మేరీతిఁగలిగె
సుగుణంబుననుగాదు సురుచినిగాదు
సుగటిమిఁగాదు ధర్మంబునఁగాదు

భూతదయనుగాదు పుణ్యమునఁగాదు
ఏతపంబునఁగాదు వ్రతమునఁగాదు
దాఁపక నాచరిత్రము వెల్లడింతు
నీపట్టునను దీని నేపారవినరె

బుద్ధివచ్చినదినంబులనుండి నేను
శుద్ధవర్తనమును జోలియెఱుంగ
నకలంకమానసం బదియొందు నెఱుఁగ
నొకరుని మేలుసే నోర్చియెఱుంగ

నోరునింటఁ బెండ్లిగా నున్నదటన్నఁ
దరముమీఱినసరి తాపంబుఁబూని
యాపెండ్లి శ్రద్ధమై సందాఁకవగచి
నాపోయిపలవించి నడిపోలుచుండు

ఒరునకొక్కనిఁ బుత్త్రిఁ జూదయించెనన్న
గురుతాపమున నాసు కొమరుమానసీల్లు
సదనున నెంతయు నారాటపడుచు
పదినాసగమునైన నాపొప్రుచుండు

నెవఁడైన దనద్రవ్య మేపారనిచ్చి
భవనంబుమంచిది పడ సెనటన్న
నాభవనముఁగూలి నాపైనఁబడిన
యాభంగిఁదపియించి యడలునమించి

యెడద దావానలం బేర్చినపగిదిఁ
గడమెఱుంగనిరీతిఁ కడుపునమండి
దురపిల్లివడినిప్పుఁ ద్రొక్కినకోఁతి
కరణి నెయ్యెడనైనఁ గాలూనలేక

రాయింటి కలఁగూల్చు నంతటిదాఁకఁ
బాయని శోకాగ్ని పాలొచునుందు
ఇతరు లెవ్వారైన నిద్ధఱు మంచి
హితులన్న మాట నొక్కింతవిన్న వింత

నెనలేని క్రోధంబు హృదయంబుగలఁప
మనసునిల్పఁగలేక మాటాడలేక
వారలవిహితంబు వారించుదాఁకఁ
గూరుకు నిదురనేఁ గోరకయుందు

ఈయసూయగుణంబు నీయీర్ష్యనాకు
బాయనిదుష్టస్వ భావంబులయ్యె
మిత్రుఁడైననునన్ను మిడుకంగఁగోయు
శత్రుఁడైననునాకు సముఁడె యీవిధికి.

సంతోషమెఱుఁగ నిచ్చనునెవ్వఁడైన
వింతశోకముజెందె వేళఁగాని
యిట్టిగుణములుండి యింతటిఖ్యాతి
నెట్టులఁబడసితి నెఱుఁగరుగారె

మోహంబుననుగాక ముదమూరనాదు
వాసిచేఁగాదు నా ప్రఖ్యాతియరయ
ఇంపార రాజ్యంబు నెసయుదురాశఁ
జంపకమాలినీసతి నాసుతునకుఁ

బరిణయంబొనరించు భంగికినదుమ
నరుదెంచు మణిమంతు నకటచంపంగ
మంగళపురికేగి మఱి యఘోరునకు
వెంగలినైద్రవ్య వితతినిచ్చితిని

చరణాంగుళములఁగోసి చలముపోఁద్రోసి
పరిసమాప్తిమొనర్చఁ బరికించిపీఁడు
దైవయత్నముఁగాని తలపోయమనదు
భావంబు నిష్ఫల ప్రాయంబునుండి
చందనావతికేగి చంద్రహాసాఖ్య
నంద మొందుచునున్న యాలోకపీరుఁ
గ్రూరకర్మమునాన ఘోరబాణమున
వారింపఁజూచితి వానికంధరము
కుత్తుక కేసిన క్రూరనారాచ
మత్తఱిఁ జెవిదాఁకి యదివ్యర్థమయ్యె
దైవయత్నముగాని తలపోయుమనదు
భావంబు నిష్ఫల ప్రాయంబునుండి
పెంపరిసుతునకు విషమిచ్చిపిని
జంపంగనొకకమ్మ చయ్యనవ్రాసి
పంపితినాలేఖ వానిమోహించి
సొంపుగాంచనసాన సుతచేతఁజిక్కె
"విషు"మనుమాట వేవేగంబచెఱిచి
"విషయు"యంచనురీతి వెలఁదిదామార్చె
"ప్రాణపీడన"మన్న పదముపోనడిచి
"పాణిపీడన"ముగాభావింపఁజేసె
"నుద్వాస"మనుమాట నొయ్యనఁద్రిప్పి
"యుద్వాహ"మనుభంగి నొనరంగఁజేసె
నీవింతయేమన నిటుమాటిచ్చితనయ
చానుకమ్మను పెండ్లిజాబొనరించె
దైవయత్నముగాని తలపోయుమనదు
భావంబు నిష్ఫల ప్రాయంబునుండి
ఇప్పుడేమనవచ్చు నీవిధంబెఱిఁగి
తప్పనివైరంబు దాళఁగలేక
కులముద్ధరించెను కొమరుఁడేజ్ఞాన
బలసమగ్రుండగు పాపఁడీయత్న

SREE VEMANA ANDHRA BHA... HYDERABAD 1923.

దారగుణుండగు తనయుఁడే, తనయ
నారచేపట్టిన యల్లుఁడేయంచు
నించుకంతయుఁజూడ కీసుతత్రాడు
త్రెంచుటకైన నేత్తెఱనోర్చి యకట
కాలసర్పంబులఁ గడిమిఁదెప్పించి
కాళికాలయమున గండివెట్టించి
మణిమంతుఁడంచు నెమ్మదిఁబొంగివిడిచి
గుణభూషణునినాదు కొమరుఁజంపితిని
దైవయత్నముగాక తలపోయమనదు
భావంబు నిష్ఫల ప్రాయంబుసుండి
నానోములఫలంబు నానిదానంబు
నానిండుభాగ్యంబు నావంశఫలము
నాపూర్ణచంద్రుండు నాజీవదాత
నాపెన్నిధానంబు నాముద్దుకుఱ్ఱ
నాకూర్మిచుట్టంబు నాచెలికాఁడు
నాకుమారుఁడిటు ననుఁబాసిపోవ
శోకాగ్ని దహియింప సుకుమారుఁజూడ
వేకారి దరిఁజేరు విధిఁగానలేక
వగజెందికుంది నెవ్వగలొందికంది
జగతి దుఃఖపుచావు చావలోనైతి
నాకామితార్థంబు నకుఫలంబిదియె
నాకష్టకృత్యంబు నకు ఫలంబిదియె
నాయసూయగుణంబు నకు ఫలంబిదియె
నాయీర్ష్యజన్మంబు నకుఫలంబిదియె
నాదుక్రోధగుణంబు నకు ఫలంబిదియె
నాదుమాత్సర్యంబు నకు ఫలంబిదియె
ఈచేతఁజేసిన దీచేతఁగుడుచు
వైచిత్రియయ్యో నెవ్వగలింక నేల
అలయనింకేల మహాజనులార
కలుషమెన్నఁడుగాని కమలించుసుండి
(అనిచెప్పి బాకుచే పొడుచుకొని పడును.)

అందఱు— హా! హా! అందురు.

(యవనికపడును.)

అనుబంధములు.

—o—

శంభీ—రాగము-పూర్వి-ఆదితాళము.

అనుమానమే చనదు దీనికై
ఘనయో చనయిం కనిదేమిటికి॥ ॥పల్లవి॥
మనుజాధముఁడా మణిమంతుఁడు
మనియుండిననా కెనయుదుఃఖము ౧
కడుబాలుఁడని కరుణచూపినఁ
చెడిపోయెమనీ యెడనాకార్యము ౨

మణిమంతు—రాగముజంఝాటి-ఏకతాళము.

అమ్మా అమ్మా ఆరాటమాయెనమ్మమ్మ
రమ్మన్న రావుగా రావె రావెయమ్మమ్మ ॥పల్లవి॥
దాదీ దాదీ దాబూచియాడిరావేమె
మోదముచూపవే ముద్దుగొనఁగరావెమె ౧

మణి—రాగము-పీలు-తాళము.

ననుఁబాసిపోయితె చనుబాలనీయక దాదియేలా
బాసిపోయితే చనుబాలనీయక ॥పల్లవి॥
నేనేమిచేసితి నీమోముఁజూపవు
కానరావుగా బూచివచ్చెనె మానవేల ౧

పులిందు—రాగము-జంఝాటి-రూపకతాళము.

పాపఁడెవ్వఁడో బాపుబాపురె
రూపుమాడఁగ్గా భూపసుతుఁడుగా బాపుబాపురె ॥పల్లవి॥
పాలపాపని బాలిశాధముల్
కాలుగోసిరి కానఁద్రోసిరి బాలిశాధముల్ ౧

5 సుదర్శ—రాగము-శంకరాభరణము-ఆటతాళము.

పాపులెంచు దీసిముద్దు బాలునేమిచేసిరో
పాపండేమి పాటుగనెనో తాపమాయెనయ్యయో ॥పల్లవి॥

పాలుగారు ముద్దుసుతుని పైననెంతవైరమో
గోలకెట్టిఘాత కోరిచేసియుందురో ౧

6 కుంభీ—రాగము-కమాజ్-ఆదితాళము.

రాజపుంగవా రాజరాజనాకీ యోజనగలిగెను
ఈ జగంబులోన నాకు హితుండవు సఖుండవువిభుండవు
తలంపంగ ॥పల్లవి॥

ధీరా ననునొం డనకు కుసు
పారమెందులేనిశోక భారముగలిగెను ౨

భూపా కినుకం గనక నను
పాపజాతినాకచేయు మీపనికరుణను ౩

7 కుంభీ—రాగము-బిలహరి-ఆదితాళము.

బాలచేకొనవే నీలవేణిరో వెలయంగరావె
లీలాయతను శీలానానుడి లాలింపవేదయ ॥పల్లవి॥

కోమలాంగిరో నీమనోహరుం డేమిచేసియు లేమింగల్గెను
లేమాయీవగ నామానసము వేమాఱుగలంచెను ౧

8 విషయ—రాగము-జంజూటి-ఆదితాళము.

కరుణించి పాలింపుమా ఆలింపుమా జనకా ॥పల్లవి॥

వారకకోరని వానికిన్నిటు ధారవ్రాయనీకునింత
భారమా వైరమా నేరమా గంభీరమా జనకా ౧

ఈ పరిణయమున కోశునిపుత్రిని రూపు మాపనీకుధీర
రూపమా తాపమా కోపమా నా పాపమా ౨

9 విషయా—రాగము-వరాళి-త్రిపుటతాళము.

కనికరమింతయైన గణియింప లేకనన్ను
జనకుఁడు విక్రయింప మనసున నెంచెనయ్యో ॥పల్లవి॥
మనఁజాల నింకభూమి ననుఁ బ్రోచువారె లేరె
వెనువెంట బాయుదాన విననొల్ల ప్రాణముల ౧

10 మదన—రాగము-తోడి-ఆదితాళము.

నన్ను దూరకు నేరంబెంచకు విన్నపమాలకించి
కన్నతండ్రివి కారుణ్యంబున మన్నింపఁగరాదె ॥పల్లవి॥
మోసమెంచకు మాటాడని నీసుతుఁడనుగానే
నాసి నిల్పుముదయచేనాకా నాసంతికఁగూర్చి ౧

11 కుంభి—రాగము-నాదనామక్రియ-రూపకతాళము.

సంతాపమాయెఁ జాలఁగనాకు
నెంతనినామది జింతింతునో ॥పల్లవి॥
శోకాంబురాశి సొరిది మునిఁగితి నీకభావఁగఁ జేసి వెంగలినై
చీకాకుగలిగె
నాకులగతి మీఱె వేకాటిదరిఁ జేరు విధిగానను ౧

12 చంద్ర—రాగము-జంఝూటి-అదితాళము.

ఇంతేల చింతసేయఁగా నావంతయువలదు ॥పల్లవి॥
రనతప్పి బాణము శ్రవణంబుమాత్రమే
దవిలెనో కింతయు తాపముగలుగదు ౧

13 కుంభి—రాగము-వసంత-రూపకతాళము.

బాలసిదగు లీలలెల్లను మేలములాయె
మాలవిధిని న్నెందునింత దూలఁజేయునే ॥పల్లవి॥
ఏసమంతగ క్రిందుతగుల మోసముగాదే
గాసిపడితె నేఁడు చంద్రహాస కుమారా ౧

అభిజ్ఞానమణిమంతనాటకము.

చంద్ర—రాగము-సురటి-ఆదితాళము.

ఆహా యేమియాశ్చర్యము ఊహాతీతము ||పల్లవి||

అలఘువిచారుఁడు సచివేంద్రుఁడనన్నంపెను దనపురికిందు

తెలియఁజాలనేమికలదో దివ్యసుఖము ౧

అందరు—రాగము-తోడి-రూపకతాళము.

కనులార చూడరె వనవైభంబు సొంపుచూపఁగా ||పల్లవి||

తరుజాలములుస్సర సాలముల్ తమాలనారి కేళముల్

హింతాల తాల సాలకోలముల్ ౧

అళిజాలముల్ బలుకోకిలల్ కలగాన మొప్పఁజేయఁగా

విలసిల్లుకుంజవీథులెల్ల ౨

సరసిజముల్కు ముదంబులుఱ సరిమీరికన్నుల

కింపుగా నరుదైన నీరజాకరంబులఱ ౩

వనమల్లికల్ ఘనవల్లికల్ అనువైన వాసనలీనఁగాఁ

జనసొంపునించు పూవుదోఁటలఱ ౪

చంపక—రాగము-జంజూటి-ఆదితాళము.

వలదమ్మా ముదమువునఁగా ||పల్లవి||

ఈ జాబుననీ కింత తెలియదె యోజనలేలసుందరాంగి

వాసంతిక—రాగము-శ్రీరాగము-రూపకతాళము.

తాళఁగలనా బాళియింతైన నింకేలచూడ

బాలయోవిభు జోలిమానిపి చాలదయచేనేలవే ||పల్లవి||

ప్రాణనాథుఁడు నన్నుగన్నుల నైనఁజూడకయుండఁగా

దీనవైనా ప్రాణతతినే నూనియుంచెదుదానవె ౧

చంపక—రాగము-పీలు-ఆదితాళము.

ఊరడు మా యో సారసాక్షి ||పల్లవి||

ఈ విధముననే లావగఁజెందెదు

నీ విభుఁగానఁగ లేవెబాలా ౧

19 మదన—రాగము-తోడి-రూపకతాళము.

ఈరీతిగనన్ను దూరనలదు ఎలనాగా
నేరములవియేవి నాయెడ ॥పల్లవి॥

కడుకొని నాపయిఁ గరుణవహింపవె
తడసిన బడలెదఁ దాళఁజాల ౧

20 మదన—రాగము-నాటకురంజి-అటతాళము.

ఇది నాపాపము మందగామిని నీ
మదినింత దయఁజూడు కామినీ ॥పల్లవి॥

మన్ననసరిగాదు వనితలనరాదు
పన్నగవేణి నీదాసుఁడ ౧

21 మదన—రాగము-హిందుస్తానితోడి-ఆదితాళము.

చెలి నామాట మన్నింపవె నాకు
నామీఁద ఘనింపవె ॥పల్లవి॥

కాలానుసారముగా నా కేలాగు చేకూరెనె యీ
జాలియేల తాళఁజాల బాళిలీలబాలా ౧

22 విజయ—రాగము-నాదనామక్రియ-ఆదితాళము.

సుందరుఁడీ ధీరుఁడు ఈడెందమాలేని
అందము లోచనానందముగానించు ॥పల్లవి॥

మోహని యీసొగసెంతనో రజనీ
కాంతుఁడో జయంతుఁడో వసంతుఁడో యాకాంతుఁడో ౧

23 విజయ—రాగము-బిలహరి-ఆదితాళము.

మనసారనీ మహనీయునిన్గంటి ॥పల్లవి॥
కనుగొనినంత మనసుచల్లనయ్యె జనపాలుఁడీసుందరుఁ

అరుదా యెఁజూడ సారరుచిరరూప
స్ఫురణంబుసార తర తేజమును
నవరూప పంచ శరుఁడౌనో లేక
ధరనున్నపురం దరుఁడౌనో తెలియ ౨

24 చంద్ర — రాగము-ఖమాజ్-ఆదితాళము.

బాలా చాల మేలాయె నీలాగు
పోలఁ జూడనింకనన్ను పొగడం దగదె ॥మగువ॥ ॥పల్లవి॥

విజయ ధీరా సారా చారానీ పీరీతి
కోరియాడధన్యనైతి కొదువల్ తుదగా గదలె ॥పల్లవి॥

చంద్ర నీరమణీయశృంగారవిలాసము
నారీనాకుజూడఁగలిగె నళిన నయన భాగ్యమె ౧

విజయ మాన్యతనన్ను సమ్మానము జేసితి
ధన్యనైతి నింక నేల ధరణీరమణ మేలాయె ౨

25 చంద్ర — రాగము-పీలు-రూపకతాళము.

నినుఁజూడకింతమీా వనినుండఁగాంత
గనుమాయీవింత ప్రేమను బాపుచింత ॥పల్లవి॥

విజయ సదయధీమంతనీ కిది యేమీాచింత
ముదమాయెనింత నె మ్మదిఁ బ్రాణకాంత ॥పల్లవి॥

చంద్ర బలుతమి మించుని మ్మలనీవు పోవ
కలవాణినీవెంటఁ గడఁగి వచ్చెదను ౧

విజయ ఇంతేలనాథనె నిదెపోయివత్తు
ఇంతైనఁ దడయని శ్చింతనెలవిమ్ము ౨

26 చంద్ర — రాగము-పీలు(హోరిసయ్యా అనుమెట్టువరస) ఆదితాళము.

నారీమణి సారసపాణిబల్ ధీరగాతరుణీ
చమత్కారము సరిలేనిదమ్యో భళిరెకీరవాణి భళి
భళిరె కీరవాణి భళిభళిరె భళిభళిరె భళిరె భళిభళి

౧వ. చ కాంతనన్ను నింతెలకొండాడ వింతయెనా చరిత
నా సంతోషమిందు లెనిదయ్యె నెంతో ధన్యనైతి.
(మజవర మనుజవర మనుజవర) ॥పల్లవి॥

చంద్ర సరసీజనేత్రి నన్ను నరుదారం బ్రోచితివి.
కరుణించి మోహము సమకూర్చితివే తమిదీర్చితివే
(తరుణీ తరుణీ ౧

౨వ. చ ననుశ్రీశసరన్నాపై నెనలేని దయజూపి
ననసాగనన్ను నేలితివి యేలితివి కొనజాలితివి రమణా
[రమణా రమణా నాకు ౧

27 చంద్ర—రాగము-శంకరాభరణము రూపక తాళము.

ఓ రాణీ యనుచు నానోయ్యారీ ॥పల్లవి॥
వాకారి రాణీ యను కోకారి దేవియో

లోకపావనా కా లోకమోహినియో ౧

28 చంద్ర—రాగము-కానడ-ఆటతాళము.

న్యాయము న్యాయమా కార్యము ॥పల్లవి॥
భారమానీ వైరమా గంభీరమా నానేరమా

పారిక పట్టునను నారసి చేయంగ ౧

29 చంపక—రాగము-ఖరహరప్రియ-రూపక తాళము.

గుమురితి సమోహమింక నేమి సేయుదు
నామదిని ఘనాయాస మెట్లు తాళుదు ॥పల్లవి॥
పొంగి మోదమా మెనంత భంగమాయె
సింగినేలయుక్కటాయె మ్రింగరాదయె ౧

30 విషయ—రాగము-ధన్యాసి-రూపకతాళము.

మనుజేశుఁడిట్టులైన మనియుండఁదాననే ॥పల్లవి॥
చలమూని నేఁడు నా జనకుఁడై నావిభు
పాలిఁ బంటఁ గోరియీ బాలుజాబులు వ్రాసెనే
తలపఁగనిది పిలయముఁగద ౧

31 విషయ—రాగము-సావేరి-రూపకతాళము.

భళిభళిరె ఆహా యీ
బలుయోచన నాకుఁదోఁచెను ॥పల్లవి॥
కనినంతనెయరుదౌనా ఘనభాగ్యవే మంచును
నను దైవము విభుఁగూర్చి కనికరించి బ్రోచె నేఁడు

32 వాసం—రాగము-నాదనామక్రియ-ఆదితాళము.

విభుఁ డెందు నను జూచునో యిఁక హాహా ॥పల్లవి॥
ప్రాణనాథుఁ గానకున్న ప్రాణములేననుఁ బాయునే ౧

33 మదన—రాగము-బ్యాగు-ఆదితాళము.

మానవతి మనకిది భాగ్యమాయె ॥పల్లవి॥
ఎంతని నాభాగ్యమెంతు నీరజముఖి
చింతలెల్ల నంతమొందె సంతసము నింతదోఁచె ౧

34 కుంభి—రాగము-సురటి-ఛాపుతాళము.

భీకరగతినె నీలోకముచూడ నాకెవ్వరైననీఁడా
నాకోపభరము జీకాకు పడకున్న శ్రీకాంతుఁడో
వాణీకాంతుఁడో గౌరీకాంతుఁడో శచీకాంతుఁడగునెమి
॥పల్లవి॥
భద్రమువిడిచినా రౌద్రముగోర ఘుఘోషలు చెడిపోరా

నాగ్రోషమునసుంద లభ్రమాపుత్రైని క్షీరముండనే వీర
భద్రముండనో కాలరుద్రముండనో భీసముద్రాండసందరు

35 కర(షీ) — రాగము-యదుకులకాంభోజి-ఆదితాళము.

తనయునాకారుడాగెమొగా లింప మాయె
జనకుండెన్న వాండె నినువహింప నెంచె ||పల్లవి||
ఎన్నదైన సికిరిణీ వింధ్యము రేమునగ
సంధిన సందేహా మొందను దీసకే ౧

36 కు(షీ) — రాగము-మోహన-ఏకతాళము.

రమ్యాకారుని చను నలసినతనయా ||పల్లవి||
భూమిసునివర సీమనమిదెకను
తామున మికవిడు తాలిమి ౧

37 చంద్ర — రాగము-సురటి-ఆదితాళము.

కరుణాగల్గనీతు జనకుని గలిగించితినాథ
గురుపాపుండని నన్నసంబోను తరములేని వడిగలిగెవితాను
||పల్లవి||
సెలవా సంగుమింత నెడలెద చెలిగిన గరిచెంత
యలఘులీల జనకుని గనుసంత కలదుజాలనటువూాట
[దుచింత ౧

38 సుదర్శ — రాగము-జంజూటి-ఆదితాళము.

నర మదెథగమానా మానవతీ
యుదంతమదేమి విధంబో తెలుపవె ||పల్లవి||
తరుణీనీజాడ తాపమునించె
యరాజశిరోజ బిరానఁ దెలుపవె ౧

అభిజ్ఞానమణిమంత నాటకము.

చంపక—రాగము-ముఖారి-ఆదితాళము.

కలుకకు యోజనకా హాహా
ఇలగదుపాపిని నేను ||పల్లవి||
బడలితినాకై బహుదినములుగా
కడఁగడునిడుములపాలై విడువవెటుంక నాచింత ౧

వాసం—రాగము-బిలహరి-ఆదితాళము.

కాపాడితివి కరుణ తాపముబాపి
నీఋణమెన్నఁడు దీరుపఁజాలదు
పారమొఱుఁగ జనకా ౧

వాసం—రాగము-కానడ-ఆటతాళము.

చూడనాయె మటాడనాయె
నేఁడునాదగు భాగ్యమునిండె ||పల్లవి||
ఎన్నఁడుగాంతునం చున్న సోదరునినను
నన్నాయనిపిల్చు నున్నతియాయె ౧

రాగము-శహన-రూపక తాళము.

మణిమంతుఁడంచునన్ను మీరనసాగినారు
మణిమంతుఁడెవ్వఁడో మతి వినుపించి కావరె ||పల్లవి||
శ్రీమీఱుకేరళాధిపు ప్రేమంపుసుతుడపు
నామేనయల్లు వాఁడవౌ భామీద తనయా ౧
వాసంతికాయటంచునకా భాసిల బిల్వమాను
నాసోదరాకృపాకరా నేసంతసించితి ౨
ఏనాఁడు నెబుట్టితి నానాఁడేపేరిడు
నీనారినంచుఁబల్కిరి ప్రాణేశకావవే ౩

దంఢి — రాగము-జంఝాటి-రూపకతాళము.

తాళరే సాములార తారసిల్లుఁగాలము ॥పల్లవి॥
మీరార్తులైన పంచసంబు మీఱికాటువెట్టరే
ఘోర విషమునించినాడు వైరమింతదీర్పరే ౧

సుదన — రాగము-నాదనామక్రియ-రూపకతాళము.

శ్రీవాసుదేవ మాధవా కానవేదాసుని
భావంబునందునిన్నునే నెవేళఁబాయను ॥పల్లవి॥
నీపాద సరసిజాతముల్ నమ్మాపవిహారిని
కాపాడవే దయానిధీ యాపన్నరక్షకా

సుదన — రాగము-కాఫీ-ఆదితాళము.

భాసురరూపిణి పావని
వాసంతికనను బాసితే ॥పల్లవి॥
మోడిని నేసాగవు జడనిధినేగతి
గడచెదనో సుమతి కామిని ౧

SRI VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD 1923

దంఢి — రాగము-యదుకులకాంభోది-రూపకతాళము.

బాలయుండరారా ఈలాగునవేలార్పఁగ నెలాతినెయె
[లాయిక ॥పల్లవి॥
నన్నుజూడరారా అన్నాయిటులున్నాఁడవె విన్నాణము
[జెన్నారఁగ ౨

47 రాగము-తోడి-రూపకతాళము

అందఱు అక్కటవో దైవంబమాకీ దిక్కుఁబాయఁజేసితె ॥పల్లవి॥

విషయ నన్నుప్రీతిచూపియెందు మన్ననంబుసేయుదే
అన్నరో నేఁడెలమాట లాడకున్నవాఁడవు ౧

వాసం దీనరీతినించునాకు దేరిచూడఁజాలవే
మానితెనామీఁదకరుణ ప్రాణకాంతపోయితె ౨

సంద్ర అయ్యయో నామిత్రవర్యా హరిసుగుణధుర్య
నెయ్యముపోదాలితెలా నెమ్మినన్నుఁజూడుమా ౩

సుదర్శ ఎల్లవేళలందుమాటి లుల్లసిల్లునాడువె
చెల్లఁబోయీలోననిట్టి చెటుగల్గఁజాలెనె ౪

చంపక ఎంతప్రీతిచూపుచుంటి వింతమోసమాయెనె
వంతచెవాసంతియెలా గింతపాటుతాళునో ౫

మంగళం.